ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
14.10.2025

సంపుటి : 22
సంచిక : 24

పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మెడికోపై అత్యాచార ఘటన

- మహిళా సిఎం ఇలాగే మాట్లాడుతారా
- సిఎం మమత వ్యాఖ్యలపై మండిపాటు
- ఒడిషా మహిళా కమిషన్ ఆగ్రహం



**భువనేశ్వర్, (నినాదం):** ఒడిషా వైద్యవిద్యార్థినిపై బెంగాల్లో అత్యాచార ఘటనపై సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై మహిళలు, మహిళా సంఘాలు మండిపడు తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ఒడిశాకు చెందిన వైద్య ➤ 2వ పేజీలో..




## ప్రపంచంలోనే అద్భుత నగరిగా

# అమరావతి

దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యద్భుత నగరంగా అమరావతి రాజధాని నిర్మాణం కాబోతున్నదని సిఎం చంద్రబాబు అన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉంటుందో కానీ, మన రాజధాని అమరావతి అంతకు మించి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇది కేవలం రాజధాని మాత్రమే కాదని, మనభవిష్యత్ ఆశలకు తార్కాణంగా ఉంటుందన్నారు.

- భవిష్యత్ తరాలకు ఆదర్శంగా రాజధాని
- రాజధాని రైతుల త్యాగాన్ని మరువలేం
- వారు పడ్డ కాష్టాలన్నీ గుర్తున్నాయి
- వారి సమస్యలను పరిస్కరించే బాధ్యత మాదే
- సిఆర్‌డిఏ కార్యాలయ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు



**అమరావతి, (నినాదం):** రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువవని సీఎం చంద్రబాబు అన్నారు. భూములు ఇచ్చిన రైతుల అవస్థలు చూశానని.. రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు వస్తాయి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేని పరిస్థితిలో విభజన జరిగింది. రాజధాని ఎక్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం. అప్పటికే ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ తయారు చేశాం. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది ఒక్క అమరావతిలోనే. గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5 వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగుపడ్డారని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఇక్కడి రైతులు కూడా బాగుపడతారని హామీ ఇస్తున్నానని అన్నారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురికి చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు. నేతలు సైతం తరచూ రైతులతో సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ➤ 2వ పేజీలో..

## లిక్కర్ మాఫియా డాన్ జగన్

- మాఫియాను అరికట్టే యత్నంలో ప్రభుత్వం
- మంత్రి నిమ్మల రామానాయుడు




**కర్నూలు, (నినాదం):** ఏపీలో లిక్కర్ మాఫియాను పెంచి పోషించింది జగనే అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాఫియాను అరికట్టే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు సీఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. కర్నూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సక్సెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు

## నోటీసులకు సమాధానం ఇచ్చిన పేర్నినాని

### పోలీసుల చర్యతో దిగివచ్చిన వైకాపా నేత



**మచిలీపట్నం:** మచిలీపట్నం పోలీసులు యాక్షన్ చేపట్టడంతో మాజీ మంత్రి పేర్ని నాని దిగొచ్చారు. ఈ క్రమంలో పేర్ని నానితో సహా మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కి క్యూ కట్టారు వైసీపీ నేతలు ఇటీవల మచిలీపట్నం ➤ 2వ పేజీలో..

## అమల్లోకి గాజా ఒప్పందం

- బందీలను విడిచి పెట్టిన హమాస్
- తొలివిడతలో ఏడుగురిని రెడ్‌క్రాస్‌కు అప్పగింత



**న్యూఢిల్లీ, (నినాదం):** గాజా శాంతి ఒప్పందం ప్రక్రియ మొదలయ్యింది. బందీల విడుదలను ప్రారంభించాయి. ఈ క్రమంలో దాదాపు రెండేళ్లుగా హమా స్ చెరలో బందీలుగా ఉన్న వారికి సోమవారం విముక్తి లభించింది. తొలి దశలో భాగంగా ఏడుగురు బందీలను రెడ్‌క్రాస్‌కు హమాస్ అప్పగించింది. ఖాన్ యూనిస్ నుంచి వారిని తీసుకుని రెడ్‌క్రాస్ వాహనశ్రేణి ఇజ్రాయెల్‌కు బయలేరింది. బందీలు విడుదల వడంతో వారి కుటుంబ సభ్యులు, శ్రేయాభిలాషుల్లో సంతోషం నెలకొంది. మిగతా ➤ 2వ పేజీలో..

### యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో

## ట్రంప్ పర్యటన

- పార్లమెంటులో ప్రసంగం.. స్వాగతించిన ఎంపిలు
- ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు
- అమెరికా అండ ఎల్లవేళలా ఉంటుందని హామీ



మిగతా 2వ పేజీలో..

## నకిలీ మద్యం సూత్రధారి జోగి రమేశ్

- ఆయన కనుసన్నల్లోనే మద్యం తయారీ
- తంబళ్లపల్లిలో మద్యంతో బాబుపై బురదజల్లే యత్నం
- తనను ఆస్ట్రేలియాకు పంపి ..లీకులిచ్చిన జోగి
- నిందితుడు జనార్ధన్ రావు సంచలన వీడియో విడుదల



**విజయవాడ, (నినాదం):** నకిలీ మద్యం కేసులో నిందితుడు జనార్దన్‌రావు సంచలన విషయాలు బయటపెట్టాడు. వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగిందని పేర్కొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే నిఘా పెరగ డంతో తయారీ ఆపేసినట్లు వివరించాడు. ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు. ➤ 2వ పేజీలో..

## ఐపిఎస్ సంజయ్‌కు మరోమారు నిరాశ

బెయిల్ ఇచ్చేందుకు ఎసిబి కోర్టు నిరాకరణ

## వెంకటేశ్ నాయుడి ఫోన్ గుట్టు

తెరిచేందుకు ఎసిబి కోర్టు అనుమతి

మిగతా 2వ పేజీలో..

## సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స

- హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
- విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్
- టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్
- సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష



**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ➤ 2వ పేజీలో..

## అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ

- ఏపని చేయాలన్నా పర్సెంటీజీలు వసూళ్లు
- కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి
- ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ సురుకు తగలాలి
- పార్టీ కార్యకర్తల భేటీలో హరీశ్ రావు



## అద్భుతంగా మేడారం అభివృద్ధి

- గడువు లోగా పనులు పూర్తి చేయాల్సిందే
- మంత్రి సీతక్కతో కలసి మేడారం పనులపై సమీక్ష
- 70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య



**ములుగు:** మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించాంమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాంమని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ. 101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ ➤ 2వ పేజీలో..

## సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స

హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశర చేశారు.

## అద్భుతంగా మేడారం అభివృద్ధి

పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు.ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేశారని అనుకోవటం లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయటానికి ఏముంటుందని అన్నారు. రూ.70 కోట్ల కాంట్రాక్ట్ కోసం తాపత్రయ పడే అంత అవసరం తనకు లేదన్నారు. అయితే తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

## వెంకటేశ్ నాయుడి ఫోన్ గుట్టు

విజయవాడ : మద్యం ముడుపుల కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేశ్‌నాయుడి ఫోన్ తెరిచేందుకు ఏసీబీ కోర్టు పోలీసులకు అనుమతిచ్చింది. ఫోన్ తెరిచేందుకు అనుమతించాలని కేసు విచారణ చేస్తున్న సిట్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన విజయవాడ ఏసీబీ కోర్టు ఫోన్ తెరిచేందుకు అనుమతిచ్చింది. ప్రస్తుతం విజయవాడ జైలులో వెంకటేశ్‌నాయుడు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి వెంకటేశ్‌నాయుడు ప్రధాన అనుచరుడు. ఎఫ్ఎస్ఎల్‌లో మంగళవారం వెంకటేశ్‌నాయుడి ఫోన్ తెరవను న్నారు. దీంటలో అనేక వివరాలు, కాంటాక్ట్స్ బయటకు వచ్చే అవకాశం ఉంది.

## ఐపిఎస్ సంజయ్‌కు మరోమారు నిరాశ

విజయవాడ : ఐపీఎస్ సంజయ్ కుమార్‌కు ఏసీబీ కోర్టులో నిరాశ ఎదురైంది. ఆయన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో గతంలో సంజయ్‌పై కేసు నమోదైంది. సంజయ్ అగ్నిమాపకశాఖ డీజీ, సీఐడీ ఏడీజీగా పనిచేసినప్పుడు రూ.1.5 కోట్ల మేర ప్రభుత్వ నిధులు దుర్వినియోగమయ్యాయని విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

## నోటీసులకు సమాధానం ఇచ్చిన పేర్నినాని

ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వద్ద అనుమతులు లేకుండా ధర్నా చేశారు వైసీపీ నేతలు. ఈ క్రమంలో పోలీసుల అనుమతి లేకుండా ఆందోళన చేయడంతో 400 మంది వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. సుమారు 100 మందికి 41ఏ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సమాధానం ఇవ్వకుండా మొన్నటి వరకు పోలీసులతో దోబూచులా డారు ఆ పార్టీ నేతలు. రెండు రోజుల క్రితం వైసీపీ నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్న అరెస్ట్‌తో వైసీపీ నేతలు అలర్ట్ అయ్యారు. పేర్ని నానితో సహా పోలీస్ స్టేషన్‌కి వచ్చి నోటీసులకు సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు.

## రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

### పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం

### ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలన ఆదేశం

న్యూఢిల్లీ: రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు.

# ప్రపంచంలోనే అద్భుత నగరిగా అమరావతి

రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారని.. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారని అన్నారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టిందని విమర్శించారు. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నామని... గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూమి కావాలని.. ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారని అన్నారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించామని.. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు తనకు దారి చూపారని సీఎం వెల్లడించారు. రైతులు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని.. రాజధాని వేశ్యల ప్రాంతమని మాట్లాడారని.. ఎడారి, స్మశానం అన్నారని మండిపడ్డారు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదన్నారు.

30, 40 లక్షల ఎకరాలు సాగు చేసే నది కృష్ణా నది ఇక్కడ పారుతోందని, ప్రపంచంలో ఎక్కడా లేని సిటీ అమరావతి అని తెలిపారు. ఇక్కడ గ్రీనరీ అద్భుతంగా వస్తుందని.. ఇక్కడ బ్లూ , గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పుకు మీరు, నేను,

రాష్ట్ర ప్రజలు ఎంత అనుభవించారో చూశారు. ఇకపై ఎన్‌డీఏ ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. అమరావతి కన్నా విశాఖ ముందుకు వెళుతోంది. అమరావతికి శంకుస్థాపన సమయంలో పవిత్ర ప్రాంతాల నుంచి మట్టి నీరు తెచ్చారు. పార్లమెంట్ మట్టి, యమునా నది నీటిని ప్రధాని తెచ్చారు. అందుకే అమరావతి నిలిచింది. రైతులను నేను మరిచిపోను.. మరిచిపోతే త్యాగాన్ని మరిచిపోయినట్టే' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంతో ఆదాయం సృష్టిస్తుందన్నారు. హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు 70శాతం ఆదాయాన్ని సమకూరుస్తోందని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# లిక్కర్ మాఫియా డాన్ జగన్

అమలు చేసినట్లు తెలిపారు. అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేశామన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోదీ పర్యటన కోసం రాయలసీమ ప్రజలు ఎదురు చూస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జీఎస్టీలో మార్పులు చేయడం వల్ల పేద మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 20 నుంచి 40 వేలు ఆదా అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం మీద దాదాపుగా 8 వేల కోట్ల రూపాయల వరకు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. దేశ చరిత్రలో ఎప్పుడు ధరలు పెరగడం చూశాం. జీఎస్టీ సంస్కరణ వల్ల ధరలు తగ్గడం కూటమి ప్రభుత్వంలోనే చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీలో మార్పుల వల్ల మందులు, దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాల ధరలు భారీగా తగ్గాయని ఆయన స్పష్టం చేశారు. రాయలసీమకు హంద్రీనీవా ప్రాజెక్టు గుండెకాయ అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రాజెక్టును గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అతి తక్కువ సమయంలో హంద్రీనీవా ప్రాజెక్ట్ కాలువను విస్తరణ పనులు చేపట్టి, చివరి ఆయకట్టుకు నీరు

అందించిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మంత్రి నిమ్మల కొనియాడారు. వైసీపీ అబద్దాలను నమ్ముకొని మనుగడ సాగిస్తోందని ఆరోపించారు. నాసిరకం మద్యానికి ఆద్యుడు మాజీ సీఎం జగనే అని విమర్శించారు. మొలకలచెరువులో నకిలీ మద్యం స్కామ్ బయట పెట్టిందే కూటమి ప్రభుత్వమని గుర్తు చేశారు. ఇందులో సొంత పార్టీ నాయకుల ప్రమేయం ఉందని వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఇది తమ చిత్తశుద్ధి అని ధీమా వ్యక్తం చేశారు. సిట్ విచారణలో అన్ని విషయాలు త్వరలోనే బయటపడతాయని ఆయన అన్నారు.

# నకిలీ మద్యం సూత్రధారి జోగి రమేశ్

కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు. నకిలీ మద్యం తయారీ మొదట ఇబ్రహీంపట్నంలో పెట్టాలనుకున్నాం. జోగి రమేశ్ ఆదేశాలతో తంబళ్లపల్లిలో తయారీ ప్రారంభించాం. తంబళ్లపల్లి అయితే చంద్రబాబుపై బురద జల్లొచ్చని జోగిరమేశ్ చెప్పారని జనార్దన్ రావు తెలిపాడు.ఏపీ నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న అద్దేపల్లి జనార్దన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు. వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలో నకిలీ మద్యం తయారీ చేసినట్టు ఆయన చెప్పారు. అయితే, ఏపీలో ప్రభుత్వం మారగానే నకిలీ మద్యం తయారీ నిలిపివేశామని జనార్దన్ రావు చెప్పుకొచ్చారు. నకిలీ మద్యం తయారీ వెనుక జరిగిన అన్ని విషయాల్నీ జనార్దన్‌రావు ఒక వీడియో రూపంలో వెల్లడించారు. ఇప్పుడు ఈ వీడియో రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జోగి రమేష్ మళ్ళీ నకిలీ మద్యం తయారు చేయమన్నారని జనార్దన్ రావు వెల్లడించారు. 'కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించే కుట్రతో.. మళ్ళీ నకిలీ మద్యం తయారీ మొదలు పెట్టాలని జోగి రమేష్ నాతో చెప్పారు. ఇబ్రహీంపట్నంలో పెట్టాలి అనుకున్నా కానీ, జోగి రమేష్ ఆదేశాలతో.. తంబళ్లపల్లె నియోజకవర్గంలో నకిలీ మద్యం తయారీ మొదలుపెట్టాం. తంబళ్లపల్లె నుంచి ప్రారంభిస్తే ప్రభుత్వంపై బురద జల్లొచ్చని జోగి రమేష్ అన్నారు. రూమ్ అద్దెకు తీసుకొని లిక్కర్ తయారీకి అన్ని యంత్రాలు తీసుకొచ్చాం. ఆర్థిక ఇబ్బందులు నుంచి బయట పడేస్తానని జోగి రమేష్ నాకు హామీ ఇచ్చారు. అంతా రెడీ అయ్యాక నన్ను ఆఫ్రికాలో ఉన్న ఫ్రెండ్ దగ్గరకు పంపారు. జోగి రమేష్ తన మనుషుల ద్వారా లీక్ ఇచ్చి రైడ్ చేయించారు.

తద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్ర చేశాడు.' అని జనార్ధన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు. అంతేకాదు, 'టీడీపీ నుంచి సస్పెండ్ చేయడంతో జోగి రమేష్ మరో ప్లాన్ వేశారు. ఇబ్రహీంపట్నంలో కూడా రైడ్ చేయిద్దాం సరుకు తీసుకొచ్చి పెట్టు అని అన్నారు. జోగి రమేష్ చెప్పినట్టే లీక్ ఇచ్చి రైడ్ చేయించారు, సాక్షి మీడియా కూడా ముందే ఉంది. అనుకున్నది జరిగింది.. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది. నువ్వు ఇక్కడకు రావాల్సిన అవసరం లేదని జోగి రమేష్ అన్నారు. అంతా చూసుకుంటా బెయిల్ ఇప్పిస్తానని చెప్పి జోగి రమేష్ హ్యాండ్ ఇచ్చాడు. నా తమ్ముడిని కూడా నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ ఇరికించాడు. జై చంద్రారెడ్డికి నకిలీ మద్యంతో అసలు సంబంధం లేదని జనార్దన్ రావు చెప్పారు.

# మెడికోపై అత్యాచార ఘటన

విద్యార్థినిపై సామూహిక అత్యాచార ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. దీనిపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఆ బాధ ఆమెకు ఏం అర్థమవుతోందని ఒడిశాకు చెందిన మహిళా నేతలు మండిపడ్డారు.మహిళల భద్రతకు భరోసా ఇవ్వకుండా.. రాత్రి బయటకు వెళ్లొదంటూ మమత చేసిన వ్యాఖ్యలు సరికాదని ఒడిశా మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శోభ్నా మోహంతీ విమర్శించారు. దీదీగా పేరుపొందిన ఒక మహిళా నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం షాక్‌కు గురిచేసిందన్నారు. బెంగాల్ లోని మహిళలకు ఇది అవమానం అని ఒడిశా డిప్యూటీ సీఎం ప్రవతి పరిదా తీవ్రంగా స్పందించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోకుండా.. లింగ ఆధారిత అసమానత్వాన్ని తీసుకువస్తూ, బాలికల హక్కులు ప్రశ్నించడం ఏమాత్రం సరికాదన్నారు. ఆ విద్యార్థినిపై ఎలాంటి కనికరం లేకపోతే.. ఆ విషయాన్ని ఒడిశా ప్రభుత్వానికి రాతపూర్వకంగా తెలియ జేయండని అసహనం వ్యక్తంచేశారు. బాధితురాలు ప్రైవేటు మెడికల్ కాలేజీలో చదువుతోంది. అర్ధరాత్రి 12.30కి అమ్మాయి బయటకు ఎలా వచ్చింది? నాకు తెలిసినంతవరకు ఈ ఘటన అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. ఆ సమయంలో ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది. తీవ్ర దిగ్భ్రాంతి కలిగించే ఘటన. ఇటువంటి వాటిని తమ ప్రభుత్వం సహించదు. దోషులను కఠినంగా శిక్షిస్తాం అని మమత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆమె బయటకు వెళ్లింది రాత్రి ఎనిమిది గంటలకు అని భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఒడిశా లోని బాలేశ్వర్ జిల్లాకు చెందిన యువతి(23) పశ్చిమబెంగాల్ దుర్గాపుర్‌లోని ఓ ప్రైవేటు వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం రాత్రి ఆమె ఫ్రెండ్‌తో కలిసి బయటకు వెళ్లగా, పలువురు దుండగులు వారిని వెంబడించారు. ఆ ఫ్రెండ్‌ను తరిమేసి.. ఆ విద్యార్థినిని సమీప అడవిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తాజాగా నాలుగో నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. దీనిపై బెంగాల్లోనూ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. గతంలోనూ ఓ మెడికోపై అత్‌ఆచారం చేసి హతమార్చారు.

# యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

**టెల్‌అవీవ్:** హమాస్‌తో యుద్ద విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా అక్టోబర్ 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు. అయితే ట్రంప్ మాట్లాడుతోన్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. మారణహోమం అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని చట్టసభ నుంచి బయటకు పంపివేశారు. ఈ నిరసనలపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారమంతా గమనించిన ట్రంప్.. సమర్థవంతంగా పనిచేశారని చమత్కరించారు. దాంతో సభ్యులంతా చిరునవ్వులు చిందించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ సమయంలో ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా-ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు.

## బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కుట్ర

### కొత్త విద్యుత్ విధానంపై బివి రాఘవులు

హైదరాబాద్:విద్యుత్ పంపిణీ సంస్థల ప్రమేయం లేకుండా కేంద్రం చట్టం చేయబోతుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు చెప్పారు. బొగ్గు గనులను కార్పొరేట్ పరం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు, విద్యుత్ ఉత్పత్తి సంస్థల లాభాల కోసం కేంద్రం ఇలా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై బీవీ రాఘవులు విమర్శలు గుప్పించారు. విద్యుత్ చట్ట సవరణ ప్రతిపానను కేంద్ర ప్రభుత్వం ఈ నెల 9న చేసిందని తెలిపారు. దీనిపై నెల రోజుల పాటు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని పేర్కొన్నారు. గతం కంటే దుర్మార్గమైన అంశాలు ఇందులో ఉన్నాయని ఆరోపించారు. వినియోగదారుల, కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన ఈ విధానం ద్వారా అదానీ కంపెనీలకు అధిక లాభం కలగనుందని బీవీ రాఘవులు ఆరోపించారు. విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. దీని ద్వారా రైతాంగానికి, ఉచిత గృహ విద్యుత్ పొందుతున్న వారందరికీ తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేయడం.. అదానీ కంపెనీలకు మేలు చేసేందుకు చేసిందే అని విమర్శించారు. జూలై 25న సీఎం రేవంత్ రెడ్డి ఒక ప్రకటన చేశారని గుర్తుచేశారు. మూడవ విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటు చేస్తామని అన్నారని చెప్పారు.

# అమల్లోకి గాజా ఒప్పందం

బందీలను కూడా హమాస్ విడిచిపెట్టనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్ ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. శుక్రవారం నుంచే ఈ ఒప్పందం అమల్లోకి రాగా.. బందీల విడుదల నేడు ప్రారంభమైంది. ఒప్పందం కింద తమ వద్ద ఉన్న 48 మంది బందీలను హమాస్ విడిచిపెట్టనుంది. అయితే, ఇందులో 20 మందే సజీవంగా ఉన్నారు. వీరిని గాజాలోని మూడు ప్రాంతాల్లో హమాస్ విడుదల చేయనుంది. ఇందుకు ప్రతిగా 2వేల మందికి పైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. . ఈ విడుదల కార్యక్రమం ముగిసిన తర్వాత ట్రంప్ శాంతి ప్రణాళికలో రెండో దశపై చర్చలు ప్రారంభమవుతాయి. ఇందులో హమాస్ ఆయుధాలను త్యజించడం.. గాజా నుంచి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణ ప్రధాన అంశాలు. ఈ చర్చలకు అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో కీలక పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోమవారం ఇజ్రాయెల్, ఈజిప్టులలో పర్యటించనున్నారు. తొలుత ఆయన జెరూసలెంలో ఇజ్రాయెల్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు. బందీల కుటుంబసభ్యులను కలుస్తారు. అక్కడి నుంచి ఈజిప్టు వెళతారు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై దాడి చేసి 1200 మందిని హత్య చేసి, 251 మందిని హమాస్ అపహరించిన సంగతి తెలిసిందే. వారిలో కొంతమందిని గతంలో విడుదల చేసింది. కొందరిని ఇజ్రాయెల్ సైన్యం రక్షించింది. మరికొంతమంది ప్రాణాలు కోల్పోయారు. మిగిలినవారిని హమాస్ ఇప్పుడు విడిచిపెడుతోంది.

## అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ

**హైదరాబాద్, (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చేశారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. ఏ పని జరగాలన్నా కాంగ్రెస్ నేతలు కమీషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. రహమత్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయి. మా హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. ఔషధాలు కూడా ఉండటం లేదు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు. ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిందని.. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిందని మండిపడ్డారు. బిల్డింగ్ పర్మిషన్‌కు స్క్వేర్ ఫీట్‌కు రూ.75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట అంటూ ఆరోపించారు. ఇళ్లు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40 శాతం భూములు రాసివ్వాలట.. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిందని ధ్వజమెత్తారు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామమని.. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేదని.. తెలంగాణ అనుసరిస్తే, దేశం ఆచరించేదన్నారు. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. గాంధీ టోపీలు పెట్టి ప్రజలను మోసం చేశారని.. కేసీఆర్ 350 బస్తీ దవాఖానలు ప్రారంభించారని.. ఉచితంగా పరీక్షలు చేసే విధంగా డయాగ్నోస్టిక్స్ సెంటర్లు ప్రారంభిస్తే రేవంత్ ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిందని.. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవన్నారు. వాళ్లకు జీతాలు ఇవ్వకుండా మీకు వైద్య సేవలు అందకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బస్తీ దవాఖానలు చూస్తే కేసీఆర్ గుర్తుకు వస్తారు, కాబట్టి బస్తీ దవాఖానల ఉనికి లేకుండా చేస్తున్నడని.. నీళ్ల బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు 20వేల లీటర్ల వరకు బిల్లులు లేవని.. రేవంతు వచ్చిండు బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు మాగంటి సునీతమ్మ గెలుపు మాత్రమే కాదని.. తెలంగాణ ప్రజల గెలుపు అని తెలిపారు. హైడ్రా పెట్టి పెద్దోళ్ల ఇండ్లు కూల్చుతలేదు గానీ, పేదోళ్ల ఇండ్లు కూల్చుతున్నడని.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి చీఫ్ విప్, గాంధీల ఇండ్లు, భూములు హైడ్రాకు ఎందుకు కనబడటం లేదని.. గరీబోళ్ల ఇండ్లే హైడ్రాకు కనబడుతున్నాయా? అంటూ నిలదీశారు. 'హైడ్రా కతం హోనాహే.. కాంగ్రెస్ కో హరానేహే.. హైడ్రా బంద్ హోనాతో .. మాగంటి సునితమ్మకో జితానాహే' అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల ముందుకు బుల్డోజర్ వస్తది.. అది రావొద్దు అంటే సునితమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు. ముస్లింలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి ఇవ్వలేదన్నారు. కేసీఆర్ డిప్యూటీ సీఎం, హోం మినిస్టర్ ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్, మహమూద్ అలీ ఇద్దరే మొదట మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. షాదీ ముబారక్ కింద తులం బంగారం అన్నాడని.. తులం జాడ లేదు గానీ కల్యాణ లక్ష్మి చెక్కు ఏడాది దాటినా ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ కిట్ బందు, బతుకమ్మ చీర బందు, రంజాన్ తోఫా బంద్, ఓవర్సీస్ స్కాలర్ షిప్ బందు, దళిత బందు బందు, బీసీ బందు బందు, బస్తీ దవాఖాన ఖతం పట్టించారని ఆరోపించారు. హిందు, ముస్లీం అందరం కలిసి హైద్రాబాద్‌ను, తెలంగాణను కాపాడుకోవాలన్నారు. ఇది మాగంటి సునితమ్మ గెలుపు కాదని.. బీఆర్ఎస్ కార్యకర్తల గెలుపు, తెలంగాణ గెలుపుగా అందరం కలిసి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ కార్యకర్తలు బాగా కలిసి పనిచేస్తున్నారని.. కేటీఆర్, తాను జూబ్లిహిల్స్‌ను ఆనుకొని ఉన్నామన్నారు.సునితమ్మకు కుడి, ఎడమ చెయ్యిగా ఉంటామని చెప్పారు. కార్యకర్తలకు ఆపద వస్తే, మెసేజ్ చేస్తే చాలు నేను, తలసాని, కేటీఆర్ ముందుంటామని స్పష్టం చేశారు. ఉద్యమాలు, పోరాటాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని.. భయపడాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ జూబ్లీహిల్స్ గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్‌ను దించి.. మనం కూడా కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. తమ్ముడు విష్ణువర్ధన్ రెడ్డి సునితమ్మకు తమ్ముడిగా ఎంతో కృషి చేస్తున్నారని.. ఎక్కడ చూసినా కేసీఆర్ కు ఓటు వేస్తాం అని అంటున్నారని.. పెద్ద మెజారిటీతో సునీతమ్మను గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

## టిడిపిలో చేరిన ఎమ్మిగనూరు వైసిపి మండల నేతలు

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి

**కర్నూలు:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. గోనెగొండ్ల మండలం వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అధికార కూటమి పథకాలకు ఆకర్షితులై తన అనుచరులతో కలిసి టీడీపీ పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు 200 మంది కార్యకర్తలు వైసీపీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు మిగిలిన వారందరికీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాధారణ ఎన్నికల్లో కేవలం 11 సీట్లతో ఘోర పరాజయం పాలైన వైసీపీకి.. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు వైసీపీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారు. జగన్‌కు అత్యంత సన్నిహితులు కూడా పార్టీకి గుడ్ బై చెప్పేయడంతో పార్టీ భవిష్యత్ ఏంటనే ప్రశ్నలు మొదలవుతున్నాయి.

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT: HAYATHNAGAR.

OS NO. 858 OF 2025.

Between:
Mudududla Nagaraju and others
Plaintiffs.
Vs
To whomsoever it may concern.
Defendants
To
To whomsoever it may concern.

COURT NOTICE

Please take notice that the above named Plaintiffs have filed the above case against the Defendants before the above said court for Declaration of Legal status, To Declare them as Legal heirs of Late Mudududla Dathadri S/o Late Sathaiah, to succeed his share in the Open House Plot bearing Number 25, admeasuring 209 Sq. Yards or 174.74 Sq. Mtrs, in Survey Number 3, 4 and 27. Situated at Anmagal(Armagal), Hayathnagar Village and Revenue Mandal, Under Ward No.4, Block No.3 of L.B. Nagar Municipality. R.R. District, Bounded By: North: 25 Feet Wide Road, South: Plot No 28. East: Plot No.24, and West: Plot No.51. and the same was posted on 27.10.2025 at 10.30 A.M for your appearance before the above said court in Person or through an Advocate, failing which the matter will be heard and decided on merits of the case in your absence.

Hence this Notice.
"By order of the Court"

KANDAGATLA SRINIVASULU
ADVOCATE B.Com, LLB
H. No 2-3-345/1/SH/503.
Smart Habit
Road No 4 Ward No.2,
Block No.4. Sai Nagar Colony,
Nagole, Hyderabad -500 068
Cell No. 98857 82718.

# కంటైనర్‌లో గంజాయి రవాణా

**రూ.2.50కోట్ల విలువైన 96 ప్యాకెట్లు స్వాధీనం**
**చాకచక్యంగా పట్టుకున్న సిసిఎస్, సుజాతనగర్ పోలీసులు**
**ఇద్దరు అరెస్టు.. పరారీలో మరో ఇద్దరు..**
**పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**





**భద్రాద్రి కొత్తగూడెం (ప్రతినిధి, అక్టోబర్13(నినాదం) :** మహారాష్ట్ర, కర్నాటక చెందిన ఇద్దరు వ్యక్తులు లారీ కంటైనర్లో ప్రభుత్వ నిషేధిత గంజాయిని భద్రాచలం నుండి కొత్తగూడెం ఖమ్మం మీదుగా రాజస్థాన్లోని జైపూర్ కి అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు. వీరి వద్ద నుండి రూ.2.50కోట్ల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకోని ఇద్దరి నిందితులను అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం. మహారాష్ట్ర కు చెందిన జగదీశ్ దయారాం పాటిల్, అమిత్ రోహిదాస్ పాటిల్ కలిసి ఒడిస్సాలోని జైపూర్ కు చెందిన హరి వద్ద ఆంధ్రప్రదేశ్ నెల్లిపాక దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతంలో ప్రభుత్వ నిషేధిత గంజాయిని కొనుగోలు చేశారు. ఇట్టి గంజాయిని రవాణా చేయుటకు గాను కర్నాటకలోని బీదర్ జిల్లాకు చెందిన కంటైనర్ ఓనర్, డ్రైవర్ అయిన సంజు కుమార్ ఈ గంజాయిని రవాణా చేయుటకు గాను అమిత్ రోహిదాస్ పాటిల్ తో 4.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని 1.5 లక్షలు అడ్వాన్స్ గా తీసుకొని, రవాణాకు సహకరించడానికి ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న మహారాష్ట్రకు చెందిన జగదీశ్ దయారాం పాటిల్ రూ.50వేలకు ఒప్పందం చేసుకున్నారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం, వేపలగడ్డ గ్రామంలో ఉన్న అన్నపూర్ణ బేకరీ వద్ద సిసిఎస్ పోలీసులు, సుజాతనగర్ ఎస్సై రమాదేవి తన సిబ్బందితో కలిసి సంయుక్తంగా వాహన తనిఖీలు చేస్తుండగా. ఆ సమయంలో కెపి 38 ఏ 6754 అను నంబరు గల ఒక అశోక్ లేలాండ్ లారీ కంటైనర్ కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా వస్తుండగా పోలీసులు సోమవారం ఉదయం సుమారుగా 2.00 గంటల సమయంలో అట్టి కంటైనర్ లారీని ఆపి డ్రైవర్ సంజూతో పాటు జగదీశ్ దయారాం పాటిల్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కంటైనర్ ను తనిఖీ చేయగా అందులో 96 ప్రభుత్వ నిషేధిత గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. 96 ప్యాకెట్లలో సుమారుగా రూ.2.50కోట్ల విలువ గల 199 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ ఇద్దరు నిందితులతో పాటు ఇట్టి గంజాయిని విక్రయించిన, కొనుగోలు చేసిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేశారు. కాగా ఇద్దరు నిందితులు అమిత్ రోహిదాస్ పాటిల్, హరి పరారీలో ఉన్నారు. ఈ కేసులో కంటైనర్ తో పాటు రెండు మొబైల్ ఫోన్స్ ను స్వాధీనం చేసుకున్నారు. కాగా నిందితులపై గతంలో 2024 ఏప్రిల్ నెలలో జగదీష్ దయారామ్ పాటిల్ మరోక ఇద్దరు వ్యక్తులతో కలిసి కారులో 6 కేజీల గంజాయి తీసుకొని వెళుతుండగా పాల్వంచ పోలీస్ వారు పట్టుకొని అరెస్టు చేశారు. 2024 సంవత్సరం డిసెంబర్ నెలలో సంజు కుమార్ ఇద్దరు వ్యక్తులతో కలిసి గంజాయి రవాణా చేస్తుండగా బీదర్ జిల్లా బీదర్ పోలీసు వారు పట్టుకుని గంజాయి కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ భారీగా పట్టుబడిన వ్యక్తులను చాలా కాలం నుండి గంజాయి బిజినెస్ చేస్తున్నారు. గంజాయిని, నేరస్తులను పట్టుకోవడంలో సహకరించిన సిసిఎస్ సిఐ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, వారి సిబ్బందిని, సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి, వారి సిబ్బందిని, ఈ కేసు విచారణాధికారి సిఐ. ఆర్. వెంకటేశ్వర్లు, వారి సిబ్బందిని కేసు పర్యవేక్షణ అధికారి కొత్తగూడెం డిఎస్పీని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కిడ్నీ ఫెయిల్యూర్ వ్యాధిగ్రస్తులకు మూత్రపిండాల మార్పిడితో సరి 'కొత్త' జీవితం

**యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీలో 36 నెలల్లోనే విజయవంతంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సతో పునర్జన్మ పొందిన 300 మంది పేషెంట్ల ఆత్మీయసమ్మేళనం**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**





**హైదరాబాద్, అక్టోబర్13(నినాదం) :** భారతదేశంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల భారం నానాటికి పెరుగుతోంది, దేశంలో ప్రతి 10 మంది పెద్దవాళ్లలో ఒకరు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు అంచనా వేయబడింది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 6 లక్షల మంది కొత్త కిడ్నీ రోగులు డయాలసిస్ దశకు చేరుకుంటున్నారు, వీరిలో కేవలం ఐదవ-వంతు మంది రోగులకు మాత్రమే కిడ్నీ మార్పిడి అందించబడుతుంది. మిగిలిన వారు డయాలసిస్ లో ఉండి, కిడ్నీ మార్పిడి కోసం వేచి చూస్తున్నారు. యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ కేవలం 36 నెలల్లో 300 కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్ ని విజయవంతంగా పూర్తిచేసిన సందర్భంగా ఈ విశేషమైన విజయాన్ని సాధ్యం చేసిన అవయవ దాతలు, అవయవ గ్రహీతలు, నెఫ్రాలజిస్టులు, యూరాలజిస్టులు మరియు సహాయక సిబ్బందితో కూడిన అత్యంత నైపుణ్యం కలిగిన అనుభవజ్ఞుల వైద్య బృందాన్ని గౌరవించడంకోసం ఏర్పాటు చేసిన "సన్మాన కార్యక్రమం" ఆదివారం యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొని అవయవ దాతలను, అవయవ గ్రహీతలను, ఇంతటి మైలురాయిని సాధ్యం చేసిన యశోద హాస్పిటల్స్ వైద్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ గ్రూప్, మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి. యస్. రావు , మాట్లాడుతూ... ఎ లెగసీ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్, కిడ్నీ మార్పిడి కోసం భారతదేశంలోని ప్రముఖ కేంద్రాలలో ఒకటిగా యశోద హాస్పిటల్స్ అవతరించింది. మా అన్ని యూనిట్లలో ఇప్పటివరకు 3,500కి పైగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్ ను చేయగా, ఒక్క హైటెక్ సిటీ యూనిట్ లో మాత్రమే కేవలం 36 నెలల్లో 300 కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్ మైలురాయిని చేరుకోవడం ఇది క్లినికల్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్ మరియు కారుణ్య రోగుల సంరక్షణకు మా హాస్పిటల్స్ నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది అని అన్నారు. ప్రతి అవయవ మార్పిడి అనేది కేవలం వైద్యపరమైన విజయం మాత్రమే కాదు, అది ఒక ప్రాణాన్ని కాపాడటం, దాతకు జీవితకాలం ఇవ్వడం, కుటుంబాలకు ఆశ కల్పించే మానవీయ ప్రక్రియ. ఇది ఆశ, భయం, మానవ ఆత్మల కలయికతో కూడిన ప్రయాణం, ఇది అవయవ దానం చుట్టూ ఉన్న అపోహలను తొలగించి, నైతికతను ప్రతిబింబిస్తుంది. ఈ మైలురాయి ఇన్కార్పొరేటెడ్ అనే అంతర్జాతీయ సంస్థ ద్వారా (నిరంతర మూత్రపిండ పునస్థాపన ప్రక్రియ)లో అత్యుత్తమ సెంటర్‌గా యశోద హాస్పిటల్స్ యొక్క హైటెక్ సిటీని గుర్తించడంతో పాటు, క్రిటికల్ కేర్ నెఫ్రాలజీలో గ్లోబల్ లీడర్‌గా దాని స్థానాన్ని పునరుద్ఘాటించింది, డాక్టర్. జి. యస్. రావు తెలిపారు. యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ, సీనియర్ నెఫ్రాలజిస్ట్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్. రాజశేఖర చక్రవర్తి, మాట్లాడుతూ.. భారతదేశంలోనే కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో (తెలంగాణ ఆంధ్రప్రదేశ్) జనాభాలో 20% కంటే ఎక్కువ మందిలో "క్రానిక్ కిడ్నీ డిసీజ్" ప్రాబల్యం పెరుగుతున్నట్లు నివేదికలు చెప్పున్నాయి. తీవ్రమైన కిడ్నీ గాయం నుండి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి పురోగతిని నిరోధించడానికి ముందస్తుగా గుర్తించడం, నివారణ వ్యూహాలు తీసుకోవలసిన జాగ్రత్త గురించి డాక్టర్. రాజశేఖర చక్రవర్తి, నొక్కి చెప్పారు. ఈ మొత్తం 300 కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్ లో 225 మంది పురుషులు, 75 మంది స్త్రీ గ్రహీతలు ఉన్నారు. వీరికి 121 మంది పురుషులు, 179 మంది మహిళా దాతల నుండి సేకరించిన కిడ్నీలను ట్రాన్స్ ప్లాంట్ చేయడం జరిగింది. ఇందులో 68 మంది అంతర్జాతీయ రోగులకు మూత్రపిండ మార్పిడిని పొందారు. 57 కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్లు (60-83) సంవత్సరాల వయస్సు గల వృద్ధ దాతల నుండి సేకరించిన కిడ్నీలను విజయవంతంగా ట్రాన్స్ ప్లాంట్ చేయడం జరిగింది. ముఖ్యంగా 33 మందికి –అనుకూల మార్పిడి విజయవంతంగా నిర్వహించబడింది అనుకూల అనగా, దాత గ్రహీత రక్త రకాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ అవయవ మార్పిడి విజయవంతంగా నిర్వహించబడుతోంది). ఈ 300 కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్ లో 16 మందికి కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్లు జీవన్ దాన్ సమన్వయంతో వివిధ హాస్పిటల్స్ లో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుండి సేకరించిన కిడ్నీలను విజయవంతంగా ట్రాన్స్ ప్లాంట్ చేయడం జరిగింది. ప్రతి రోగికి ప్రపంచ స్థాయి మూత్రపిండ మార్పిడి సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి మరియు అవయవ మార్పిడి రంగంలో హద్దులను కొనసాగించడానికి మా లక్ష్యంలో మేము స్థిరంగా ఉన్నాము, అని డాక్టర్. రాజశేఖర చక్రవర్తి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ నెఫ్రాలజీ వైద్యులు డాక్టర్. పి. విజయ్ వర్మ, డాక్టర్. మహేష్ కోట, డాక్టర్. మురళీనాథ్ వుక్కదల యూరాలజీ వైద్యులు డాక్టర్. గుత్తా శ్రీనివాస్, డాక్టర్. ఎన్. మల్లికార్జున్ రెడ్డి మరియు కిడ్నీ మార్పిడి గ్రహీతలు, కిడ్నీ దాతలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# పార్టీ పగ్గాలు ఎవరికో..!!

**కాంగ్రెస్ రథసారథుల కోసం అన్వేషణ**
**రేపు జిల్లాకు పీసీసీ పరిశీలకులు..**
**మూడు రోజుల పాటు పర్యటన**
**ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ.. అభిప్రాయ సేకరణ..**
**ప్రజాస్పందన ఆధారంగా మూడు పేర్లు ఢిల్లీకి**
**దీపావళి నాటికి డీసీసీల ఖరారుకు కసరత్తు..!!**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్13(నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడిన నేపథ్యంలో అధికార పార్టీ జిల్లాలపై దృష్టి సారించింది. పార్టీ జిల్లా రథసారథిని నియమించే ఆలోచన చేస్తోంది. అందుకు గాను కొంతకాలంగా పెండింగ్లో ఉన్న డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీలను నియమించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా ప్రతీ జిల్లాకు ఏఐసిసితో పాటు టిపీసీసీ పరిశీలకులను నియమించింది. వారు ఈ నెల 15వ తేదీన జిల్లాకు రానున్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రజా మద్దతు ఉన్న నాయకుడిని గుర్తించి డీసీసీ అధ్యక్షుడిగా నియమించాలన్న సంకల్పంతో వీరంతా పనిచేయనున్నారు. పార్టీ నాయకులతో, కార్యకర్తలు, ప్రజలతో మమేకమై ఎవరి బలాబలాలు ఎంతెంత ? అన్న విషయంపై అవగాహనకు రానున్నారు. భద్రాద్రి జిల్లాకు ఏఐసిసి నుండి కేరళ రాష్ట్రానికి చెందిన జాన్సన్ అబ్రహం, టిపిసిసి నుండి తెలంగాణ రాష్ట్ర సహకార నూనె గింజలు పెంపకందారుల సంస్థ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరిశీలకులుగా రానున్నట్టు సమాచారం.



**మూడు రోజులు ఇక్కడే...**

కాంగ్రెస్ వర్గాలు తెలిపిన ప్రకారం.. ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు మొత్తం మూడు రోజుల పాటు డీసీసీ పరిశీలకులు జిల్లాల్లో పర్యటిస్తారు. బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి పార్టీ ఆలోచనలు వివరిస్తారు. అనంతరం డీసీసీ అధ్యక్షులుగా పనిచేసేందుకు ఉత్సాహంగా ఉన్న ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. వీలును బట్టి పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్తారో వారి ఆలోచనలు, ప్రణాళికలు ఇంటర్వ్యూ తరహాలో అడిగి తెలుసుకుంటారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో పాటు యుజన విభాగం, మహిళా విభాగం, యూత్ కాంగ్రెస్, అన్ని మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులతో సమావేశమై వారి అభిప్రాయాలు సేకరిస్తారు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గంలో పర్యటించి విద్యావంతులు, విద్యార్థులు, న్యాయ ప్రముఖులతో చర్చిస్తారు. 16న రెండు నియోజకవర్గాలు, 17న మరో రెండు నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి పార్టీ బలాబలాలు, నేతకు ఎంత ఆదరణ ఉందో తెలుసుకుంటారు. దారఖాస్తు చేసుకున్న వారిని ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా పరిశీలకులు మాట్లాడి అభిప్రాయాలు సేకరిస్తారు. అనంతరం ఆశావహుల్లో నుంచి ముగ్గురిని ఎంపిక చేస్తారు. ఆ జాబితాను తొలుత కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ కు పంపిస్తారు. ఈ జాబితాను స్క్రూటినీ చేసి తిరిగి రాష్ట్రానికి పంపుతారు. అక్కడ దీపావళి నాటికి టీపీసీసీ చీఫ్, సీఎం, మంత్రి భట్టి విక్రమార్క, సంబంధిత ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రులు కలిసి ప్రతీ జిల్లాలో ముగ్గురి పేర్లలో ఒకరిని డీసీసీ ప్రెసిడెంట్ గా ఖరారు చేస్తారు.

**సవాల్ గా సమన్వయం..**

జిల్లా రథసారథిగా పనిచేసేందుకు చాలా మందికి ఆసక్తి ఉన్నా గ్రూపులను సమన్వయం చేసే సాహసం చేయలేక మాకెందుకులే అన్న దోరణిలో చాలా మంది సీనియర్ల ఉన్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ముగ్గురు మంత్రుల అనుచరుల మధ్య నలిగిపోవడం కంటే సైలెంట్ గా చిన్నా చితకా పదవిలో ఉండడమే మేలన్న భావన ఉందని పలువురు సీనియర్ల చర్చించుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికీ జిల్లా కేంద్రంలో పార్టీకి సరైన ఆఫీస్ అడ్రస్ లేకపోవడంతో కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితులు ఉన్నాయి. పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమం జరిగినా ఓ వర్గం క్యాంప్ ఆఫీస్ లో చేస్తే మరో వర్గం జిల్లా పార్టీ ఆఫీస్ అంటూ ఇక్కడ చేస్తున్నారు. అంతే కాకుండా డిసిసి ప్రెసిడెంట్ జిల్లా కేంద్రంలో లేకపోవడంతో పార్టీ కార్యక్ర మాల నిర్వహణ విషయంలో సఖ్యత లేకుండా పోతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. డిసిసి ప్రెసిడెంట్ గా జిల్లా కేంద్రంలో ఉండే నాయకులకు అవకాశం ఇస్తే బాగుంటుందని పలువురు సీనియర్ల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం.

**ఎవరికి దక్కేనో...!!**

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి విడిపోయిన తర్వాత 2019లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు డిసిసి ప్రెసిడెంట్ గా మాజీ మంత్రి మంత్రి వనమా వెంకటేశ్వరరావు పని చేశారు. అనంతరం 2022 నుండి భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ పొదెం వీరయ్య ఉన్నారు. అయితే ఈ సారి డిసిసి రేసులో చాలామంది సీనియర్ల దరఖాస్తు చేసుకునే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఆదివాసి జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెంలో డిసిసి పదవిని ఎస్టీలకు కేటాయించాలని గిరిజన ఆదివాసి సంఘాలు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలన్న సమాలోచనలు చేస్తున్నట్టు తెలుస్తోంది. 42% శాతం బిసి రిజర్వేషన్ల అమలు పార్టీలోనూ ఉంటాయని భావిస్తున్న కొందరు నేతలు డిసిసి పదవి బిసి నాయకుడి అప్పగించే అవకాశాలు లేకపోలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రేపు జరిగే సమావేశంలో ఎన్ని దరఖాస్తులు వస్తాయో.. ఎవరు పార్టీ పగ్గాలు చేపట్టబోతున్నారో వేచి చూడాలి..!!

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022-66211000

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ "(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు "(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేదీ & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | తుంగపిండి పద్మ, తుంగపిండి ప్రేమ్ కుమార్ & తుంగపిండి శ్రావణ్ కుమార్/ MHL01090008162/కరీంనగర్ | తెలంగాణ-పిన్-505514, కరీంనగర్, అంతర్గావ్ టెక్స్‌టైల్స్, కరీంనగర్ పిఏ అంబేద్కర్ విగ్రహం దగ్గర, పెద్దపల్లి, అంతర్గావ్, అంబేద్కర్‌నగర్, ఇ.నెం. 2-7 | 16-04-2024 & Rs.7,04,798 /- | 07-10-2025 |

తేది: 14.10.2025/ ప్రదేశము: కరీంనగర్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
**ఆదిలాబాద్ బ్రాంచ్**
ఇంటి నెం. 4-3-5, చినెమా రోడ్, భోక్తాపూర్, ఆదిలాబాద్

**అనుబంధము-4 (రూల్ 8(1)ని చూడుము)**
**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 24.06.2025** ప్రకారము రుణగ్రహీత **శ్రీ మర్సకోల మానిక్ రావ్** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 33,98,000/-** + యుసిఐ (రూపాయలు ముప్పై మూడు లక్షల తొంభై ఎనిమిది వేలు మాత్రమే) + యుసిఐ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
సదరు రుణగ్రహీత రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 08 అక్టోబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆదిలాబాద్ బ్రాంచ్)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 33,98,000/-** + యుసిఐ మరియు వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**
ఆదిలాబాద్ జిల్లా, మావల మం॥, జిపి మరియు గ్రా॥ వద్ద టిఎల్‌పి నెం. 239/2021/డబ్ల్యు లోని సర్వే నెం. 61/1/1లో మొత్తం కొలతలు 183.33 చ॥గ॥లు = 1650 చ॥అ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 28 లో నిర్మించబడిన భవనము ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 27, **దక్షిణం:** ప్లాట్ నెం. 29, **తూర్పు:** ప్లాట్ నెం. 43, **పడమర:** 33' వెడల్పు రోడ్డు.

తేది: 08.10.2025, ప్రదేశం: ఆదిలాబాద్
సం/- అధీకృత అధికారి, (బ్యాంక్ ఆఫ్ ఇండియా)

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **11.10.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) లలిత గాలిగల్ల భర్త గాలిగల్ల భీమయ్య,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం: 5-165, కేతపల్లి (గ్రా॥), పంగల్ (మం॥), వనపర్తి (జిల్లా), పిన్ కోడ్: 509120, ఫోన్ నెం. 6304522031. **2) గాలిగల్ల భీమయ్య తండ్రి గాలిగల్ల దానయ్య,** వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి: టీచర్, నివాసం: ఇంటి నెం: 5-165, కేతపల్లి (గ్రా॥), పంగల్ (మం॥), వనపర్తి (జిల్లా), పిన్ కోడ్: 509120, ఫోన్ నెం. 6304522031. **3) ఎస్ చక్రవర్తి తండ్రి ఎస్ నారాయణ్ చారి,** వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం: 6-96/1, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్ (జిల్లా), పిన్ కోడ్: 509001, ఫోన్ నెం. 8555892170, **4) ఎండి జాకీర్ తండ్రి ఎండి గౌస్‌మియా,** వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: పోలీస్, నివాసం: ఇంటి నెం: 44-89/1, సి రాంనగర్ కాలనీ, భారత్ గ్యాస్ రోడ్, నవాయిగూడెం, వనపర్తి (జిల్లా), పిన్ కోడ్: 509103, ఫోన్ నెం. 9848367657. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | **రూ. 24,35,094/-** (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ముప్పై ఐదు వేల తొంభై నాలుగు మాత్రమే) |

**WANAPTF2206290003 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి హోల్డర్ పేరు **గాలిగల్ల లలిత,** వనపర్తి మున్సిపాలిటీ, శ్రీనివాసపూర్ పరిధి వద్ద సర్వే నెంలు. 90/ఎ/2, 90/ఎఎ/3లో 133.33 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 8లోని 945 చ॥అ॥ల ఆర్‌సిసి నిర్మాణము కలిగి ఉన్న నివాస ఇంటి నెం. 6-45/1/1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** 25 అడుగుల రోడ్డు, **పడమర వైపు:** ప్లాట్ నెం. 7, **ఉత్తరం** 25 అడుగుల రోడ్డు, **దక్షిణం వైపు:** ఇతరుల ప్లాటు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: వనపర్తి
తేది: 11.10.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

kotak
**కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం:** 27బికెసి, సి-27, జి బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051, (ఎంహెచ్)
**బ్రాంచ్ కార్యాలయం:** 2వ అంతస్తు, అదమాస్ ప్లాజా, 166/16, కొలివెరి గ్రా॥, కుంచి కుర్వే నగర్, హరే కృష్ణ హోటల్ వెనుక, సిటిఎస్ రోడ్డు, కలిన, శాంతక్రజ్-తూర్పు, ముంబయి-400098.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదవబడుతూ అనుబంధము 4 )

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("SARFAESI ACT") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు సెక్షన్ 13(2) మరియు 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ, **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్,** బ్యాంకింగ్ రెగులేషన్ యాక్ట్, 1949 క్రింద బ్యాంకింగ్ కంపెనీగా నమోదిత కార్యాలయము 27బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్రకుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈస్ట్), ముంబయి-400051 మరియు బ్రాంచ్ కార్యాలయము: 2వ అంతస్తు, అదమస్ ప్లాజా, 166/16, సిఎస్‌టి రోడ్డు, కొలివెరి గ్రా॥, కుంచి కుర్వే నగర్, కలిన శాంతక్రజ్ (ఇ), ముంబయి-400098 యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణ **ఖాతా** నెంలు.: HF40081714 & HF40081900, CRN 845053720 లకు సంబంధించి తేది: 18 జులై, 2025తో జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **1) శ్రీ శ్రీనివాస్ కల్లేపల్లి (రుణగ్రహీత/తనఖాదారు) & 2. శ్రీమతి రేవతి కల్లేపల్లి,** చిరునామా: ఇంజపుంజ 12-10/168-1, ప్రగతి నగర్, వెంకంపేట్ రోడ్, సిరిసిల్ల, కరీంనగర్, తెలంగాణ-505301 **మరియు ఇంకా ఇక్కడ కూడా:** ఫ్లాట్ నెం. 2, ఎ వింగ్, అజాద్ నగర్, కర్మయోగ్ సి.హెచ్.ఎస్. లిమిటెడ్, అంబివలి గ్రా॥, అజాద్ నగర్, అంధేరి (ఈస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400053 లను రుణ **ఖాతా** HF40096214 క్రింద రావలసిన బకాయి రూ. **1,67,78,581.53 (రూపాయలు ఒక కోటి అరవై ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై ఒక్కటి మరియు పైసలు యాభై మూడు మాత్రమే)** & రుణ **ఖాతా** నెం. HF40081900 క్రింద తేది: 16 జులై 2025 నాటికి రూ. **5,11,650.99 (రూపాయలు ఐదు లక్షల పదకొండు వేల ఆరు వందల యాభై మరియు పైసలు తొంభై తొమ్మిది మాత్రమే),** ఇరువురి రుణ **ఖాతా** నెంలు. HF40081714 & HF40081900 లకు రావలసిన బకాయి మొత్తం **16 జులై, 2025 నాటికి రూ. 1,72,90,232.52 (రూపాయలు ఒక కోటి డెబ్బై రెండు లక్షల తొంభై వేల రెండు వందల ముప్పై రెండు మరియు పైసలు యాభై రెండు మాత్రమే)** మరియు **17 జులై, 2025** నుండి వాస్తవ రుణం (రావలసిన బకాయి మొత్తం) వరకు చక్రవడ్డీ ఆధారంగా ఒప్పంద రేట్ల వద్ద తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి నోటీలో తెలిపిన విధంగా సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత/సహ-రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున SARFAESI చట్టములోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకముదారు **తేది: 10 అక్టోబర్, 2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీత/సహ-రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒక వేళ జరిపినట్లయితే **కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్** యొక్క బ్రాంచ్ కార్యాలయము: 2వ అంతస్తు, అదమస్ ప్లాజా, 166/16, సిఎస్‌టి రోడ్డు, కొలివెరి గ్రా॥, కుంచి కుర్వే నగర్, కలిన శాంతక్రజ్ (ఇ), ముంబయి-400098 వారికి చెందవలసిన బకాయి రుణ **ఖాతా** HF40096214 క్రింద రూ. **1,67,78,581.53 (రూపాయలు ఒక కోటి అరవై ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై ఒక్కటి మరియు పైసలు యాభై మూడు మాత్రమే)** & రుణ **ఖాతా** నెం. HF40081900 క్రింద 16 జులై 2025 నాటికి రూ. **5,11,650.99 (రూపాయలు ఐదు లక్షల పదకొండు వేల ఆరు వందల యాభై మరియు పైసలు తొంభై తొమ్మిది మాత్రమే),** రెండు రుణ **ఖాతా** నెంలు. HF40081714 & HF40081900 ల క్రింద రావలసిన బకాయి మొత్తం 16 జులై, 2025 నాటికి రూ. **1,72,90,232.52 (రూపాయలు ఒక కోటి డెబ్బై రెండు లక్షల తొంభై వేల రెండు వందల ముప్పై రెండు మరియు పైసలు యాభై రెండు మాత్రమే),** లోన్ **ఖాతా** నంబర్ HF40081714 & HF40081900, CRN 845053720 కోసం బకాయి ఉన్న మొత్తానికి, 17 జులై, 2025 నుండి ఒప్పంద రేటు ప్రకారం పూర్తి చెల్లింపు మరియు/లేదా రుణం తీరేవరకు తదుపరి వడ్డీ, ప్రత్యామ్నాయ వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు మరియు చార్జీలు వగైరా క్రింద వర్తించునని తెలియజేయడమైనది.
అంతేకాక సదరు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (8)లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల హక్కులను వినియోగించుకొనగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

**స్థిరాస్తి వివరణ**
ముంబయి-400053, అంధేరి (వెస్ట్), అజాద్ నగర్ వద్ద తాలూకా అంధేరి, అంబివలి గ్రా॥ వద్ద సిటీ సర్వే నెం. 835 (భాగము) & సర్వే నెం. 135(పిటి), 'అజాద్ నగర్ కర్మయోగ్ సి.హె.చ్.ఎస్. లిమిటెడ్' గా పిలువబడే భవనములోని ఒక అంతస్తు గల ఫ్లాట్ నెం. ఎ2 యావదాస్తి.
కార్ పార్కింగ్ లేని 675 చ॥అ॥ల కార్పెట్ ఏరియాలో సుమారు 62.70 చ॥మీ॥ల విస్తీర్ణము.

సం/-
అధీకృత అధికారి
తేది: 10.10.2025
ప్రదేశం: ముంబయి
(శ్రీమతి శ్వేత కమత్-అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ -లీగల్)
కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
**ఆదిలాబాద్ బ్రాంచ్**
ఇంటి నెం. 4-3-5, చినెమా రోడ్, భోక్తాపూర్, ఆదిలాబాద్

**అనుబంధము-4 (రూల్ 8(1)ని చూడుము)**
**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 24.06.2025** ప్రకారము రుణగ్రహీత **శ్రీ జాధవ్ గోపిచంద్** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 40,38,000/-** + యుసిఐ (రూపాయలు నలభై లక్షల ముప్పై ఎనిమిది వేలు మాత్రమే) + యుసిఐ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
సదరు రుణగ్రహీత రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 08 అక్టోబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆదిలాబాద్ బ్రాంచ్)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 40,38,000/-** + యుసిఐ మరియు వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**
ఆదిలాబాద్ జిల్లా, మావల మం॥, జిపి మరియు గ్రా॥ వద్ద టిఎల్‌పి నెం. 239/2021/డబ్ల్యు లోని సర్వే నెం. 61/1/1లో 33'×50'=1650 చ॥అ॥లు = 183.33 183.33 చ॥గ॥లు = 153.28 చ॥అ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 42 లో నిర్మించబడిన భవనము ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 43, **దక్షిణం:** ప్లాట్ నెం. 41, **తూర్పు:** 33' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 29.

తేది: 08.10.2025, ప్రదేశం: ఆదిలాబాద్
సం/- అధీకృత అధికారి, (బ్యాంక్ ఆఫ్ ఇండియా)

Altum Credo Home Finance
**అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయము: ఫ్లోర్ నెం. 7, కల్పతరు ఇన్సినియా, వాక్డేవాడి, శివాజీనగర్, పూణే - 411005, మహారాష్ట్ర (ఇండియా).

**అనుబంధము-4 -స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (**SARFAESI చట్టం 2002**) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (**"ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్"**)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసుల ప్రకారము రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) (ఉమ్మడిగా రుణగ్రహీతలుగా రిఫర్ చేయబడును) నోటీసులో తెలిపిన మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కంపెనీ యొక్క అధీకృత అధికారిచే కోరడమైనది. రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడు విధంగా సదరు చట్టంలోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుసుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా/ భౌతికంగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని మరియు ఆస్తితో జరిపే ఏవేని వ్యవహారములు దిగువ తెలిపిన మొత్తాన్ని మరియు దానిపై వడ్డీకి సంబంధించి **ACHFL** ఛార్జీకి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| రుణగ్రహీత(లు)/ సహ- రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు, రుణఖాతా నెం. | |
|---|---|
| **1) ముద్రకోల రమ** (రుణగ్రహీత), **2) ముద్రకోల శ్రీశ్యామల** (సహ-రుణగ్రహీత) **LAN No: S151202000179** | |
| **సెక్యూర్డ్ ఆస్తుల వివరణ :** | |
| కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు వేములవాడ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో కేసంపల్లి జి.పి. ఆర్& ఆర్ పరిధిలో మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలంలోని సంకేపల్లి రెవెన్యూ గ్రామం, సంకేపల్లి ఆర్ &ఆర్ కాలనీ గ్రామం & జి.పి. వద్ద గల సర్వే నెం.382లో 242.00 చ.గ.లు లేదా 202.33 చ.మీ.ల విస్తీర్ణం ప్లాట్ నం.434 యావత్తు. స్కెచ్ మ్యాప్ ఇందులో అనుబంధంగా ఉన్నది. **సరిహద్దులు : తూర్పు** : ఖాళీ ప్లాట్ నెం.424, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : ఖాళీ ప్లాట్ నెం.435, **దక్షిణం** : ఖాళీ ప్లాట్ నం.433 | |
| **డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం** | |
| **02-08-2025/ రూ.15,14,728/- (రూపాయలు పదిహేను లక్షల పద్నాలుగు వేల ఏడు వందల ఇరవై ఎనిమిది మాత్రమే)** | |
| **ఎన్‌పిఎ తేది : 29-07-2025** | **స్వాధీనతా తేది : 08.10.2025** |

**రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు చట్టబద్ధమైన నోటీసు**
రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)ను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తి బహిరంగ వేలము/ టెండర్ల ద్వారా ఇకమీదట ఎప్పుడైన విక్రయించవచ్చును. మరియు అందువలన సెక్యూరిటీ (ఇంటరెస్ట్) ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 6, 8 & 9 క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవలెను.

సం/-
ప్రదేశం : కరీంనగర్, తెలంగాణ
తేది :14.10త.2025
అధీకృత అధికారి
అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
**బషీర్‌బాగ్ బ్రాంచ్,** 3-5-822 మరియు 3-5-822/బి, గ్రౌండ్ ఫ్లోర్, బషీర్‌బాగ్ నుండి కింగ్ కోఠి మెయిన్ రోడ్, పిజి కాలేజ్ ఆఫ్ లా ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్-500063, టెలి: 040-23234673, 23237370, 23233508, ఇ-మెయిల్: Bashirbagh.telangana@bankofindia.co.in

**అనుబంధము-4 (రూల్ 8(1))**
**స్వాధీనతా నోటీసు**
**(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 15.07.2025** ప్రకారము రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: **శ్రీమతి ఉద్దమర్రి సవిత భర్త శ్రీ ఉద్దమర్రి మల్లేష్,** ఫ్లాట్ నెం. 1344 తూర్పు భాగము, సర్వే నెం. 188, వీవర్స్ కాలనీ, భావన నగర్, కాప్రా గ్రా॥ & మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500062. ఇంటి నెం. 1-10-28/94, రోడ్ నెం. 2, నాగార్జున నగర్ కాలనీ, కుషాయిగూడ, ఇసిఐఎల్ పోస్ట్, కాప్రా, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500062. ఇంటి నెం. 1-10-28/199/20/30/1, శ్రీ లక్ష్మి నర్సింహ కాలనీ, కుషాయిగూడ, ఇసిఐఎల్ పోస్ట్, కాప్రా, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500062, ఫోన్: +91-6309804932 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 48,10,538.15** + నెలవారి వాయిదాలతో చక్రవడ్డీ దానిపై 15.06.2025 నుండి లెక్కించని వడ్డీ మరియు రుణగ్రహీత/తనఖాదారుచే తిరిగి చెల్లింపు వరకు బ్యాంకుచే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
సదరు రుణగ్రహీత/తనఖాదారు రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడుతూ చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **21 ఆగస్టు 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/తనఖాదారును మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము**రూ. 48,10,538.15** + నెలవారి వాయిదాలతో చక్రవడ్డీ దానిపై 15.07.2025 నుండి లెక్కించని వడ్డీ మరియు రుణగ్రహీత/తనఖాదారుచే తిరిగి చెల్లింపు వరకు బ్యాంకుచే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 నందలి ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను/తనఖాదారులను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**
తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా మం॥, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ క్రింద, కాప్రా గ్రా॥, భావన నగర్, వీవర్స్ కాలనీ వద్ద సర్వే నెం. 188లో 111 చ॥గ॥లు లేదా 92.79 చ॥మీ॥లు (185 చ॥గ॥లలోనిది) కలిగిన ప్లాట్ నెం. 1344 తూర్పు భాగములోని నివాస గృహము ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 1454/బి, **దక్షిణం:** 33' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 1345, **పడమర:** ప్లాట్ నెం. 1344 పడమటి భాగము.
సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4967/2023 తేది: 05.09.2023, ఎస్ఆర్ఓ కాప్రా, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వద్ద రిజిస్టర్డ్ చేయబడింది. EQM : 12.09.2023, MOD డాక్యుమెంట్ నెం. 5406/2023 తేది: 03.10.2023, ఎస్ఆర్ఓ కాప్రా, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా.

తేది: 08.10.2025, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

kotak
**కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం:** 27బికెసి, సి-27, జి బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051, (ఎంహెచ్)
**బ్రాంచ్ కార్యాలయం:** 2వ అంతస్తు, అదమాస్ ప్లాజా, 166/16, కొలివెరి గ్రా॥, కుంచి కుర్వే నగర్, హరే కృష్ణ హోటల్ వెనుక, సిటిఎస్ రోడ్డు, కలిన, శాంతక్రజ్-తూర్పు, ముంబయి-400098.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదవబడుతూ అనుబంధము 4 )

[illegible]

తేది: 10.10.2025
ప్రదేశం: ముంబయి
సం/- అధీకృత అధికారి
(శ్రీమతి శ్వేత కమత్-అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ -లీగల్)
కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

## ఓట్ చోరీ గద్దె జోడుపై సంతకాల సేకరణ



**ఖమ్మం, అక్టోబర్ 13(నినాదం):** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేనుసారం సోమవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథ పాలెం మండలం కోయచలక గ్రామంలో ఓట్ చోరీ గురించి ప్రజలకు వివరించి సంతకాలు సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ గద్దె చోడ్ ర్యాలీ



**ఖమ్మం, అక్టోబర్ 13(నినాదం):** రాహుల్ గాంధీ పిలుపుతో ప్రజా ఉద్యమంలా ఓట్ చోరీ సంతకాల కార్యక్రమంని దేశవ్యాప్తంగా చేపట్టారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నిర్వహించిన ఓటు చోరీ గద్దె చోడు ర్యాలీని తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓట్ హక్కు వినియోగించేలా ఓట్ చోరీ తో దేశ వ్యాప్తంగా ఉద్యమం ఎన్ డి ఏ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తారని అన్నారు.మోదీ సర్కార్ రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఓట్ చోరీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఒకే రోజు ఖమ్మం నియోజక వర్గంలో ఓట్ చోరీ సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులకు అభినందనలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ నీరజ, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఖమ్మం నగరం, రఘునాథ పాలెం మండలం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధిహామీ సిబ్బంది మృతి



**ఖమ్మం, అక్టోబర్ 13(నినాదం):** రోడ్డు ప్రమాదంలో ఉపాధి హామీ సిబ్బంది మృతి చెందిన సంఘటన నాగులవంచలో చోటు చేసుకుంది. స్థానిక వివరాలు ప్రకారం బంధం లక్ష్మీనారాయణ ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండల ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయక మిత్రులుగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా సొంత పనుల నిమిత్తం సోమవారం చింతకాని మండలం నాగులవంచ కు వెళ్లారు. అటుగా వస్తున్న లక్ష్మీనారాయణ వాహనాన్ని ఢీ కొట్టింది. జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందారు. గతంలో రఘునాథపాలెం మండలం ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహించారు.

## నవీన్ యాదవ్‌కు మల్లి బాబు యాదవ్ అభినందన



**ఖమ్మం, అక్టోబర్ 13 (నినాదం):** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించబడిన నవీన్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ హైదరాబాదులోని వారి స్వ గృహంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. యాదవుల ప్రతినిధిగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రికార్డు స్థాయిలో అత్యధిక మెజారిటీతో గెలవాలని, యాదవులమంతా రాజకీయాలు, పార్టీ లు వర్గాలకుతీతంగా అందుకు సహకరిస్తామని నవీన్ యాదవ్ కు భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నవీన్ యాదవ్ తండ్రిగారైన చిన్న శ్రీశైలం యాదవ్ ను కూడా కలిశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల వారి పక్షపాతి అని మరొకసారి రుజువైందని, నిరంతరం సామాజిక సేవలో, నిత్యం ప్రజలతో మమేకమై అన్ని వర్గాలతో ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల తో పాటు ముస్లిం మైనార్టీ వాళ్ళతో కూడా సంబంధాలు కలిగిన నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని హర్షం ప్రకటించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తరుణంలో బీసీ బిడ్డకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుకుంతున్నట్లు తెలిపారు. 17 వ తారీఖున జరిగే నామినేషన్ కార్యక్రమం కు ఖమ్మం జిల్లా నుండి యాదవులు భారీఎత్తున పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరావు, మోరిమేకల కోటయ్య, తుప్పాతి రవి,రాజు యాదవ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**10 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌తో నగరంలో మార్పు స్పష్టంగా కనిపించాలి**

**పారిశుద్ధ్య పనులను తనిఖీచేసిన కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 13 (నినాదం):** నగరాన్ని మెరుగైన పారిశుద్ధ్య సేవలతో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి నగరంలో పర్యటించి, ప్రధాన రహదారులు, పార్కులు, మయూరి సెంటర్, వైరారోడ్, ప్రభుత్వ హాస్పిటల్, ఇల్లందు క్రాస్ రోడ్ సెంటర్ లలో పరిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. చెత్త సేకరించే కార్మికులు, జవాలతో కలెక్టర్ ముచ్చటించారు. సైడ్ డ్రెయిన్లు శుభ్రపర్చాలని, రోడ్డు లో పేరుకపోయిన మట్టి ఎత్తివేయాలని, డివైడర్స్ లోని మొక్కలను కాపాడాలని, పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేయాలని సూచించారు. పర్యటనలో బైపాస్ రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, శ్రీశ్రీ రోడ్ లలో మరమత్తులు చేసిన గుంతల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలో పది రోజులపాటు ప్రత్యేక ప్రణాళికతో పారిశుద్ధ్య డ్రైవ్ ను చేపట్టామన్నారు. నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు. చెత్తను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రత్యేక డ్రైవ్ రోజువారీ పారిశుద్ధ్య పనులకు దోహదంగా ఉంటుందని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసిన తర్వాత ముందు, ఆ తరువాత తేడాను తెలియజేసేలా ఫోటోలు తీయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ క్రింద శానిటేషన్ నిర్వహించిన ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అక్కడ ఎటువంటి మార్పు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిస్తే సంబంధిత జవాన్, ఇతర అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. నగరంలో 15 రోజులలో ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్, జవాన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలి

**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి**



**ఖమ్మం, అక్టోబర్ 13(నినాదం):** సిసిఐ కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి పత్తి రైతులను ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య డిమాండ్ చేశారు. సోమవారం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం మార్కెట్ ను సందర్శించి పత్తి రైతుల సమస్యలను పరిశీలించి మార్కెట్లో రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఐక్య రైతు సంఘం ప్రతినిధి బృందంతో కలిసి మార్కెటింగ్ సందర్శించిన అనంతరం మార్కెట్ కార్యదర్శి మరియు ఖమ్మం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం సిసిఐ అధికారులు అధికారులు చర్యల పేరుతోటి కాలయాపనం చేస్తూ అనేక వ్యయ ప్రయాసలుకోర్చి రైతాంగం పత్తిని పండిస్తే దానిని కొనుగోలు చేయడానికి నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం రైతుల పట్ల ఈ నిర్లక్ష్య ధోరణి వదిలి జిన్నింగ్ మిల్ యజమాన్యాలు తక్షణమే రైతు పత్తిని కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సీసీఐ నిబంధనలను పాటించని జిన్నింగ్ మిల్లులు పై చర్యలు తీసుకొని ప్రభుత్వమే మార్కెట్ యార్డుల్లో సీసీ ఐ కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలను దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరినారు. దీపావళి తర్వాత సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తున్నారు ఈలోపు ప్రైవేటు వ్యాపారులు అతి తక్కువ ధరకు రైతు మొత్తం పత్తిని కొనుగోలు చేస్తున్నారు. కావున తక్షణమే సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పత్తి రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తారని హెచ్చరించినారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన మార్కెట్లో కొనుగోలు చేసిన ఎగుమతి దారుల పత్తిని షెడ్లు లో నిల్వ చేయడం వలన రైతుల పత్తిని ఆరుబయట చెట్ల కింద దిగుమతి చేసుకునే పరిస్థితి ఏర్పడింది. కొనుగోలు పూర్తయిన వెంటనే మార్కెట్ షెడ్లలో పత్తిని నిల్వ చేయకుండా ఎగుమతి దారులను ట్రాన్స్ఫర్ట్ చేసుకునే విధంగా మార్కెట్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రారంభంలో కొనుగోలు చేసిన ధరను కాటాల సమయంలో వివిధ పేచీలు పెట్టి ధర తగ్గించే కమిషన్ దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పత్తి ఖాళీ సంచి బయట మార్కెట్లో 60 నుంచి 70 రూపాయలకు రైతులకు కొనుగోలు చేస్తున్నారు, మార్కెట్లో ఖరీద్ దార్లు 25 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు రైతు సంఘాలు వ్యాపారులు తో మార్కెట్ కార్యదర్శి చర్చలు జరిపి నిర్ణయించిన ఖాళీ సంచి ధరను 50 రూపాయలకు తక్షణమే అమలు చేయాలని కోరరు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, కోలేటి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, కేలోతు లక్ష్మణ్, పాశం అప్పారావు, గుగులోత్ తేజ నాయక్, బీరెల్లి లాజర్, కుర్ర వెంకన్న పాల్గొన్నారు.

## సిబ్బంది రికార్డులు జాగ్రత్తగా భద్రపరచాలి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్**



**భద్రాచలం, అక్టోబర్ 13 (నినాదం):** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేసే సిబ్బంది యొక్క పూర్తిస్థాయి రికార్డులు సక్రమంగా నిర్వహించి చాలా జాగ్రత్తగా భద్రపరిచే విధంగా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలోని ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయమును ఆయన సందర్శించారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ సెక్షన్ లో పూర్తిస్థాయి రికార్డులను, సేవా పుస్తకములను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి సేవా పుస్తకముల నిర్వహణ తీరును డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెచ్ఎం మరియు వార్డెన్, ఉపాధ్యా యులు సిబ్బందికి సంబంధించిన సర్వీస్ బుక్కులు పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని, సర్వీస్ బుక్కుల నిర్వహణలో సిబ్బంది ఎవరైనా క్రమశిక్షణ రాహిత్యంగా ప్రవర్తించినట్లు నా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిబ్బందికి హెచ్చరించారు. సర్వీస్ బుక్కులు నిర్వహణ విషయంలో ఆ సెక్షన్లకు సంబంధించిన సిబ్బంది చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్, సిబ్బంది రమణమూర్తి, రామకృష్ణారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (నినాదం) :** పోలీస్ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి 20ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ స్వీకరించారు. ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని అన్నారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

## పంట కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు

**ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సమీక్షించిన కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 13(నినాదం):** జిల్లాలో వానాకాలం సాగు జరిగిన ధాన్యం, పత్తి పంట కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ధాన్యం , పత్తి కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతిపాదిత ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఆ కొనుగోలు కేంద్రంలో మౌళిక వసతులు ఉన్నాయా, అప్రోచ్ రోడ్డు ఉందా వంటి అంశాలను పరిశీలించి రిపోర్టు అందించాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని అన్నారు. గన్ని బ్యాగులను కొనుగోలు కేంద్రాల వద్ద కోతలు ప్రారంభమైన తర్వాత అందుబాటులో పెట్టాలని అన్నారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరగాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలని, గతంలో ఇబ్బందులు ఎదురైన సంఘాలను తొలగించాలని అన్నారు.పత్తి కొనుగోలు కూడా సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, జిన్నింగ్ మిల్లుల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా లో ఎక్కడా రైతుల ధర్నా అనే వార్త రావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డి.ఎం. సివిల్ సప్లైస్ శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు వెంకటకృష్ణారావుకు టీజేఎఫ్ ఘన నివాళి



**ఖమ్మం, అక్టోబర్ 13 (నినాదం):** సీనియర్ జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే-టీజేఎఫ్ ఖమ్మం నగర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన వి.వెంకటకృష్ణారావు (50) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించినా, చికిత్స ఫలించలేదు. ఆయన మృతితో జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. వెంకట కృష్ణ మృతి వార్త తెలిసిన వెంటనే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీజేఎఫ్) నాయకులు సోమవారం శ్రీనగర్ కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లి, భౌతికకాయానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవిలు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో వెంకటకృష్ణ ముందుండి పని చేశారని ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉండి అందరి మనసులు గెలుచుకున్నారు. నిబద్ధత కలిగిన జర్నలిస్టు, మంచి మిత్రుని కోల్పోవడం బాధాకరం అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, వనం నాగయ్య, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, 6టీవీ స్టాఫ్ రిపోర్టర్ కె. హరీష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, జర్నలిస్టు నాయకులు వల్లూరి సంతోష్ కాపర్తి నరేందర్, పానకాలరావు, ప్రభాకర్ రెడ్డి, సాయి, మురళి, నరసింహారావు, పి.సి.డబ్ల్యూ. నరేష్, సాక్షి హుస్సేన్, కళ్యాణ్, ఐకాన్ న్యూస్ లక్ష్మణ్, తోట గణేష్, సి.కె.న్యూస్ ఉపేందర్, ఐజెయు నాయకులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, మేడి రమేష్, నరసయ్య, భరత్ తదితరులు ఉన్నారు.

## డీసీసీ, సిటీ కాంగ్రెస్ పదవులు పారదర్శకంగా జరుగుతుంది

**ఎమ్మెల్యే, ఏఐసీసీ పరిశీలకులు రిజ్వాన్ అర్షద్**




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (నినాదం) :** డీసీసీ, సిటి కాంగ్రెస్ పదవులు ఖచ్చితంగా పారదర్శకంగా ఎంపిక జరుగుతుందని దానికోసం ఎఐసీసీ భారీ స్థాయిలో కసరత్తు చేస్తుందని ఎమ్మెల్యే, ఏఐసీసీ పరిశీలకులు రిజ్వాన్ అర్షద్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హొటల్ లో రిజ్వాన్ అర్షద్ మాట్లాడుతూ ఏఐసిసి ఆదేశాల మేరకు సంస్థగత పార్టీ ఎన్నికల పరిశీలకులుగా రావడం జరిగిందన్నారు. కేంద్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి, తెలంగాణలో రెండోసారి అధికారమే లక్ష్యంగా పార్టీని పటిష్టం చేయడం కోసం ఏఐసీసీ కసరత్తు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ను పటిష్టం చేసేందుకు క్షేత్రస్థాయిలో పనిచేయడం ,స్థానిక నేతలు, ముఖ్య కార్యకర్తలు, స్థానికుల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. ఇక్కడ అందరి అభిప్రాయాలు సేకరించి కేంద్ర అధిష్టానానికి అందజేస్తామని తెలిపారు. 5 ఏళ్ల కనీస అనుబంధం కాంగ్రెస్ పార్టీతో ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరితో కలిసి మాట్లాడాను. అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి అభిప్రాయాలు తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ కేవలం రాజకీయ పార్టీ కాదు. సామాజిక బాధ్యత కలిగిన సంస్థ అది అందరు కుటుంబ సభ్యుల మాదిరిగా కలిసి పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఐదేళ్లలో ప్రతి ఒకటి పూర్తి చేస్తామన్నారు. ఇప్పటి వరకు పార్టీ పధవులకు ఈ స్థాయిలో ఎంపిక జరుగలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మంత్రులైనా , కార్యకర్తలైనా పార్టీకి అందరు సమానమేనని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి సుధర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వేంకట్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అరేపల్లి మోహన్, ఎనుగు రవింధర్ రెడ్డి, డిసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఉర్దు ఆకాడమీ చైర్మెన్ తాహేర్ బిన్ హందాన్, రైతు వ్యవసాయ కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మెన్ కేశవేణు, నాయకులు నరాల రత్నాకర్ తదితరులు, డిసీసీ, సీసీసీ అశవాహులు పాల్గోన్నారు.

# గిరిజనుల అర్జీలను.. వెంటనే పరిష్కరించాలి

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**



**భద్రాచలం అక్టోబర్ 13(నినాదం):** వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఐటీడీఏ గిరిజన దర్బార్ కు ఎంతో నమ్మకముతో వివిధ రకాల సంక్షేమ పథకాల కోసం అర్జీలు పెట్టుకునే గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యూనిట్ అధికారులకు ఆదేశించారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు వచ్చిన అర్జీలలో పోడు భూముల పట్టాల ఆన్లైన్ చేయించుట కొరకు, పట్టాలలో పేర్లు మార్పు కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, చేపల సొసైటీ ఏర్పాటు, స్వయం ఉపాధి ద్వారా జీవనా దారం పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట వంటి మరికొన్ని వాటి కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్లో పొందుపరిచి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, ఏడిఎంహెచ్ ఓ సైదులు, ఏఒ రాంబాబు, ఇంచార్జ్ ఎస్.ఓ భాస్కరన్, హార్టికల్చర్ అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ,ఎల్ టి ఆర్ డి టి నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, హెచ్ ఈ ఓ లింగా నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ, సిబ్బంది జోగారావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐ అడ్మిషన్లకు.. దరఖాస్తుల స్వీకరణ

**కృష్ణసాగర్ ఆర్ ఐటిఐ ప్రిన్సిపాల్ ధర్మాచారి**



**భద్రాచలం అక్టోబర్ 13 (నినాదం):** ప్రభుత్వ ఆర్ ఐటిఐ & ఏటిసి భద్రాచలం, బూర్గంపహాడ్ మండలం కృష్ణ సాగర్లో 2025 వాక్ ఇన్ అడ్మిషన్ కొరకు విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల కోరుచున్నట్లు ఆర్ ఐటిఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ సెషన్ కొరకు NCVT ప్యాటర్న్ క్రింద వివిధ ఐటిఐ & ఏటిసి ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్ లలో శిక్షణ పొందటానికి ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ. భద్రాచలం, కృష్ణసాగర్ నందు మొదటి దఫా, రెండవ దఫా, మూడవ దఫా మరియు నాలుగవ దఫాలో మిగిలిన సీట్ల కొరకు వాక్ ఇన్ అడ్మిషన్ ఈనెల13 నుండి 17వ తేదీ మధ్యాహ్నం 1:00 వరకు దరఖాస్తులు కోరబడుచున్నట్లు ఆయన తెలిపారు. https://iti.telangana.gov.in వెబ్ సైట్‌లో నిజ ధృవపత్రాల ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి రోజు హాజరు అయిన అభ్యర్థులు మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సీట్లు కేటాయించబడతాయని ఆయన అన్నారు. ఇంతకుముందు అప్లై చేసుకొని అభ్యర్థులు కొత్తగా ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని. ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేసుకోనవసరం లేదని, ఇట్టి అవకాశమును అర్హులైన అభ్యర్థులు వినియోగించు కోవలని ఆయన కోరారు.

## మేకలు కనబడలేదని.. చిరుత పులులపై విష ప్రయోగం

**మృతిచెందిన రెండు చిరుత పులులు.. ఒకదాని గోర్లు తస్కరణ..**

**ముద్దాయికి మూడేండ్లు జైలు.. రూ.25వేలు జరిమానా..**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్13(నినాదం) :** చనిపోయిన చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ, కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ సోమవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం...చంద్రుగొండ మండలం అబ్బుగూడెం బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నంబర్ 35 (బి-2) ప్రాంతంలో 2016 జూలై 3న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. రమేష్‌బాబు వ్యక్తిగత సమాచారం ఆధారంగా తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి మృతదేహం కనబడింది. దానికి గోర్లు కోసి తీసుకెళ్లినట్లు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు సమీప ప్రాంతంలో వెతికినప్పుడు మరో చిరుత పులి కూడా మృతదేహంగా కనుగొన్నారు. ఈ ఘటనపై రామవరం రేంజ్ ఆఫీసర్ జి. మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ముద్దాయిలు రెండు మేకలు కనబడకపోవడంతో అడవిలో వెతుకుతూ, చిరుత పులులు వాటిని చంపేశాయని భావించి, మోనోక్రోటోఫాస్ అనే విషమందును మేకలపై ప్రయోగించినట్లు తేలింది. ఆ మేకలను తిన్న రెండు చిరుత పులులు చనిపోయాయి. తదుపరి దర్యాప్తులో మొదటి చిరుత పులి యొక్క నాలుగు కాళ్ల గోర్లు మరకల లక్ష్మారెడ్డి వద్ద నుండి రికవరీ చేశారు. ఈ కేసులో అబ్బుగూడెం గ్రామానికి చెందిన భూష సత్యం, పోతిని మంగయ్య, బుస హనుమంతరావు, కర్రీ ఆశయ, మరకల లక్ష్మారెడ్డి, మిడియా లక్ష్మయ్యలపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో మిడియా లక్ష్మయ్య మరణించగా, మిగతా ఐదుగురిపై నేరం రుజువు కాలేదు. అయితే, మరకల లక్ష్మారెడ్డి నేరం చేసినట్లు రుజువడంతో ఆయనకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కేసులో ప్రాసిక్యూషన్ తరఫున నాగలక్ష్మి , విశ్వశాంతి లు వాదనలు వినిపించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పనాలు సహకరించారు.

# నకిలీ మద్యం కేసులో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్

**వైఎస్సార్‌సీపీకి బురద అంటించేందుకు కుట్రలు**

**పథకం ప్రకారం ఏ1 జనార్ధన్ రావుతో వీడియో రిలీజ్ చేయించారు**

**మండిపడ్డ వైఎస్సార్‌సీపీ నేతలు**

**మనోహర్ రెడ్డి, టీజేఆర్ సుధాకర్ బాబు**



**తాడేపల్లి, అక్టోబర్13(నినాదం):** నకిలీ మద్యం కేసులో చంద్రబాబు, లోకేష్‌లకు అత్యంత సన్నిహితులుగా ఉన్న టీడీపీ నేతలు పట్టుబడుతుండటంతో భయపడ్డ కూటమి ప్రభుత్వం మరోసారి తనకు అలవాటైన డైవర్షన్ పాలిటిక్స్‌ను బయటకు తీసిందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ పెద్దల సహకారంతో టీడీపీ నేతలు నకిలీ మద్యం రాకెట్‌ను నడిపిస్తున్న వైనంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుండటంతో ఈ బురదను వైఎస్సార్‌సీపీకి అంటించేందుకు మాస్టర్ ప్లాన్ వేశారని ధ్వజమెత్తారు. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న జనార్ధన్‌రావుతో ఒక వీడియోను తీయించి, దానిలో మాజీ మంత్రి జోగి రమేష్ పేరు చెప్పిండంతో ఈ కుట్ర బయటపడిందని అన్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న జనార్ధన్‌రావు ఎలా వీడియో తీయగలడని, దానిని ఎల్లో మీడియాకు ఎలా చేర్చగలిగాడని వారు ప్రశ్నించారు. ఇంకా వారేమన్నారంటే..

**టీడీపీ పెద్దల కుట్రలు పరాకాష్టకు..**

కుటీర పరిశ్రమలా నకిలీ మద్యం తయారు చేస్తూ, ఆధారాలతో సహా బయటపడినప్పటి నుంచి, దాన్ని ఎలాగైనా వైఎస్సార్‌సీపీకి అంటించేందుకు టీడీపీ పెద్దలు, ఎల్లో మీడియా చేస్తున్న కుట్రలు పరాకాష్టకు చేరాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జనార్ధన్‌రావు వీడియో ఒకటి ఈ సాయంత్రం లీక్ చేశారు. నిజానికి ఆయన ఇప్పుడు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నాడు. అలాంటప్పుడు ఆయన వీడియో ఎలా బయటకు వచ్చింది? అంటే ఇదంతా ఒక కుట్రలో భాగంగా జరుగుతోంది. ఈ కేసుపై నిన్న రాత్రి మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు, దీనిపై 'సిట్' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించగానే, కేసును ఎలా నీరుగార్చబోతున్నారు? వైయస్సార్‌సీపీకి ఎలా అంటగట్టబోతున్నారు? అనేది తేటతెల్లమైంది. పైగా ఈ కేసులో లోతులోకి వెళ్లేసరికి విస్తుపోయే నిజాలు తెలుస్తున్నాయన్న చంద్రబాబు మాట.. ఆయన కుట్రను బయట పెట్టింది. సరిగ్గా 24 గంటలు కూడా గడవక ముందే, కేసులో ప్రధాన నిందితుడైన జనార్ధన్ రావు నోటి నుంచి వైయస్సార్‌సీపీ నేత జోగి రమేష్ పేరు పలికించి, ఆయన్ను ఈ కేసులో ఇరికించే పని మొదలు పెట్టారు. నిజానికి నకిలీ మద్యం తయారు చేస్తున్న, ఈ కేసులో ఉన్న ప్రధాన నిందితులు జనార్ధన్ రావు, జయచంద్రా రెడ్డి, సురేంద్ర నాయుడు తదితరులు.. స్వయంగా చంద్రబాబు, నారా లోకేష్‌తో దిగిన ఫోటోలు ఉన్నాయి. అంటే వారంతా పార్టీ, ప్రభుత్వ పెద్దలకు దగ్గరగా ఉన్నారు. కాబట్టే అంత పెద్ద రాకెట్ నడిపించారు. ఇంకా చెప్పాలంటే.. ముందు నుంచి మా పార్టీ చెబుతున్నట్లు ప్రభుత్వ, పార్టీ పెద్దల కనుసన్నల్లోనే నకిలీ మద్యం దందా కొనసాగుతోంది, ఇది వాస్తవం. ఇదంతా టీడీపీ ప్రభుత్వం వచ్చాక, మొదలైన దందా. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యాన్ని పట్టించడమే జోగి రమేష్ చేసిన నేరమా? ఆఫ్రికా నుంచి దర్జాగా పిక్నిక్ నుంచి తిరిగి వచ్చినట్లు జనార్ధన్‌రావు రావడం.. అంతకు రెండు, మూడు రోజుల ముందు ఒక వీడియో రిలీజ్ చేసి, నకిలీ మద్యం తయారీలో ఎవరి ప్రమేయం లేదని చెప్పడం.. ఇదంతా ఒక వ్యూహం ప్రకారం జరిగింది. ఆఫ్రికా నుంచి దర్జాగా వచ్చిన జనార్ధన్‌రావును గన్నవరం విమానాశ్రయం నుంచే ఎక్సైజ్ అధికారులు ఎక్కడికో తరలించారు. ఏం చెప్పాలో, ఎవరిపై నింద వేయాలో.. అన్నీ ఒక పథకం ప్రకారం ఆయన్ను ప్రిపేర్ చేశారు.

**వైఎస్సార్‌సీపీ ఆందోళనలతో కంగారుపడ్డ చంద్రబాబు**

రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు వైయస్సార్‌సీపీ ఎక్సైజ్ కార్యాలయాల ఎదుట నిరసన, ధర్నా కార్యక్రమం పెట్టుకోవడం, కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేయడంతో భయపడిన, చంద్రబాబు నిన్న రాత్రి హడావిడిగా ప్రెస్‌మీట్ పెట్టి, చాలా విషయాలు మాట్లాడి, ఈ కేసులో వైయస్సార్‌సీపీ నాయకుల ప్రమేయం ఉందని చెప్పకనే చెప్పినట్లు ఆరోపించి, సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రెడ్ హ్యాండెడ్‌గా అన్ని ఆధారాలతో దొరికినా, నకిలీ మద్యం తయారీ ఈ స్థాయిలో జరుగుతున్నా.. అందులో ప్రభుత్వ, పార్టీ పెద్దల ప్రమేయం స్పష్టంగా కనిపిస్తున్నా.. ఇంత నిస్సిగ్గుగా, నిర్లజ్జగా నిందను వైయస్సార్‌సీపీపై వేయడం అత్యంత దారుణం హేయం. అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? భారత రాజ్యాంగ పరిధిలో ఈ రాష్ట్రం లేదా? ఇంత కంటే నిర్లజ్జగా అధికార దుర్వినియోగం ఎక్కడైనా ఉంటుందా? ఇవి దర్యాప్తు సంస్థలా? లేక చందమామ కథలు చెబుతున్నారా? బేతాళ కథలు అల్లడంలో సిద్ధహస్తులయ్యారు. ఏ రాష్ట్రంలోనూ ఇంత దగుల్బాజీ వ్యవస్థ లేదు. చంద్రబాబు మాదిరిగా వ్యవస్థలను ఎవరూ నాశనం చేయడం లేదు. చట్టం, న్యాయం, కోర్టులు అంటే ఏ మాత్రం గౌరవం లేదు. రాష్ట్రంలో సంచలనం కలిగిస్తున్న నకిలీ మద్యం తయారీలో కీలకపాత్ర పోషిస్తున్న టీడీపీ నేతలు జయచంద్రారెడ్డి, జనార్ధన్, సురేంద్రనాయుడు తదితరులపై కేసు నమోదు చేశారు. ఒక పథకం ప్రకారం ముందుగా మాట్లాడుకున్న తరువాత జనార్ధన్ నాయుడిని దక్షిణాఫ్రికా నుంచి ఏపీకి రప్పించారు. ఎంత దర్జాగా ఆయన విదేశాల నుంచి ఏపీకి వచ్చారో కూడా ప్రజలు చూశారు. ఆ తరువాత ఒక కుట్రపూరితంగా ఈ రోజు విడుదల చేసిన ఒక వీడియోతో అధికార తెలుగుదేశం పార్టీ అడ్డంగా బుక్కయ్యింది. జనార్ధన్‌ను ఈ నెల 11వ తేదీన అరెస్ట్ చేశారు. 12వ తేదీన కోర్ట్ కు రిమాండ్‌కు పెట్టారు. ఈ రోజు విడుదల చేసిన వీడియోలో 'నకిలీ మద్యం వ్యవహారంలో మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్‌కు సంబంధం ఉందని, టీడీపీకి ఎలాంటి సంబంధం లేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చంద్రబాబుకు చెడ్డపేరు రావాలని, తంబళ్ళపల్లి నియోజకవర్గం ములకలచెరువులో నకిలీ మద్యం ఫ్యాక్టరీని పెట్టి, ఊరూరా ఆ మద్యాన్ని సరఫరా చేయాలి' అని జోగి రమేష్ చెప్పినట్లుగా ఆ వీడియోలో చూపించారు. మొలకలచెరువులో ఈ వ్యవహారం బయటపడిన తరువాత దాని డిపో ఇబ్రహీంపట్నంలో బయటపడింది.

దీనిని కూడా తమకు అనుకూలంగా చేసుకుని మాజీ మంత్రి జోగి రమేష్ సలహా మేరకే ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం డిపోను ఏర్పాటు చేశారని, మొలకలచెరువు మద్యం తయారీ బయటపడిన వెంటనే, జోగి రమేష్ ఇబ్రహీంపట్నం లోని డిపో గురించిన సమాచారంను ఒక పథకం ప్రకారం లీక్ చేయించారంటూ జనార్ధన్‌తో చెప్పించిన వీడియోను బయటకు విడుదల చేశారు. ఈ వీడియో గురించి పూర్తి వాస్తవాలు బయటపెట్టాలి. సిట్ దర్యాప్తు జరుపుతున్న సమయంలోనే ఎల్లో మీడియా ఈ వీడియోను ఎలా విడుదల చేసిందో చెప్పాలని పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్‌బాబు డిమాండ్ చేశారు.

# నకిలీ మద్యం సూత్రధారి జోగి రమేశ్

**ఆయన కనుసన్నల్లోనే**
**మద్యం తయారీ**

**తంబళ్లపల్లిలో మద్యంతో**
**బాబుపై బురదజల్లే యత్నం**

**తనను ఆస్ట్రేలియాకు పంపి..**
**లీకులిచ్చిన జోగి**

**నిందితుడు జనార్ధన్ రావు**
**సంచలన వీడియో విడుదల**

**విజయవాడ, అక్టోబర్13(నినాదం):** నకిలీ మద్యం కేసులో నిందితుడు జనార్ధన్‌రావు సంచలన విషయాలు బయటపెట్టాడు. వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగిందని పేర్కొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే నిఘా పెరగడంతో తయారీ ఆపేసినట్లు వివరించాడు. ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు. నకిలీ మద్యం తయారీ మొదట ఇబ్రహీంపట్నంలో పెట్టాలనుకున్నాం. జోగి రమేశ్ ఆదేశాలతో తంబళ్లపల్లిలో తయారీ ప్రారంభించాం. తంబళ్లపల్లి అయితే చంద్రబాబుపై బురద జల్లొచ్చని జోగిరమేశ్ చెప్పారని జనార్దన్ రావు తెలిపాడు. ఏపీ నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న అద్దేపల్లి జనార్దన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు . వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలో నకిలీ మద్యం తయారీ చేసినట్టు ఆయన చెప్పారు. అయితే, ఏపీలో ప్రభుత్వం మారగానే నకిలీ మద్యం తయారీ నిలిపివేశామని జనార్దన్ రావు చెప్పుకొచ్చారు. నకిలీ మద్యం తయారీ వెనుక జరిగిన అన్ని విషయాల్నీ జనార్దన్‌రావు ఒక వీడియో రూపంలో వెల్లడించారు. ఇప్పుడు ఈ వీడియో రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జోగి రమేష్ మళ్ళీ నకిలీ మద్యం తయారు చేయమన్నారని జనార్దన్ రావు వెల్లడించారు. 'కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించే కుట్రతో.. మళ్ళీ నకిలీ మద్యం తయారీ మొదలు పెట్టాలని జోగి రమేష్ నాతో చెప్పారు. ఇబ్రహీంపట్నంలో పెట్టాలి అనుకున్నా కానీ, జోగి రమేష్ ఆదేశాలతో.. తంబళ్లపల్లె నియోజకవర్గంలో నకిలీ మద్యం తయారీ మొదలుపెట్టాం. తంబళ్లపల్లె నుంచి ప్రారంభిస్తే ప్రభుత్వంపై బురద జల్లొచ్చని జోగి రమేష్ అన్నారు. రూమ్ అద్దెకు తీసుకొని లిక్కర్ తయారీకి అన్ని యంత్రాలు తీసుకొచ్చాం. ఆర్థిక ఇబ్బందులు నుంచి బయట పడేస్తానని జోగి రమేష్ నాకు హామీ ఇచ్చారు. అంతా రెడీ అయ్యాక నన్ను ఆఫ్రికాలో ఉన్న ఫ్రెండ్ దగ్గరకు పంపారు. జోగి రమేష్ తన మనుషుల ద్వారా లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. తద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్ర చేశాడు.' అని జనార్దన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు. అంతేకాదు, 'టీడీపీ నుంచి సస్పెండ్ చేయడంతో జోగి రమేష్ మరో ప్లాన్ వేశారు. ఇబ్రహీంపట్నంలో కూడా రైడ్ చేయిద్దాం సరుకు తీసుకొచ్చి పెట్టు అని అన్నారు. జోగి రమేష్ చెప్పినట్టే లీక్ ఇచ్చి రైడ్ చేయించారు, సాక్షి మీడియా కూడా ముందే ఉంది. అనుకున్నది జరిగింది.. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది. నువ్వు ఇక్కడకు రావాల్సిన అవసరం లేదని జోగి రమేష్ అన్నారు. అంతా చూసుకుంటా బెయిల్ ఇప్పిస్తానని చెప్పి జోగి రమేష్ హ్యాండ్ ఇచ్చాడు. నా తమ్ముడిని కూడా నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ ఇరికించాడు. జై చంద్రారెడ్డికి నకిలీ మద్యంతో అసలు సంబంధం లేదని జనార్దన్ రావు చెప్పారు.

HINDUJA HOUSING FINANCE

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ కడియాల శ్రీనివాస్ రెడ్డి తండ్రి కె. వెంకట రామి రెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీమతి కడియాల కీర్తి రెడ్డి భర్త కడియాల శ్రీనివాస్ రెడ్డి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం: 3-552, జార్జ్‌పేట్, మార్కండేయ దేవాలయం దగ్గర, అనంతపూర్ టౌన్ & జిల్లా - 515004. **రుణ ఖాతా నెం॥. AP/ANP/ANPR/A000000074.** | 12-05-2025 రూ. 27,58,635/- | 13-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఐటం నెం. 1:** అనంతపూర్ ఆర్‌డి మరియు ఎస్ఆర్‌డి, నారాయణపురం గ్రా॥ మరియు పంచాయతీ ఏరియా ఫీల్డ్స్, అనంతపూర్ జిల్లా, బాబు స్వభావం: ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 212/1, సర్వే నెం. 212/1సి పైకి, హెచ్.ఎస్. 0.010, ఎ. 0.02 1/2, పాత డి.నెం. 3-228ఎ, కొత్త డి.నెం. 17-162, ప్లాట్ నెం. 107 పైకి, అసెస్‌మెంట్ నెం. పాతది-1322, అసెస్‌మెంట్ నెం. కొత్తది-3362 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: అదే ప్లాట్ నెం. 107లోని ఇల్లు, దక్షిణం: రోడ్డు, పడమర: 66 అడుగులు లేదా 20.12 మీటర్లు, ఉత్తరం: దక్షిణం: 16 1/2 అడుగులు లేదా 5.03 మీటర్లు. విస్తీర్ణము: 2 1/2 సెంట్లు లేదా 121 చ॥గ॥ల ఆర్‌సిసి భవనము, 43 2 చ॥అ॥లు. | | |
| 2 | 1. శ్రీ సాకే ఓబుళపతి తండ్రి పోతన్న (రుణగ్రహీత), నివాసం: ఇంటి నెం. 1-1001, ఇటిక్యాలపల్లి, అనంతపూర్ జిల్లా - 515721. 2. శ్రీమతి సాకే సుకన్య భర్త ఓబులపతి (సహ-రుణగ్రహీత), నివాసం: ఇంటి నెం. 1-1001, ఇటిక్యాలపల్లి, చియ్యేడు పోస్ట్, అనంతపూర్ జిల్లా - 515721. **రుణ ఖాతా నెం॥. AP/ANP/ANPR/A000000069.** | 23-06-2025 రూ. 7,78,973/- | 13-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఇటుకలపల్లి గ్రామం మరియు పంచాయతీ, అనంతపురం మండలం మరియు జిల్లా పొలాల్లో అనంతపురం రూరల్ యొక్క ఆర్‌డి అనంతపురం మరియు ఎస్ఆర్‌డి వద్ద బాబు స్వభావం: ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 271/2, ఎ. 3.96 పైకి, ఎ. 3.06 పైకి, ఎ. 1.53 పైకి, ఎ. 0.03 పైకి, హెచ్.ఎస్.: 0.012, ప్లాట్ నెం. 11 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: అన్నగారి చెన్నారెడ్డి ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: అన్నగారి చెన్నారెడ్డి ఇల్లు, పడమర: ఖాళీ భూమి కొలతలు: తూర్పు-పడమర: 40.5 అడుగులు లేదా 12.34 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 32 అడుగులు లేదా 9.75 మీటర్లు, విస్తీర్ణము: 3 సెంట్లు లేదా 145.2 చ॥గ॥లు. | | |
| 3 | 1. శ్రీ ముచ్చర్ల మధు తండ్రి ఎం. వేణుగోపాల్ (రుణగ్రహీత), 2. శ్రీమతి ముచ్చర్ల వెంకట లక్ష్మి భర్త వేణుగోపాల్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం: 4-311, ముద్దలాపురం, కుడైర్, అనంతపూర్ జిల్లా - 515711. **రుణ ఖాతా నెం॥. AP/ANP/ANPR/A000000039.** | 12-05-2025 రూ. 5,69,699/- | 13-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఐటం నెం. 1: ఆర్‌డి అనంతపూర్, ఎస్ఆర్‌డి అనంతపూర్ రూరల్, ఇప్పేరు గ్రా॥ మరియు పంచాయతీ ఏరియా ఫీల్డ్స్, అనంతపూర్ జిల్లా వద్ద బాబు స్వభావం: ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 210, ఎ. 4.07 పైకి, ఎ. 0.10, హెచ్ఎస్: 0.040, ప్లాట్ నెం. 30, 37 పైకి, ఎ. 0.05, హెచ్.ఎస్.: 0.020, ప్లాట్ నెం. 30 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 37, పడమర: అదే సర్వే నెం.లోని రాస్తా, ఉత్తరం: ప్లాట్ నెం. 31, దక్షిణం: ప్లాట్ నెం. 39, విస్తీర్ణము: 5 సెంట్లు లేదా 242 చ॥గ॥లు. ఐటం నెం. 2: ఆర్‌డి అనంతపూర్, ఎస్ఆర్‌డి అనంతపూర్ రూరల్, ఇప్పేరు గ్రా॥ మరియు పంచాయతీ ఏరియా ఫీల్డ్స్, అనంతపూర్ జిల్లా వద్ద బాబు స్వభావం: ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 210, ఎ. 4.07 పైకి, ఎ. 0.10, హెచ్ఎస్: 0.040, ప్లాట్ నెం. 30, 37 పైకి, ఎ. 0.05, హెచ్.ఎస్.: 0.020, ప్లాట్ నెం. 30 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాస్తా, పడమర: ప్లాట్ నెం. 30, ఉత్తరం: ప్లాట్ నెం. 36, దక్షిణం: ప్లాట్ నెం. 38, విస్తీర్ణము: 5 సెంట్లు లేదా 242 చ॥గ॥లు. మొత్తం ఐటం నెం. 1 & 2 ల కొలతలు ఎ. 0.10 సెంట్లు లేదా 484 చ॥గ॥ల స్థలంతో పాటు ఆర్‌సిసి డాబా ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ హరిజన సురేంద్ర తండ్రి హెచ్. నాగన్న (రుణగ్రహీత), 2. శ్రీమతి హరిజన కవిత భర్త హెచ్. సురేంద్ర (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-163, గోరిడింద్ల, అనంతపూర్ జిల్లా - 515751. **రుణ ఖాతా నెం॥. AP/ANP/ANPR/A000000134 & AP/ANP/ANPR/A000000295.** | 23-06-2025 రూ. 13,91,840/- | 11-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆర్‌డి అనంతపూర్ జిల్లా మరియు ఎస్ఆర్‌డి అనంతపూర్ రూరల్, గోరిదింద్ల గ్రామపొలం మరియు పంచాయతీ ఫీల్డ్స్‌లోని అనంతపూర్ జిల్లా వద్ద బాబు వివరం: సర్కార్‌ఖుష్కి, సర్వే నెం. 289 పైకి, ఎ. 0.02.97, హెచ్.ఎస్ 0.012 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: హెచ్. నాగమ్మ స్థలం, దక్షిణం: రాస్తా, తూర్పు: రాస్తా, పడమర: హెచ్. మారుతి ఇల్లు, తూర్పు-పడమర: 48 అడుగులు లేదా 14.63 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 34 అడుగులు లేదా 10.36 మీటర్లు. | | |
| 5 | 1. శ్రీ ఒంటెల నూర్ బాషా తండ్రి ఓ. సర్దార్ (రుణగ్రహీత), 2. శ్రీమతి ఒంటెల హసీన భర్త ఓ. నూర్ బాషా (సహ-రుణగ్రహీత), 3. శ్రీమతి ఒంటెల ఫాతిమా భర్త ఓ. సర్దార్, (సహ-రుణగ్రహీత), అందరి నివాసం: ఇంటి నెం. 2-140, ముత్తాల (గ్రా॥), ఆత్మకూర్ (మం॥), అనంతపూర్ జిల్లా - 515751. **రుణ ఖాతా నెం॥. AP/ANP/ANPR/A000000111.** | 21-06-2025 రూ. 9,38,864/- | 11-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆర్‌డి అనంతపూర్ జిల్లా మరియు ఎస్ఆర్‌డి అనంతపూర్ రూరల్, గోరిదింద్ల గ్రామపొలం మరియు ముత్తాల పంచాయతీ ఫీల్డ్స్‌లోని అత్మకూర్ మం॥, అనంతపూర్ జిల్లా వద్ద బాబు వివరం: ప్రభుత్వ మెట్ట సర్వే నెం. 150/1 పైకి, ఎ. 6.15, హెచ్.ఎస్: 0.10 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25 లింకుల వెడల్పు రోడ్డు, దక్షిణం: రోడ్డు, తూర్పు: బోయ సుమలత ఖాళీ స్థలం, పడమర: అదే సర్వే నంబరులోని చాకలి రామంజనేయులు ఖాళీ స్థలం, తూర్పు-పడమర: ఉత్తరం వైపు 86.95 లింకులు లేదా 57.39 అడుగులు లేదా 17.40 మీటర్లు, తూర్పు-పడమర: దక్షిణం వైపు 86.95 లింకులు లేదా 57.39 అడుగులు లేదా 17.40 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: తూర్పు వైపు 115 లింకులు లేదా 75.9 అడుగులు లేదా 23.02 మీటరు, ఉత్తరం-దక్షిణం: పడమర వైపు 115 లింకులు లేదా 75.9 అడుగులు లేదా 23.02 మీటర్లు, విస్తీర్ణము: 484 చ॥గ॥లు. | | |
| 6 | 1. శ్రీ బిల్ల మధు తండ్రి బి. మాలోబన్న (రుణగ్రహీత), 2. శ్రీమతి మాల మమత భర్త బి. మధు (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-250, వై. కొత్తపల్లి, ఆత్మకూర్, అనంతపూర్ జిల్లా - 515751. **రుణ ఖాతా నెం॥. AP/ANP/ANPR/A000000232.** | 20-06-2025 రూ. 5,12,518/- | 11-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** అనంతపూర్ జిల్లా, అనంతపూర్ రూరల్ ఎస్ఆర్ఓ మరియు అనంతపూర్ రూరల్ ఎస్‌డిఓ, ఆత్మకూర్ మం॥, పి. యాలేరు గ్రా॥ మరియు జిపిలోని సర్వే నెం. 166/2లో 90.66 చ॥గ॥ల విస్తీర్ణము గల ఇంటి నెం. 2-250 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మాల రాయుడు ఇల్లు, తూర్పు: వెంకట స్వామి ఇల్లు, పడమర: నరసమ్మ ఇల్లు. | | |
| 7 | 1. శ్రీ కె. రామ మోహన్ తండ్రి కె. కులాయప్ప (రుణగ్రహీత), 2. శ్రీమతి కె. బాల నాగమ్మ భర్త కె. రామ మోహన్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-203, దుగ్గుమరి, నార్పాల (మం॥), అనంతపూర్ జిల్లా - 515425. **రుణ ఖాతా నెం॥. AP/ANP/ANPR/A000000120.** | 20-06-2025 రూ. 9,72,795/- | 11-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** అనంతపూర్ జిల్లా, ఆర్‌డి అనంతపూర్ జిల్లా మరియు సింగనమల ఎస్ఆర్‌డి, నార్పాల మం॥, దుగ్గుమర్రి గ్రామపొలం ఫీల్డ్స్ వద్ద బాబు వివరం: సర్కారుఖుష్కి, సర్వే నెం. 234.2, ఎ. 0.06 పైకి, ఎ. 0.05, హెచ్.ఎస్: 0.020, డి.నెం. 1-158, అసెస్‌మెంట్ నెం. 136 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రాస్తా, తూర్పు: భాస్కర్ రెడ్డి ఖాళీ స్థలం, పడమర: నారాయణ రెడ్డి భూమి, తూర్పు-పడమర: 29.6 అడుగులు లేదా 9.02 మీటర్లు, ఉత్తరం - దక్షిణం: 73.6 అడుగులు లేదా 22.43 మీటర్లు. | | |
| 8 | 1. శ్రీ బండారు నారాయణస్వామి తండ్రి బి. చిన్న కొండన్న (రుణగ్రహీత), 2. శ్రీమతి బండారు విజయలక్ష్మి భర్త బి. నారాయణస్వామి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 5, సిద్దరామాపురం, బుక్కరాయ సముద్రం, అనంతపూర్ జిల్లా - 515701. **రుణ ఖాతా నెం॥. AP/ANP/ANPR/A000000323.** | 17-06-2025 రూ. 7,69,168/- | 11-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** అనంతపూర్ జిల్లా ఎస్ఆర్ఓ, బుక్కరాయ సముద్రం మం॥, సిద్ద రామాపురం, సర్వే నెం. 139-2ఎ, 525 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం యావదాస్తి. 126 చ॥గ॥ల స్థలం సరిహద్దులు: ఉత్తరం: చిన్న కొండయ్య గారి ఇల్లు మరియు ఖాళీ భూమి, దక్షిణం: రోడ్డు, తూర్పు: సావిత్రి ఇల్లు, పడమర: కొండయ్య ఇల్లు. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 14.10.2025, (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# లిక్కర్ మాఫియా డాన్ జగన్

**మాఫియాను అరికట్టే యత్నంలో ప్రభుత్వం**

**మంత్రి నిమ్మల రామానాయుడు**



**కర్నూలు, అక్టోబర్13(నినాదం):** ఏపీలో లిక్కర్ మాఫియాను పెంచి పోషించింది జగనే అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాఫియాను అరికట్టే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు సీఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. కర్నూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సక్సెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేశామన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోదీ పర్యటన కోసం రాయలసీమ ప్రజలు ఎదురు చూస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జీఎస్టీలో మార్పులు చేయడం వల్ల పేద మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 20 నుంచి 40 వేలు ఆదా అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం మీద దాదాపుగా 8 వేల కోట్ల రూపాయల వరకు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. దేశ చరిత్రలో ఎప్పుడు ధరలు పెరగడం చూశాం. జీఎస్టీ సంస్కరణ వల్ల ధరలు తగ్గడం కూటమి ప్రభుత్వంలోనే చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీలో మార్పుల వల్ల మందులు, దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాల ధరలు భారీగా తగ్గాయని ఆయన స్పష్టం చేశారు. రాయలసీమకు హంద్రీనీవా ప్రాజెక్టు గుండెకాయ అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రాజెక్టును గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అతి తక్కువ సమయంలో హంద్రీనీవా ప్రాజెక్ట్ కాలువను విస్తరణ పనులు చేపట్టి, చివరి ఆయకట్టుకు నీరు అందించిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మంత్రి నిమ్మల కొనియాడారు. వైసీపీ అబద్దాలను నమ్ముకొని మనుగడ సాగిస్తోందని ఆరోపించారు. నాసిరకం మద్యానికి ఆద్యుడు మాజీ సీఎం జగనే అని విమర్శించారు. మొలకలచెరువులో నకిలీ మద్యం స్కామ్ బయట పెట్టిందే కూటమి ప్రభుత్వమని గుర్తు చేశారు. ఇందులో సొంత పార్టీ నాయకుల ప్రమేయం ఉందని వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఇది తమ చిత్తశుద్ధి అని ధీమా వ్యక్తం చేశారు. సిట్ విచారణలో అన్ని విషయాలు త్వరలోనే బయటపడతాయని ఆయన అన్నారు.

# టిడిపిలో చేరిన ఎమ్మిగనూరు వైసిపి మండల నేతలు

**కండువా కప్పి ఆహ్వానించిన**

**ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి**

**కర్నూలు, అక్టోబర్13(నినాదం):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. గోనెగొండ్ల మండలం వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అధికార కూటమి పథకాలకు ఆకర్షతులై తన అనుచరులతో కలిసి టీడీపీ పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు 200 మంది కార్యకర్తలు వైసీపీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు మిగిలిన వారందరికీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాధారణ ఎన్నికల్లో కేవలం 11 సీట్లతో ఘోర పరాజయం పాలైన వైసీపీకి.. ఆ తరువాత నేతల రాజీనామాలతో జగన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పరిస్థితి. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు వైసీపీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారు. జగన్‌కు అత్యంత సన్నిహితులు కూడా పార్టీకి గుడ్ బై చెప్పేయడంతో పార్టీ భవిష్యత్ ఏంటనే ప్రశ్నలు మొదలువుతున్నాయి. జగన్‌కు అత్యంత దగ్గరి బంధువైన బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మోపిదేవి వెంకటరమణ, ఎంపీలు బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్య వీరంతా వైసీపీకి రాజీనామా చేసి వివిధ పార్టీల్లో చేరిపోయారు. అంతేకాకుండా వైఎస్ కుటుంబంతో అత్యంత నమ్మకస్తుడుగా ఉన్న విజయసాయి రెడ్డి కూడా వైసీపీకి రాజీనామా చేయడం ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బే అని చెప్పుకోవాలి.

**వెంకటేశ్ నాయుడి ఫోన్ గుట్టు తెరిచేందుకు**

# ఏసీబీ కోర్టు అనుమతి

**విజయవాడ, అక్టోబర్13(నినాదం):** మద్యం ముడుపుల కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేశ్‌నాయుడి ఫోన్ తెరిచేందుకు ఏసీబీ కోర్టు పోలీసులకు అనుమతిచ్చింది. ఫోన్ తెరిచేందుకు అనుమతించాలని కేసు విచారణ చేస్తున్న సిట్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన విజయవాడ ఏసీబీ కోర్టు ఫోన్ తెరిచేందుకు అనుమతిచ్చింది. ప్రస్తుతం విజయవాడ జైలులో వెంకటేశ్‌నాయుడు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి వెంకటేశ్‌నాయుడు ప్రధాన అనుచరుడు. ఎఫ్ఎస్ఎల్‌లో మంగళవారం వెంకటేశ్‌నాయుడి ఫోన్ తెరవనున్నారు. దీంటలో అనేక వివరాలు, కాంటాక్ట్స్ బయటకు వచ్చే అవకాశం ఉంది.

**ఐపిఎస్ సంజయ్‌కు..**

# మరోమారు నిరాశ

**బెయిల్ ఇచ్చేందుకు ఏసీబీ కోర్టు నిరాకరణ**

**విజయవాడ, అక్టోబర్13(నినాదం):** ఐపీఎస్ సంజయ్ కుమార్‌కు ఏసీబీ కోర్టులో నిరాశ ఎదురైంది. ఆయన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో గతంలో సంజయ్‌పై కేసు నమోదైంది. సంజయ్ అగ్నిమాపకశాఖ డీజీ, సీఐడీ ఏడీజీగా పనిచేసినప్పుడు రూ. 1.5 కోట్ల మేర ప్రభుత్వ నిధులు దుర్వినియోగమయ్యాయని విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.



**ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో..**

# చిరుత సంచారం



**తిరుపతి, అక్టోబర్13(నినాదం):** నగరంలో ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. రాత్రి హాస్టల్ వద్ద విద్యార్థులకు చిరుత కన్పించడంతో సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. చిరుతను చూసిన విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ మేరకు సమాచారం అందుకున్న అధికారులు యూనివర్సిటీకి చేరుకుని చిరుత ఆనవాలను గుర్తించారు. తాజాగా ఇటీవల ఎస్వీయూ ఏడీ బిల్డింగ్ వెనుక అటవీ శాఖ అధికారులు చిరుతను బంధించిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత మళ్లీ యూనివర్సిటీల్లో చిరుత సంచారంపై ఒక్కసారిగా ఆందోళన చెలరేగింది. ఒకటి కంటే ఎక్కువ సంఖ్యలో వర్సిటీల పరిసరాల్లో చిరుతలు తిరుగుతున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వాటిని బంధించేందుకు 5 బోన్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అటవీశాఖ తెలిపారు. చిరుత సంచారం నేపథ్యంలో విద్యార్థులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## నోటీసులకు సమాధానం ఇచ్చిన పేర్నినాని

**పోలీసుల చర్యతో దిగివచ్చిన వైకాపా నేత**



**మచిలీపట్నం, అక్టోబర్13(నినాదం):** మచిలీపట్నం పోలీసులు యాక్షన్ చేపట్టడంతో మాజీ మంత్రి పేర్ని నాని దిగొచ్చారు. ఈ క్రమంలో పేర్ని నానితో సహ మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కి క్యూ కట్టారు వైసీపీ నేతలు . ఇటీవల మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వద్ద అనుమతులు లేకుండా ధర్నా చేశారు వైసీపీ నేతలు. ఈ క్రమంలో పోలీసుల అనుమతి లేకుండా ఆందోళన చేయడంతో 400 మంది వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. సుమారు 100 మందికి 41ఏ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సమాధానం ఇవ్వకుండా మొన్నటి వరకు పోలీసులతో దోబూచులాడారు ఆ పార్టీ నేతలు. రెండు రోజుల క్రితం వైసీపీ నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్న అరెస్ట్‌తో వైసీపీ నేతలు అలర్ట్ అయ్యారు. పేర్ని నానితో సహా పోలీస్ స్టేషన్‌కి వచ్చి నోటీసులకు సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు.

## కృష్ణా జిల్లా నా అడ్డా..
# ఇక్కడే ఉంటా..

**మాజీ మంత్రి జోగి రమేష్**

**విజయవాడ, అక్టోబర్13(నినాదం):** టీడీపీ నేతల చుట్టూ తిరుగుతున్న నకిలీ మద్యం కేసులో తన పేరును ఆ కేసులో నిందితుడితో చెప్పించడంపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ మండిపడ్డారు. కస్టడీలో ఉన్న జనార్ధన్‌రావుతో తన పేరును చెప్పిస్తారా? అంటూ ప్రశ్నించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకు చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం విజయవాడ నుంచి ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన జోగి రమేష్.. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన భార్యా బిడ్డల సాక్షిగా ఏ తప్పు చేయలేదని, నకిలీ మద్యం కేసుతో అసలు తనకు సంబంధమే లేదని స్పష్టం చేశారు. ఈ కథ మొత్తం చంద్రబాబుదేనని, సిట్ చీఫ్‌కు కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ అంతా కూడా చంద్రబాబే అందిస్తున్నారని మండిపడ్డారు. 'జనార్ధన్ పిల్లల్ని వేధించి నాపై తప్పుడు కేసులు పెట్టించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తే తప్పుడు కేసుల్లో ఇరికించారు. లైడిటెక్టర్ పరీక్షలకు నేను రెడీ.. చంద్రబాబు మరి నువ్వు?. నకిలీ లిక్కర్ స్కాం కేసులో నా ప్రమేయం లేదు. నాకు సంబంధం ఉందని నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధమే. నా భార్య,పిల్లలతో తిరుమలకు వస్తా. చంద్రబాబు కూడా కుటుంబంతో తిరుమలకు రావాలి. అక్కడ నేను తప్పు చేశానని నువ్వు చెబితే నేను ఏ శిక్షకైనా సిద్ధమే. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా జనార్ధన్‌తో నా పేరు చెప్పించారు. రిమాండ్ రిపోర్టులో నా పేరు లేదు. కృష్ణాజిల్లా నా అడ్డా. నేను ఇక్కడే ఉంటా. నాపై చేస్తున్న ఆరోపణల్ని మీ ఇంట్లో వాళ్లు కూడా నమ్మరు' అని జోగి రమేష్ స్పష్టం చేశారు.

## ఆస్తి రాయించుకుని పట్టించుకోని కుమార్తె..

**కలెక్టర్‌కు**

**తల్లిదండ్రుల ఫిర్యాదు**



**అమలాపురం, అక్టోబర్13(నినాదం):** వృద్ధ దంపతులకు పెంపుడు కుమార్తె బిగ్ షాక్ ఇచ్చింది. రెండెకరాలకు పైబడి స్థిరాస్థిని తన పేరున రాయించుకుని మోహం చాటేసింది.. ఇప్పుడు ఉన్న ఇంటిని సైతం తనపేరుపై రాసివ్వాలని పట్టుబట్టింది.. దీంతో తమ కుమార్తెకు రాసిచ్చిన భూమిని వెనక్కి ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను వృద్ధదంపతులు ఆశ్రయించారు. అల్లవరం మండలం మొగళ్లమూరుకు చెందిన వాసర్ల వెంకటనర్సయ్య, లక్ష్మి దంపతులు అండమాన్‌లో టైలరింగ్ పనిచేసుకుంటూ రెండు ఎకరాల 18 సెంట్లు కూడబెట్టారు. పిల్లలు లేని లోటు పూడ్చుకునేందుకు బంధువుల ఇంట్లోని ఆడపిల్లను పెంచి పెద్దచేశారు. ఆమెకు అన్ని లాంఛనాలతో వివాహం కూడా జరిపించారు. ఈక్రమంలోనే తండ్రి వెంకటనర్సయ్య పేరు మీద ఉన్న 2.18 ఎకరాల భూమిని తన పేరున రాసివ్వాలని పెంచిన కుమార్తె వాసంశెట్టి జ్యోతి అడగడంతో ప్రేమతో ఆమె పేరుమీద రాసిచ్చారు. ఆ తరువాత తల్లిదండ్రులు ఉంటున్న ఇంటిని కూడా తన పేరుమీద రాసివ్వాలని కోరినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా అండమాన్‌లో లీజు ప్రాతిపదికన తమ పేరు మీద ఉన్న షాపులను కుమార్తె జ్యోతి, ఆమె భర్త వీరవెంకట సత్యనారాయణ స్వాధీనం చేసుకుని దాని ద్వారా వచ్చే అద్దెలను కూడా వారే తీసుకుంటున్నారని, దీంతో తాము బతికేందుకు చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి తెలత్తిందని వెంకట నర్సయ్య, లక్ష్మి దంపతులు వాపోయారు. తమ కుమార్తె చాలా కాలంగా తమను చూడడం లేదని, వృద్ధాప్యంలో అనారోగ్యం పాలైనా ఆస్తులు రాయించుకునేందుకు చూస్తుంది కానీ కనీసం పట్టించుకోవడం లేదని కన్నీరు మున్నీరయ్యారు. తమ ఖాతాల్లో ఉన్న డబ్బులు సైతం తమకు తెలియకుండా కాజేశారని, ప్రస్తుతం బతకడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు తెలిపారు. తమ వృద్ధాప్యంలో చూస్తుందన్ననమ్మకంతో ఉన్న ఆస్తినీ అంతటినీ పెంచిన కుమార్తె వాసంశెట్టి జ్యోతి పేరున రాసిచ్చామని ఇప్పుడు తమను పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈనేపథ్యంలోనే తమ కుమార్తె పేరు మీద రాసిన దాన సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్‌ను రద్దుచేసి తమ పేరున తిరిగిరాయించాలని వారు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌లో ఫిర్యాదుచేశారు.

## ప్రైవేట్ రంగానికి
# దోచిపెట్టడమెందుకు ?

సంపాదకీయం

ఆరోగ్యశ్రీ పేరుతో వేలకోట్లు తగులబెడుతున్న ప్రభుత్వాలు, ప్రజా వైద్యరంగాన్ని పటిష్టం చేసే ఆలోచనలు చేయడం లేదు. వైఎస్ హయంలో ఉమ్మడి ఎపిలో మొదలైన ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు బాగుపడుతున్నాయి. ఈ పథకం కింద పెట్టే ఖర్చుతో జిల్లాకో పది ఆస్పత్రులను నిర్మించవచ్చు. కానీ ప్రైవేట్ మాఫియా గుప్పిట్లో ఉన్న ప్రభుత్వాలు ఈ పథకం కోసం తగలేస్తున్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇలాంటిదే. ఈ రెండు పథకాలు రాష్ట్రాల ఖజానాను కొల్లగొడుతున్నాయి. ఇకపోతే ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ కింద వైద్యాన్ని సెకండ్ గ్రేడ్ సిటిజన్ల కింద అందిస్తున్నారు. ఆస్పత్రులకు వెళ్లిన పేషెంట్లకు గౌరవప్రదమైన వైద్యం అందడం లేదు. ఈ పథకం కింద వచ్చే వారికి బిల్లుల్లో మదింపు చేసి ఎక్కువ చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే వీరిని నాసిరకం మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. ప్రత్యేక వార్డులు, ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. దీనిపై ఎవ్వరు కూడా అడగడం లేదు. డబ్బులు తీసుకోవడంలో ఏ మాత్రం తగ్గని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు, వైద్య చికిత్సలో మాత్రం డబ్బులున్న వారికి ఓ రకంగా, ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్‌లను మరోరకంగా ట్రీట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రాల్లో వైద్యరంగాన్ని బలోపేతం చేయాల్సింది. జనాభాకు తగ్గట్లుగా ఆస్పత్రులను నిర్మించి, ఆరోగ్యశ్రీ భారాన్ని తగ్గించాల్సిన అసవరం ఉంది. ఈ డబ్బులతో వందలాది ఆస్పత్రుల నిర్మాణం చేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి చేయాలి. ప్రైవేట్‌ను మంచి ఆస్పత్రులను అభివృద్ధి చేయాలి. ఎపిలో పిపిపి కింద ఆస్పత్రుల నిర్మాణం చేపట్టడం మంచి పరిణామం. వైద్య కళాశాలలను, ఆస్పత్రులను ఇదే తరహా అభివృద్ధి చేయాల్సిందే. దీనిపై నిజాలు తెలియకుండా విపక్ష వైసిపి నేతలు, దాని అధినేత జగన్ చేస్తున్న విమర్శల్లో అర్థం లేదు.ప్రభుత్వపరంగా వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతులు తేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం పేరిట ప్రైవేటుపరం చేస్తోందని వైసీపీ కొన్ని రోజులుగా విమర్శలు చేస్తోంది. పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని విమర్శలు కురిపిస్తోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు కావలసిన వైద్య కళాశాలలను ప్రభుత్వ, ప్రైవేటు మోడల్‌లో నిర్మించాలన్న నిర్ణయం తీసుకునే ముందు అందుకు గల కారణాలను వివరించి ఉంటే ఈ పంచాయితీ వచ్చేది కాదు. నిజానికి వైద్య కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేలాదిమంది విద్యార్థులు కోట్లాది రూపాయలను విదేశాలకు తగలేస్తున్నారు. అలా కాకుండా ఇక్కడే నాణ్యమైన వైద్యవిద్యను అందించగలిగితే డబ్బు వృధాకాదు. అంతేకాకుండా వాటికి అనుబంధంగా ఆస్పత్రులను బలోపేతం చేయాల్సి ఉంది. ఫ్యాకల్టీని, వైద్యులను కూడా సిద్దం చేసుకోవాలి. ఈ రకమైన ప్రయత్నాలు కూడా ప్రత్యామ్నాయంగా సాగాలి. వైద్య విద్యను బోధించే సిబ్బందిని సమకూర్చుకోకుండా కళాశాలలను ఏర్పాటు చేయడం సమర్థనీయం కూడా కాదు. సంక్షేమం పేరిట దుబారా ఖర్చు చేస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విద్యా,వైద్యరంగాలను బలోపేతం చేసేందుకు అధిక నిధులను వెచ్చించాలి.. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేటు రంగం వైపే ఆకర్షితులవుతున్నారు. దీనిని కూడా ప్రభుత్వాలు అధ్యయనం చేయాలి. ప్రైవేటు రంగంలోని ఆస్పత్రుల్లో వైద్యంపైనే ప్రజలు మక్కువ పడుతున్నారు. గాంధ్ర, ఉస్మానియా, వరంగల్ ఎంజిఎం లాంటి ఆస్పత్రలకు వెళ్లాలనుకోవడం లేదు. గుంటూరు, విజయవాడ, తిరుపతిల్లో కూడా ఇలాంటి దుస్థితి ఉంది. ఈ ఆస్పత్రులను ముందుగా బలోపేతం చేయాలి. ప్రవైట్ ఆస్పత్రలుకు పోటీగా అన్నిరకాల వైద్యసేవలు, వైద్య సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రైవేట్ గుత్తాధిపత్యానికి తావు లేకుండా చేయగలిగితే పోటీతత్వం వల్ల ప్రజలకు మేలే జరుగుతుంది. విద్యా రంగంలో కూడా పోటీతత్వం పెరిగింది. తమ పిల్లలను పేరొందిన ప్రైవేటు విద్యా సంస్థల్లో చేర్చడానికే ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బడుగు బలహీన వర్గాల పిల్లలకే పరిమితం అవుతున్నాయి. నిజానికి ప్రైవేటు రంగంలోని పాఠశాలల్లో ఇరుకు గదుల్లో చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విశాలమైన క్రీడా మైదానాలు కూడా ఉన్నా ఆసక్తి కనిపించడం లేదు. అధిక జీతాలతో ఉపాధ్యాయులను నియమిస్తున్నా..కూడా ఫలితం కానరావడం లేదు. ఈ క్రమంలో ప్రైవేట్‌లో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం న్యాయనం కాదు. దీనిపై ప్రభుత్వాలు ఆలోచనలు చేయాలి. విద్య, వైద్య రంగాలపై వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటోంది. అంటే సక్రమంగా నిధుల వెచ్చింపు జరగడం లేదని గుర్తించాలి. అరకొర సౌకర్యాలే ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మెరుగైన విద్య, వైద్యం ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వాలు తమ ప్రాధాన్యం పెంచాలి. విద్య, వైద్య రంగాలలో కూడా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు రంగంతో పోటీ పడేలా చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పోతోందనడానికి ప్రైవేట్ పోటీ పెరగడమే. ప్రభుత్వ రంగంలో ఆస్పత్రులను తీర్చిదిద్దితే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అవసరం ఉండదు. ప్రభుత్వ విద్యా,వైద్యరంగంలో జవాబుదారీతనం కూడా తీసుకుని రావాలి. వీటిపై అజమాయిషీ కూడా పెంచాలి. అరకొర సౌకర్యాలు ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు కూడా బాగానే నడుస్తున్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం సిబ్బందిలో జవాబుదారీతనం లేకపోవడమే. ఆస్పత్రులైనా, కళాశాలలైనా నిపుణులైన ఫ్యాకల్టీ ఉన్నప్పుడే వాటిపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. పేరొందిన డాక్టర్లతోనే వైద్యం చేయించుకోవాలని ఎవరైనా కోరుకుంటారు. అలానే సరైన ఫ్యాకల్టీ ఉన్న వైద్య కళాశాలల్లో చేరడానికే విద్యార్థులు ఆసక్తి చూపుతారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన ఫీజుల చెల్లింపు పథకం ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా ఏర్పడ్డాయి. ఫలితంగా రెండు రకాలుగా నష్టం జరిగింది. ఇంజనీరింగ్ విద్య నాణ్యత దెబ్బతింది. ఆయా కళాశాలలు మూతపడ్డాయి. నాణ్యతలేని ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వేల, లక్షల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు నిరుద్యోగులుగా మన కళ్ల ముందే కనిపిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యతో పోలిస్తే వైద్య విద్యలో ఫ్యాకల్టీ ప్రాధాన్యం అధికంగా ఉంటుంది. ఇదే విషయాన్ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. దీనిని సాకారం చేయాల్సి ఉంది. తెలుగునాట ఇద్దరు సిఎంలు కూడా ఈ రెండు రంగాలను పట్టాలకెక్కించాల్సిందే. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్‌లతో పనిలేకుండా చేయగలగాలి. అప్పుడే రాష్ట్రాలు పురోగమిస్తాయి.

# ప్రపంచంలోనే అద్భుత నగరిగా అమరావతి

**భవిష్యత్ తరాలకు ఆదర్శంగా రాజధాని**

**రాజధాని రైతుల త్యాగాన్ని మరువలేం**

**వారు పడ్డ కాష్టాలన్నీ గర్తున్నాయి**

**వారి సమస్యలను పరిస్కరించే బాధ్యత మాదే**

**సిఆర్‌డిఎ కార్యాలయ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు**




**అమరావతి,అక్టోబర్13(నినాదం):** దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యద్భుత నరగంగా అమరా వతి రాజధాని నిర్మాణం కాబోతున్నదని సిఎం చంద్రబాబు అన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉంటుందో కానీ, మన రాజధాని అమరావతి అంతకు మించి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇది కేవలం రాజధాని మాత్రమే కాదని, మనభవిష్యత్ ఆశలకు తార్కాణంగా ఉంటుందన్నారు. అలాగే రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని సీఎం చంద్రబాబు అన్నారు. భూములు ఇచ్చిన రైతుల అవస్థలు చూశానని.. రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలిం గ్ కింద భూమిలిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు వస్తాయి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేని పరిస్థి తిలో విభజన జరిగింది. రాజధాని ఎక్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉప యోగపడేలా.. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం. అప్పటికే ప్రూఫ్ ఆఫ్ కాన్సె ప్ట్ తయారు చేశాం. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛం దంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్ర లో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది ఒక్క అమరావతిలోనే. గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5 వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగు పడ్డారని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఇక్కడి రైతులు కూడా బాగుపడతారని హామీ ఇస్తున్నానని అన్నారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురికి చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు. నేతలు సైతం తరచూ రైతులతో సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారని.. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారని అన్నారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టిందని విమర్శించారు.రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నామని... గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూమి కావాలని.. ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారని అన్నారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించామని.. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు తనకు దారి చూపారని సీఎం వెల్లడించారు. రైతులు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని.. రాజధాని వేశ్యల ప్రాంతమని మాట్లాడారని.. ఎడారి, స్మశానం అన్నారని మండిపడ్డారు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదన్నారు. 30, 40 లక్షల ఎకరాలు సాగు చేసే నది కృష్ణా నది ఇక్కడ పారుతోందని, ప్రపంచంలో ఎక్కడా లేని సిటీ అమరావతి అని తెలిపారు. ఇక్కడ గ్రీనరీ అద్భుతంగా వస్తుందని.. ఇక్కడ బ్లూ , గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పుకు మీరు, నేను, రాష్ట్ర ప్రజలు ఎంత అనుభవించారో చూశారు. ఇకపై ఎన్‌డీఏ ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. అమరావతి కన్నా విశాఖ ముందుకు వెళుతోంది. అమరావతికి శంకుస్థాపన సమయంలో పవిత్ర ప్రాంతాల నుంచి మట్టి నీరు తెచ్చారు. పార్లమెంట్ మట్టి, యమునా నది నీటిని ప్రధాని తెచ్చారు. అందుకే అమరావతి నిలిచింది. రైతులను నేను మరిచిపోను.. మరిచిపోతే త్యాగాన్ని మరిచిపోయినట్టే' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంతో ఆదాయం సృష్టిస్తుందన్నారు. హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు 70శాతం ఆదాయాన్ని సమకూరుస్తోందని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశాఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# అమల్లోకి గాజా ఒప్పందం

**బందీలను విడిచి పెట్టిన హమాస్**

**తొలివిడతలో ఏడుగురిని రెడ్‌క్రాస్‌కు అప్పగింత**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 13 (నినాదం):** గాజా శాంతి ఒప్పందం ప్రక్రియ మొదలయ్యింది. బందీల విడుద లను ప్రారంభించాయి. ఈ క్రమంలో దాదాపు రెండేళ్లుగా హమాస్ చెరలో బందీలుగా ఉన్న వారికి సోమవారం విముక్తి లభించింది. తొలి దశలో భాగంగా ఏడుగురు బందీలను రెడ్‌క్రాస్‌కు హమాస్ అప్పగించింది. ఖాన్ యూనిస్ నుంచి వారిని తీసుకుని రెడ్‌క్రాస్ వాహనశ్రేణి ఇజ్రాయెల్‌కు బయల్దేరింది. బందీలు విడుదల వడంతో వారి కుటుంబసభ్యులు, శ్రేయాభిలాషుల్లో సంతోషం నెలకొంది. మిగతా బందీలను కూడా హమాస్ విడిచిపెట్టనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్ ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. శుక్రవారం నుంచే ఈ ఒప్పందం అమల్లోకి రాగా.. బందీల విడుదల నేడు ప్రారంభమైంది. ఒప్పందం కింద తమ వద్ద ఉన్న 48 మంది బందీలను హమాస్ విడిచిపెట్టనుంది. అయితే, ఇందులో 20 మందే సజీవంగా ఉన్నారు. వీరిని గాజాలోని మూడు ప్రాంతాల్లో హమాస్ విడుదల చేయనుంది. ఇందుకు ప్రతిగా 2వేల మందికి పైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. . ఈ విడుదల కార్యక్రమం ముగిసిన తర్వాత ట్రంప్ శాంతి ప్రణాళికలో రెండో దశపై చర్చలు ప్రారంభమవుతాయి. ఇందులో హమాస్ ఆయుధాలను త్యజించడం.. గాజా నుంచి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణ ప్రధాన అంశాలు. ఈ చర్చలకు అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో కీలక పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోమవారం ఇజ్రాయెల్, ఈజిప్టులలో పర్యటించనున్నారు. తొలుత ఆయన జెరూసలెంలో ఇజ్రాయెల్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు. బందీల కుటుంబసభ్యులను కలుస్తారు. అక్కడి నుంచి ఈజిప్టు వెళతారు.2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై దాడి చేసి 1200 మందిని హత్య చేసి, 251 మందిని హమాస్ అపహరించిన సంగతి తెలిసిందే. వారిలో కొంతమందిని గతంలో విడుదల చేసింది. కొందరిని ఇజ్రాయెల్ సైన్యం రక్షించింది. మరికొంతమంది ప్రాణాలు కోల్పోయారు. మిగిలినవారిని హమాస్ ఇప్పుడు విడిచిపెడుతోంది.

# టూరిజం కారిడార్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్

**ప్రధాని రాక ఏర్పాట్లను**

**పరిశీలించిన మంత్రి భరత్**



**కర్నూల్, అక్టోబర్ 13(నినాదం):** టూరిజం కారిడార్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారని మంత్రి టీజీ భరత్ తెలిపారు. అనంతపూర్, కర్నూలు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. శ్రీశైలంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం కానుందని చెప్పారు. ప్రధాని మోదీ వస్తున్నందున చాలా అంచనాలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాటి రాజధాని కర్నూలుపై ప్రధాని మోదీకి అవగాహన ఉంటుందని చెప్పారు. కర్నూలుకి మోదీ వరం ఇస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జిఎస్టీ తగ్గింపుతో ప్రజలకు చాలా మేలు జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి టీజీ భరత్ కోరారు. ప్రధాని మోదీ రాక కోసం కూటమి ప్రభుత్వం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రధాని సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కడపలో మహానాడు.. అనంతపురంలో సూపర్ సిక్స్ సభలు సక్సెస్ అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. కర్నూలును డ్రోన్ హబ్‌గా కూటమి ప్రభుత్వం మార్చనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమాంతర అభివృద్ధి జరగాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని వివరించారు. కూటమి సర్కారు అన్ని జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వీరంతా ప్రధాని రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించారు. 16న ప్రధాని పర్యటించే ప్రాంతాలను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు.

## బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కుట్ర

**హైదరాబాద్, అక్టోబర్ 13 (నినాదం):** విద్యుత్ పంపిణీ సంస్థల ప్రమేయం లేకుండా కేంద్రం చట్టం చేయ బోతుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు చెప్పారు. బొగ్గు గనులను కార్పోరేట్ పరం చేసే ప్రయ త్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు కార్పోరేట్ సంస్థలకు, విద్యుత్ ఉత్పత్తి సంస్థల లాభాల కోసం కేంద్రం ఇలా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అద్భుత నృత్య కళాకారిణి
# పద్మశ్రీ శోభానాయుడు



**అక్టోబర్ 14... శోభా నాయుడు వర్ధంతి**

వెంకట నాయుడు, సరోజినీ దేవి దంపతులకు ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి, పద్మశ్రీ అవార్డు గ్రహీత శోభా నాయుడు విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో 1956లో శోభ జన్మించారు. ఊయలలో ఉన్నప్పుడూ నాట్యం చేయడం మొదలు పెట్టిన అద్భుత నృత్యకారిణి శోభానాయుడు. చిన్నతనంలో ఉయ్యాలలో ఉన్నప్పుడే కాళ్లూ, చేతులు లయబద్ధంగా కదిలించే వారట.. అది చూసిన తల్లి సరోజినీ దేవి శోభానాయుడికి నృత్యం నేర్పించాలను కున్నారు. నాలుగో యేటే డ్యాన్స్ క్లాసులో చేర్పించారు శోభానాయుడిని, ఐదో యేట తొలి ప్రదర్శన ఇచ్చారు. ఆ రోజుల్లో కూచిపూడి పేరు ప్రాచుర్యంలో ఉండేది. కూతుర్ని ఎలాగైనా మంచి నృత్యకారిణిని చేయాలని ఆలోచించిన తల్లి సరోజినీ దేవి కూచిపూడిలో శిక్షణ కోసం చెన్నై తీసుకు వెళ్లాలను కున్నారు. ఆడవాళ్లు వంటింట్లో నుండి హాల్ లోకి రావడమే తప్పు అని భావించే కుటుంబంలో పుట్టారామె. అలాంటింది నృత్యం కోసం అనకాపల్లి నుండి చెన్నై వెళ్లడం పెద్ద సాహసమే. అయినా ఆమె ఎదిరించారు. డ్యాన్స్ అంటూ చెన్నై తీసుకు పోతున్నారు. తర్వాత సినిమాల్లో చేరుస్తారా అంటూ ఎన్నో విమర్శలు చేశారు. అయినా తల్లి వెనక్కి తగ్గలేదు. తన కూతురికి ఉన్న టాలెంట్ ను సపోర్ట్ చేయాలను కుంది. పదకొండేళ్లు చెన్నైలో కూతుర్ని పెట్టుకుని డ్యాన్స్ నేర్పిస్తూ అష్టకష్టాలూ పడ్డారు.శోభానాయుడు వెంపటి చిన సత్యం శిష్యురాలు. వెంపటి నృత్య రూపాలలో ఈమె అన్ని ప్రధాన పాత్రలనూ పోషించింది. చిన్నతనం లోనే ఆమె నృత్య నాటకాల్లో పాత్రలు పోషించడం మొదలు పెట్టింది. సత్యభామ, పద్మావతి, చండాలిక పాత్రల్లో ఆమె రాణించింది. స్వచ్ఛమైన నృత్యరీతి, అంకితభావం ఉన్న నాట్య గురువు. నాట్యం వృత్తిగా తీసుకున్న ప్రతిభాశాలి శోభా నాయుడు. ఆంధ్రప్రదేశ్?కు చెందిన శోభానాయుడు తన బహుముఖ ప్రతిభకు నిదర్శనంగా 1982లో నృత్య చూడామణి, 1998లో ఎన్టీయార్ పురస్కారం, 1990లో సంగీత నాటక అకాడమీ అవార్డు, 2001లో పద్మ శ్రీ పురస్కారం, 2011లో తంగిరాల కృష్ణ ప్రసాద్ స్మారక అవార్డులు అందుకున్నారు. హైదరాబాదు లోని కూచిపూడి ఆర్ట్ అకాడమీ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ ద్వారా పిల్లలకు శిక్షణ నిచ్చింది. శోభానాయుడు శిష్యులు పలువురు రాష్ట్ర, జాతీయ పురస్కారాలను అందుకున్నారు. శోభానాయుడు గత సంవత్సరం 64 సంవత్సరాల వయసులో మృతి చెందారు. దాదాపు నెల రోజుల క్రితం తన ఇంట్లో కాలు జారిపడిన ఆమె తలకు గాయం కాగా, అప్పటి నుంచి హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, అక్టోబర్ 13 అర్ధ రాత్రి దాటాక 1:40కి తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా న్యూరోలాజికల్ సమస్యతో చికిత్స పొందారు కూడా హైదరాబాద్‌లో కూచిపూడి ఆర్ట్స్ అకాడమీని స్థాపించి వేల మందికి కూచిపూడి నాట్యంలో శిక్షణ ఇచ్చి, ఎందరో నాట్య కళాకారులను తయారు చేశారని గుర్తు చేశారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# భారత్‌లో స్త్రీ సాధికారత మహిళా అభివృద్ధి



ఆకాశం నుంచి కురిసే వర్షం భూమికి చేరడానికి ముందు సజాతీయంగా ఉంటుంది. కానీ అది పడే స్థలం ఆధారంగా దాని రంగు రుచి ధృఢత్వం మారుతుంది. ఎర్రమట్టిలో పడే పడిన వర్షం ఎర్రగాను బంకమట్టిలో పడిన వర్షం నల్లగానూ సముద్రంలో పడిన వర్షం ఉప్పుగాను బురదలో పడిన వర్షం ఎక్కువ ధృఢంగాను మారుతుంది. అలాగే జీవశాస్త్ర పరంగా మానవులందరూ సమానులే ఒకటి అందరిలో ప్రవహించే రక్తం ఎర్రగానే ఉంటుంది. కానీ వారు జన్మించే స్థలం గృహం సామాజిక వర్గం ఆధారంగా వారిని వివిధ వర్గాలుగా విభజించారు. పుట్టుకతో మొదలైన ఈ వర్ణ బేధాలు కాటికి పోయేంతవరకు కొనసాగుతూనే ఉంటాయి. తరతరాలుగా కొనసాగుతున్న ఈ వివక్షతను మార్చి సమానత్వాన్ని స్థాపించడానికి ప్రభుత్వాలు అనేక చట్టపరమైన సామాజిక పరమైన ఆర్థికపరమైన చర్యలు చేపడుతున్నాయి. వాటి ఫలితంగానే అసమానతలు తగ్గుముఖం పట్టినప్పటికీ అవి ఇంకా పూర్తిగా నిర్మూలించబడలేదు. ఈ భావంలోనే భాగంగా స్త్రీల అభివృద్ధి బడుగు బలహీన వర్గాల ఆర్థిక సామాజిక స్థితిగతులు వారి సాధికారి కథకు అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది.మహిళా

**అభివృద్ధి స్త్రీ సాధికారికత:** జనాభాలో సగభాగం మహిళలు సామాజిక జీవితంలోని ప్రతి అంశంలోనూ స్త్రీ పాత్ర అర్థ భాగంగా ఉంటుంది. స్త్రీ లేనిదే పురుషుడు లేడు. కానీ పూర్వ కాలం నుండి మహిళలను బలహీనులుగాను అబలలు గాను భావించి అణిచివేతకు గురి చేస్తున్నారు. ఆర్థిక అవసరాల దృష్ట్యా లేదా సాంఘికంగామహిళలపై పురుషాధికత అనాది నుండి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. సమాజం పెంచి పోషించే ఈ లింగ బేధాలు స్త్రీపురుషుల జనాభా నిష్పత్తిలో అక్షరాసత రేట్లు విద్యలో ఆహార పంపిణీలు ఆరోగ్య పరిరక్షణలో ఉద్యోగిత కల్పనలో వేతనాల చెల్లింపులలో ఆదాయ ఆస్తుల పరిమాణంలో పంపిణీలో పరిపాలన రాజకీయ రంగాల్లో స్పష్టంగా కనబడుతుంది. 12వ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా పత్రాలలో ఈ అంశాలను గురించి ప్రణాళిక సంఘం తన ఆందోళన కూడా వ్యక్తపరిచింది. మహిళలు ఎదుర్కొనే ఈ సమస్యలను అతిక్రమించడానికి రాజ్యాంగ పరంగా ఎన్నో రక్షణలో కల్పించింది. రాజ్యాంగంలోని 14వ అధికరణ స్త్రీ పురుషులకు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో సమాన అవకాశాలను కల్పిస్తుంది. 15వ అధికరణ స్త్రీ పట్ల వివక్షతను ఖండిస్తుంది. అదే సమయంలో వారి బాగోగుల కోసం ధనాత్మకమైన చర్యలను చేపట్టడానికి అవకాశం కల్పిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగాలలో స్త్రీలకు సమాన అవకాశాన్ని 16వ అధికరణం సమకూరుస్తుంది. 39/ అధికరణ ప్రకారం సమానమైన పనికి స్త్రీ పురుషులు ఇద్దరికీ సమాన వేతనం ఇవ్వవలసి ఉంటుంది. స్త్రీల ఆత్మగౌరావానికి భంగం కలిగించే చర్యలను ప్రతి పౌరుడు చేపట్టకూడదనే మూలాధార బాధ్యతలు 15 బై ఏ 15/0 అధికరణాలు సూచిస్తాయి. రాజ్యాంగపరంగా భద్రతలకు తోడుగా వివిధ ప్రభుత్వాలు బాల్యవివాహాలు అత్యాచారాలు గృహహింస ఆస్తి హక్కులు తదితర ఎన్నో చట్టాలను రూపొందించి అమలుపరుస్తున్నాయి. అయినప్పటికీ స్త్రీల పట్ల అనేక అంశాలలో వివక్షత ఇంకా కొనసాగుతూనే ఉంది.


**జనాభాలో అక్షరాస్యతలో స్త్రీల నిష్పత్తి:** జనాభా నిష్పత్తిలో అక్షరాసత రేటు విద్యా ఆరోగ్య పరిరక్షణ శ్రీ పురుషుల మధ్య ఉండే వ్యత్యాసాలను పరిశీలిస్తే భారతదేశం 2011 సెన్సెస్ ప్రకారం నిరపేక్షంగా భారతదేశంలో స్త్రీల సంఖ్య 586 మిలియన్లు. సాపేక్షంగా మొత్తం భారతదేశ జనాభాలో 48% 2001 సెన్సెస్ ప్రకారం 1000 మంది పురుషులకు 933 మంది స్త్రీలుగా ఉన్న లింగ నిష్పత్తి 2011 సెన్సెస్ ప్రకారం ఏడు బిందువులు పెరిగి 940 కి స్త్రీలకు ఎంతో సంతోష పడే విషయమైనప్పటికీ జీరో టు సిక్స్ పర్సెంట్ పిల్లల లింగ నిష్పత్తి 13 బిందువులకు తగ్గి 2001 నుంచి 2011 సంవత్సరాల మధ్య 927 నుండి 914 చేరుకోవడం ఆందోళన కలిగించే విషయం. అనేక రాష్ట్రాల్లో బాగా తగ్గిన రీప్లేస్మెంట్ స్థాయికి చేరుకుంది. 2003 సంవత్సరం లక్ష జననాలకు 31 గా ఉన్న మాతృ మరణాల రేటు, 2007 నుంచి 2009 సగటుగా 212 కు క్షీణించినప్పటికీ ఇతర దేశాల మరణాల రేటుతో పోల్చుకుంటే ఈ స్థాయి చాలా ఎక్కువ. స్త్రీల అక్షరాస్య రేటు 2001బి 2011 సంవత్సరం మధ్య ఈ 53.67 నుంచి 65.46 శాతానికి పెరిగినప్పటికీ 2011లో స్త్రీ పురుషుల అక్షరాస్య రేటులో 16.6 8 శాతం అంతరాన్ని పూరించడం పెను సవాలుగా పరిగణించబడుతుంది. విద్యలో బాల బాలికల మధ్య ఉండే అంతరం తగ్గినప్పటికీ బాలభా లికల విద్య కొనసాగించడం వారి విద్యలో నాణ్యతను పెంచడం వారి సౌకర్యం కోసం అవసరమైన మరుగుదొడ్లు పిల్లల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం .ఇంకొక ఆందోళన కలిగించే ముఖ్యమైన విషయం ఏమిటంటే స్త్రీల ఆదాయ శాతం క్షీణించడం జాతీయ నమూనా సర్వే సంస్థ చేపట్టిన అంచనాల ప్రకారం 1993బి 94 2009బి 2010 సంవత్సరాలకు మధ్య స్త్రీల శ్రామిక శక్తి రేటు గ్రామీణ ప్రాంతాల్లో 36% నుండి 26 శాతానికి పట్టణ ప్రాంతంలో 17 శాతం నుండి 13 శాతానికి క్షీణించడం ఆందోళన కలిగించే విషయం. అలాగే జాతీయ నేర నమోదుల బ్యూరో అంచనాల ప్రకారం మహిళలపై జరిగే హింస సంఘటనలు 2006బి 2016 సంవత్సరాల మధ్య 29.6% పెరిగినట్లు తెలుస్తుంది .కానీ శిక్ష పడే వారి సంఖ్య అతి స్వల్పంగా ఉంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే) ప్రకారం 15 సంవత్సరాల నుండి 49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో మూడింట ఒక భాగం వారు భౌతిక హింసకు పది శాతం వారు లైంగిక హింసలకు గురవుతున్నారని అంచనా వేయబడింది.

**స్త్రీ సాధికారికత కోసం ప్రభుత్వం చేపటబోయే చర్యలు:** సాంఘికంగా ఆర్థికంగా రాజకీయంగా మహిళలు స్వాతంత్రం పొంది ఇంటికి సమాజానికి జాతికి సంబంధించిన అంశాలలో స్వతంత్రంగా నిర్ణయాలు చేయగలిగితే సామర్థ్యం పొందినప్పుడు మహిళా సాధికారికత సాధ్యమవుతుంది. ఎందుకు ఆవశ్యకమైన అంశాలు మంచి విద్య ఆరోగ్యం ఉపాధి దీనికి తోడు వారి గమనశీలతకు ఆంక్షలు లేని స్వాతంత్రం ఉండాలి శ్రీ సాధికారికతకు కింది అంశాలు తోడ్పడతాయి. 1. ఆర్థిక స్వాతంత్రం 2. సాంఘిక భౌతిక అవస్థాపన సౌకర్యాలు 3. అవసరమైన చట్టాలు 4. పరిపాలన రంగంలో స్త్రీల భాగస్వామ్యం 5. అన్ని వర్గాల స్త్రీలకు సమ న్యాయం 6. జాతీయ విధానాలను పథకాలను ఎంగేడింగ్ చేయడం.

**ఆర్థిక స్వాతంత్రం:** స్త్రీలు ఆర్థిక స్వాతంత్రం పొందడానికి వారు తమ కాళ్లపై తాము నిలబడి స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఒక మంచి ఉపాధి లేదా స్వయం ఉపాధి లేదా ఆస్తి హక్కుల అవసరమవుతాయి మంచి ఉపాధి స్వయం ఉపాధి పొందడానికి విద్యతో పాటు స్కిల్ డెవలప్మెంట్ విత్తన సంస్థల నుంచి ఆర్థిక సహాయం కావాలి ద్వితీయ తృతీయ నియమిత రంగాలలో బలవంతమైన ఉపాధి పొందడానికి వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ చాలా అవసరం దీనికి ఉద్యోగులుగా సాంకేతిక నిపుణులుగా, అమ్మ కప్పు నిర్వాహకులుగా మంచి నైపుణ్యం కావాలి ఈ మంచి నైపుణ్యం పొందటానికి స్త్రీలకు అవసరమైన శిక్షణ శిబిరాలను ప్రభుత్వం 12వ పంచవర్ష ప్రణాళికలు ఏర్పాటు చేసింది వారికి ఉపాధి కల్పనలో 33 శాతం లభించేటట్లు ప్రభుత్వం తన శాఖలను పర్యవేక్షణ చేస్తుంది. సాంఘిక భౌతిక అవస్థాపన సౌకర్యాలు: మహిళలకు అవసరమైన సాంకేతిక భౌతిక అవస్థాపన సౌకర్యాయన విద్యా వైద్యం ఆరోగ్యం పారిశుద్ధ్యం రవాణా మొదలగు వాటిని పలప్రదం చేయడం శ్రీ సాధికార కథ సాధనకు అతి కీలకమైన అంశంగా భావించబడుతుంది వీటిలో విద్యా పారిశుద్ధ్యం ఆరోగ్యం గురించి స్త్రీలు వాటిని ఏమేరకు పొందగలుగుతున్నారని విషయాన్ని కూడా మనం తెలుసుకోవాలి నిరపేక్షంగా స్త్రీల అక్షరాసత రేటు పెరిగినప్పటికీ స్త్రీ పురుషుల మధ్య అక్షరస్తా రేట్లు వ్యత్యాసం కొనసాగుతూనే ఉంది ఉన్నత విద్యలో ముఖ్యంగా వృత్తి విద్యలో స్త్రీల ప్రవేశం పురుషుల ప్రవేశం కంటే తక్కువగా ఉండడం ఆందోళన కలిగించే విషయం.


**అవసరమైన చట్టాలు:** రాజ్యాం గపరంగా స్త్రీలకు కల్పించిన హక్కు లను గురించి మనం తెలుసుకున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల లక్షణం కోసం రూపొందించిన కొన్ని ముఖ్యమైన చట్టాలను గురించి కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

**అన్ని వర్గాల స్త్రీలకు సమ న్యాయం:** స్త్రీలు ఒకే వర్గానికి చెందిన వారైనాప్పటికీ వారిలోని కొన్ని బృందాలు మిక్కిలి అణిచివేతకు సమస్యలకు గురి అయినాయి. వీరి ప్రత్యేక సమస్యలను గుర్తించి అందరికీ సామాన్యాయం కల్పిస్తే సాధికారికత సాధ్యమవుతుంది. ఒంటరిగా బతుకు సాగిస్తున్న స్త్రీలకు ముఖ్యంగా ఒంటరి మహిళలకు ఇందిరా ఆవాస్ యోజన పథకంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి తగిన కేటాయింపులు కేటాయించి తగిన ఉపాధి లేదా స్వయం ఉపాధిని ప్రభుత్వాలు కల్పించాలి. అప్పుడే స్త్రీ సాధికారికత సాధ్యమవుతుంది. జాతీయ విధానాలను పథకాలను రూపొందించడం: 22 సంవత్సరానికి మహిళా సాధికారికత సంవత్సరంగా పాటించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న భారత ప్రభుత్వం 2005బి 2006వ సంవత్సరం నుంచి కేంద్ర బడ్జెట్లో లింగ బడ్జెట్ ఇన్ ప్రవేశపెట్టి 35 ప్రభుత్వ విభాగాల్లో దీన్ని అమలుపరుస్తుంది. 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో దీని పదవిని అన్ని మంత్రిత్వ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వ విభాగాలకు విస్తరించింది. స్త్రీల కార్యకలాపాల కు నిధులు ఏ విధంగా నిధులు ప్రవహిస్తున్నాయని తెలియజేసే ప్రక్రియను 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మరింత బలప్రదం చేసే పద్ధతిని సమీక్షించడం జరిగింది. అలాగే కేంద్ర విభాగాలు రాష్ట్ర ప్రభుత్వాల సమర్పించే నూతన ప్రతిపాదనలతో లింగ సమానత్వానికి సంబంధించిన అంశాలను చర్చించడం జరిగింది. భారతదేశ కంట్రోలర్ ఐటి జనరల్ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇదే కోణంలో తనిఖీ చేయాలి లింగ బడ్జెట్ అమలుపై నిరావహించాలి. లింగ బడ్జెట్ అమలు పరచడానికి భాగాలు స్త్రీ పురుషుల వారిగా లబ్ధిదారుల గణాంకాలను ఇవ్వవలసి ఉంటుంది. మహిళా సాధికారికత అమలుపై నిఘావేయడానికి ఇవే ఉపయుక్తంగా ఉంటుంది. ఈ విధమైన చర్యలతో భారతదేశంలోని మహిళలందరికీ సమన్యాయం చేసి అభివృద్ధిలో పురోగమనంతో స్త్రీ సాధికారికతను సాధించవచ్చు.



-పందిరి శ్రీనివాసులు, ఎంసీజె(జర్నలిజం) పిజిడిసిజె (జర్నలిజం). ఉస్మానియా యూనివర్సిటీ

# శరీరంలో యూరిక్ యాసిడ్ ఎందుకు పెరుగుతుందో తెలుసా?



## ఈ తప్పులు చేస్తే తిప్పలు తప్పవ్

పాదాలు, మోకాళ్ల, కాలి వేళ్లలో తరచుగా నొప్పి వస్తుంటే నిర్లక్ష్యం చేయకండి. అది పెరిగిన యూరిక్ యాసిడ్‌కు సంకేతం కావచ్చు. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం వల్ల అనేక వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. అసలు శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి ఎందుకు పెరుగుతుంది? దానిని ఎలా నియంత్రించాలి అనే విషయాలను ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి చెబుతున్నారు. ఆ వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..ఆహారపు అలవాట్లు సరిగా లేకపోతే శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరుగుతాయని డాక్టర్ సుభాష్ వివరిస్తున్నారు. ఇది అధిక ప్రోటీన్ ఆహారాలు, అధిక ఎర్ర మాంసం వినియోగం వల్ల కూడా పెరుగుతుంది. శరీరంలో ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నమైనప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. ఇది సాధారణంగా మూత్రం ద్వారా విసర్జించబడుతుంది. అయితే మనం అధిక ప్రోటీన్ ఆహారాలు తీసుకున్నప్పుడు మూత్రపిండాలపై ఒత్తిడి పెరుగుతుంది. అప్పుడు మూత్రపిండాలు దానిని పూర్తిగా తొలగించకుండా నిరోధిస్తుంది. దీంతో అది రక్తంలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.

**యూరిక్ యాసిడ్ స్థాయిలను పెంచే ఆహారాలు**

రెడ్ మీట్, మటన్, కిడ్నీ బీన్స్, పప్పులు, కాలీఫ్లవర్, పుట్టగొడుగులు, పాలకూరలో ప్యూరిన్లు అధికంగా ఉంటాయి. ఈ ఆహారాలను అధికంగా తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరుగుతాయి. అలాగే చక్కెర పానీయాలు, ఆల్కహాల్, బీర్ కూడా యూరిక్ యాసిడ్ స్థాయిలను పెంచుతాయి. ఈ ఆహారాలను ఎక్కువగా తినడం వల్ల డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. అంటే శరీరం తగినంత మూత్రాన్ని ఉత్పత్తి చేయదు. దీంతో శరీరం నుంచి యూరిక్ యాసిడ్ విసర్జించబడదు. అలాగే కుటుంబ సభ్యులలో ఎవరికైనా యూరిక్ యాసిడ్ పెరిగే ధోరణి ఉంటే ఇతర సభ్యులకు ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది.

**యూరిక్ యాసిడ్ లక్షణాలు ఇవే**


కీళ్ల నొప్పి లేదా వాపు
మొబిలిటీ సమస్యలు లేదా ఆర్థరైటిస్
మంట లేదా తరచుగా మూత్రవిసర్జన
అలసట, జ్వరం, వికారం, బలహీనత

**యూరిక్ యాసిడ్‌ను ఎలా నియంత్రించాలి?**

ఎర్ర మాంసం, కిడ్నీ బీన్స్, కాలీఫ్లవర్ తీసుకోవడం తగ్గించాలి. ఆహారంలో పెరుగు, తృణధాన్యాలు, పండ్లు, ఆకుపచ్చ కూరగాయలను అధికంగా తీసుకోవాలి. పాల ఉత్పత్తులు, విటమిన్ సి అధికంగా ఉండే నిమ్మకాయలు, నారింజ వంటి పండ్లు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. యూరిక్ యాసిడ్ మూత్రం ద్వారా విసర్జించబడటానికి మీరు ప్రతిరోజూ 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగాలి. కొబ్బరి నీళ్లు, నిమ్మకాయ నీళ్లు, ఉసిరి జ్యూస్ కూడా తాగొచ్చు.

ఈ 5 అలవాట్లు

# గుండెకు ప్రమాదకరం



మార్చుకోకుంటే మీ లైఫ్ షెడ్డుకే

గుండెకి అనారోగ్యం అనేది రోజుకి రోజే వచ్చేయదు. నేటి వేగవంతమైన ప్రపంచంలో పేలవమైన ఆహారపు అలవాట్లు, అనారోగ్యకరమైన జీవనశైలి , శారీరక శ్రమ లేకపోవడం గుండె సంబంధిత అనేక సమస్యలకు దోహదం చేస్తున్నాయి.అయితే గుండె జబ్బులు అకస్మాత్తుగా అభివృద్ధి చెందవు. మనం తినే ఆహారం, ద్రపోయే సమయం, మానసిక ఒత్తిడి, ఈ అంశాలన్నీ క్రమంగా మన గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి.ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు, ఒత్తిడి , నిద్ర లేకపోవడం వంటి కొన్ని సాధారణ అలవాట్లు క్రమంగా మనిసి గుండెను బలహీనపరుస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం

అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహారాలలో శుద్ధి చేసిన పిండి పదార్థాలు, చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్స్ , సోడియం అధికంగా ఉంటాయి. ఈ ఆహారాలను ఎక్కువసేపు తాజాగా ఉంచడానికి ఉపయోగించే పదార్థాలు శరీరానికి చాలా హానికరం. సోడియం దాదాపు 70-80% ప్రాసెస్ చేసిన ఆహారాలలో ఉంటుంది. ఇది రక్త నాళాలను దెబ్బతీస్తుంది. రక్తపోటును పెంచుతుంది.

**అధిక చక్కెర పానీయాలు**

12 ఔన్సుల సోడా క్యాన్ లో దాదాపు 35-40 గ్రాముల చక్కెర ఉంటుంది. ఇది నిమిషాల్లోనే రక్తంలో కలిసి ఇన్సులిన్‌లో వేగంగా పెరుగుదలకు కారణమవుతుంది. దీన్ని పదే పదే తీసుకోవడం వల్ల శరీరం ఇన్సులిన్‌కు సున్నితంగా మారదు..కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. దీని వలన ట్రైగ్లిజరైడ్‌లు పెరుగుతాయి.

**ఎక్కువసేపు కూర్చోవడం**

ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కాళ్ల కండరాల పంపింగ్ ..రక్త ప్రసరణ తగ్గుతుంది. మూడు గంటలు ఒకే చోట కూర్చోవడం వల్ల రక్తనాళాల పనితీరు తగ్గుతుంది. 10 గంటలకు పైగా కూర్చునే వారికి రక్తం గడ్డకట్టే ప్రమాదం మూడు రెట్లు పెరుగుతుంది.

సరిగా నిద్ర లేకపోవడం

నిద్ర అంటే కేవలం విశ్రాంతి మాత్రమే కాదు..అది శరీరానికి మరమ్మత్తు ప్రక్రియ కూడా. చిన్న లేదా విచ్ఛిన్నమైన నిద్ర సానుభూతి నాడీ వ్యవస్థను సక్రియం చేస్తుంది.ఇది హృదయ స్పందన రేటు, రక్తపోటును పెంచుతుంది. దీర్ఘకాలిక నిద్ర లేమి గుండె నాళాల స్థితిస్థాపకతను తగ్గిస్తుంది. గుండెపై ఒత్తిడిని పెంచుతుంది.

ధూమపానం, వేపింగ్

ధూమపానం, వేపింగ్ రెండూ గుండె..రక్త నాళాలకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తాయి. ఒక్కసారి వేపింగ్ సెషన్ కూడా ధమని దృఢత్వాన్ని పెంచుతుంది. అదే సమయంలో రక్తపోటును పెంచుతుంది. దీర్ఘకాలిక ఉపయోగం ఎండోథెలియం అని పిలువబడే ధమనుల లోపలి పొరను దెబ్బతీస్తుంది. ది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది.దీనితో పాటు ఎవరికైనా ఉదయం నిద్రలేచిన వెంటనే కొన్ని లక్షణాలు కనిపిస్తే గుండెపోటు, స్ట్రోక్ వచ్చే అవకాశాలున్నాయని సంకేతం. వీటిని విస్మరించడం కూడా ఒకొక్కసారి ఖరీదైనది అవుతుంది.

# కుంకుమపువ్వు పాలతో ఎన్ని లాభాలో తెలుసా

కుంకుమపువ్వులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పాలు తాగితే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది. శరీరానికి కాల్షియం, విటమిన్ డి, ఫాస్ఫరస్ వంటి అవసరమైన పోషకాలు అందుతాయి.కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి.విటవిఎన్ ఇ.. కుంకుమపువ్వు పాలలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది చర్మాన్ని కూడా మెరుగుపరుస్తుంది.విటవిఎన్ సి: కుంకుమపువ్వు పాలలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. కుంకుమపువ్వు పాలలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.విటమిన్ డి: కుంకుమపువ్వు పాలలో ఉండే విటమిన్ డి ఎముకలు, కండరాలు, దంతాలను బలోపేతం చేస్తుంది.విటమిన్ బి12: కుంకుమపువ్వు పాలలో విటమిన్ బి12 పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్త కణాలను సృష్టిస్తుంది.కుంకుమపువ్వు పాలలో విటమిన్ బి6 ఉంటుంది. ఇది మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది. శరీరానికి శక్తిని ఇస్తుంది






## క్రెడిట్ కార్డ్..
# ఈ 5 ట్రాప్స్‌లో పడకండి!




దీపావళి సందర్భంగా బ్యాంకింగ్ సంస్థలు, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు కొత్త కస్టమర్లను ఆకర్షించడానికి అనేక ఆఫర్లను ప్రకటిస్తాయి. దీపావళికి చాలామందికి కొత్త వస్తువులు కొనాలనే సెంటిమెంట్ ఉంటుంది.దాన్ని క్యాష్ చేసుకోవడానికి క్రెడిట్ కార్డ్ ఆఫర్‌లు, డీల్‌లను ప్రకటిస్తుంటాయి. ఆ ఆఫర్లకు ఆశపడి.. క్రెడిట్‌కార్డులతో ఎడాపెడా కొనుగోళ్లు చేస్తే.. పండగ తర్వాత అప్పుల కుప్ప పేరుకుపోతుంది.

ఉచ్చు.. జీరో డౌన్ పేమెంట్ అంటూ ఆఫర్లు ఉన్నా, తరచుగా ప్రాసెసింగ్ ఫీజులను హైడ్ చేస్తూ ఉంటారు. ఆఫర్ ఆకర్షణీయంగా కనిపించేలా ఉన్నా.. ధరలను పెంచిన తర్వాత ఆఫర్లు పెడతారు.

మీ క్రెడిట్ పరిమితిని మించిపోవడం.. పండుగ షాపింగ్ క్రెడిట్ వినియోగాన్ని పెంచుతుంది. మీ కార్డ్ పరిమితిలో 40 శాతం కంటే ఎక్కువ ఖర్చు చేయకుండా ఉండండి, ఎందుకంటే ఇది మీ క్రెడిట్ స్కోర్‌ను దెబ్బతీస్తుంది.

**లేట్ పేమెంట్.. అధిక వడ్డీ..** క్రెడిట్ కార్డ్ లేదా లోన్ చెల్లింపు ఒక్కసారి తప్పినా అది ఖరీదైనదిగా మారుతుంది. బ్యాంకులు ఆలస్య రుసుములతో పాటు 30-45 శాతం వార్షిక వడ్డీని వసూలు చేయవచ్చు. అలాంటి డిఫాల్ట్‌లు మీ క్రెడిట్ నివేదికలో ఏడు సంవత్సరాల వరకు ఉంటాయి.

**దుర్వినియోగ నగదు ఉపసంహరణలు..** క్రెడిట్ కార్డులపై నగదు ఉపసంహరించుకుంటే ఉపసంహరణ రోజు నుండి తక్షణ వడ్డీ, 2-3 శాతం లావాదేవీ రుసుము ఉంటుంది.

**ఫ్లాష్ డీల్స్‌కు బానిసవడం..** విక్రేతలు డిస్కౌంట్లను ప్రకటించే ముందు తరచుగా ధరలను పెంచుతారు. కొనుగోలు చేసే ముందు ఎల్లప్పుడూ అన్ని ప్లాట్‌ఫామ్‌లలో ధరలను క్రాస్-చెక్ చేయండి. మీ క్రెడిట్ కార్డ్ అనేది స్వల్పకాలిక రుణం, ఉచిత డబ్బు కాదు.

# ఇలా చేస్తే మీకు వెంటనే పర్సనల్ లోన్

పండుగలు, శుభకార్యాల సమయంలో ఖర్చులు పెరగడం సహజం. ఈ అవసరాల కోసం చాలా మంది పర్సనల్ లోన్స్‌ను ఆశ్రయిస్తుంటారు. అయితే సరైన అవగాహన లేకుండా దరఖాస్తు చేస్తే లోన్ క్యాన్సిల్ అవుతుంది. దీంతో మీ ప్లాన్స్ ఆలస్యం కావడమే కాకుండా మీ క్రెడిట్ స్కోర్ కూడా దెబ్బతింటుంది. బ్యాంకులు లేదా ఫిన్‌టెక్ కంపెనీలు రుణాలు ఆమోదించే ముందు తనిఖీ చేసే 5 అత్యంత కీలకమైన విషయాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**క్రెడిట్ స్కోరు...**

రుణం పొందడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. 750 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు చాలా మంచిది. దీంతో మీరు పాత రుణాలను సకాలంలో తిరిగి చెల్లించారని బ్యాంకులు విశ్వసిస్తాయి. డిఫాల్ట్‌లు, ఆలస్య చెల్లింపులు, లేదా ఒకేసారి చాలా రుణ దరఖాస్తులు ఉంటే లోన్ ఆమోదం పొందడం చాలా కష్టం. మీ స్కోర్‌ను తరచుగా చెక్ చేసి అందులోని తప్పులు ఉంటే వెంటనే సరిచేయండి.




**స్థిరమైన జీతం - ఆదాయం**

బ్యాంకులు మీరు రుణాన్ని తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని నిర్ధారించుకోవాలి. దీని కోసం మీ ఆదాయం స్థిరంగా, క్రమం తప్పకుండా ఉండేలా చూస్తాయి. మెరుగైన ఆదాయం ఉంటే లోన్ ఆమోదం పొందే అవకాశం పెరుగుతుంది. ఒకే కంపెనీలో 1-2 సంవత్సరాలు పనిచేయడం మీ ప్రొఫైల్‌కు బలం ఇస్తుంది. స్వయం ఉపాధి పొందుతున్నవారు తప్పనిసరిగా ఆర్థిక నివేదికలు లేదా పన్ను రిటర్న్‌ల వంటి ఆదాయ రుజువు చూపించాల్సి ఉంటుంది.

**అప్పు-ఆదాయ నిష్పత్తి**

మీ ఆదాయంలో మీరు ఎంతవరకు అప్పుల కోసం ఖర్చు చేస్తున్నారో తెలియజేస్తుంది. మీ నెలవారీ ఆదాయంలో 40-50 శాతం కంటే ఎక్కువ ఇప్పటికే ఇతర ఈఎంఐల కోసం వెళుతుంటే, కొత్త రుణం పొందే అవకాశాలు తగ్గుతాయి. పాత రుణాలను ముందస్తుగా చెల్లించడం లేదా రుణాలను ఏకీకృతం చేయడం ద్వారా మీ డీటీఐ నిష్పత్తిని తగ్గించుకోవచ్చు,

**వయస్సు - ఉద్యోగ ప్రొఫైల్**

మీ వయస్సు, మీరు పనిచేసే సంస్థపై కూడా రుణం ఆధారపడి ఉంటుంది. బ్యాంకులు సాధారణంగా వయస్సు పరిధిని 21 నుండి 60 సంవత్సరాల మధ్య పరిగణిస్తాయి. యువ దరఖాస్తుదారులు, రిటైర్మెంట్ వయస్సు వరకు ఎక్కువ కాలం ఆదాయం సంపాదించగలిగే అవకాశం ఉన్నందున వారిని తక్కువ రిస్క్‌గా భావిస్తారు. స్థిరమైన లేదా ప్రసిద్ధ కంపెనీలలో పనిచేసేవారి దరఖాస్తులకు త్వరగా ఆమోదం దక్కుతుంది. వైద్యులు, ఇంజనీర్లు, సీఏలు వంటి వృత్తులలో ఉన్నవారిని బ్యాంకులు మరింత విశ్వసనీయంగా పరిగణిస్తాయి.

**తిరిగి చెల్లించే సామర్థ్యం**

బ్యాంకులు రుణం యొక్క కాలపరిమితిని నిర్ణయించేటప్పుడు మీ పదవీ విరమణ వయస్సును దృష్టిలో ఉంచుకుంటాయి. లోన్ అప్లై చేయడానికి ముందు ఈ ఐదు విషయాలపై దృష్టి సారించి మీ ఆర్థిక ప్రొఫైల్‌ను మెరుగుపరుచుకుంటే మీరు తక్కువ వడ్డీ రేటుతో సులభంగా లోన్ పొందవచ్చు. పర్సనల్ లోన్ తీసుకునే ముందు అవసరమైన ప్రమాణాలను తెలుసుకోవడం మీ ప్లాన్ విజయవంతం కావడానికి మొదటి మెట్టు.

## వాట్సాప్‌లో స్పామ్ మెసేజ్‌లు
# ఇబ్బంది పెడుతున్నాయా?

వాట్సాప్‌లో వచ్చే స్పామ్ కాల్స్ లేదా మెసేజెస్ ఇబ్బంది పెడుతున్నాయా? అయితే మీరు వాట్సాప్‌లో కొన్ని సెట్టింగ్స్ మార్చుకోవడం ద్వారా వాటికి అడ్డుకట్ట వేయొచ్చు.స్పామ్ మెసేజెస్‌ను అలాగే వదిలేస్తే.. అవి మరింత ఎక్కువ అవ్వడమే కాకుండా కొన్నిసార్లు తెలియకుండా మోసాల బారిన పడే అవకాశం ఉంటుంది. కొన్నిసార్లు తెలియని వాళ్లు కూడా వాట్సాప్ గ్రూపుల్లో యాడ్ చేస్తుంటారు. ఇలాంటి స్పామ్‌ను ఎలా అరికట్టాలో ఇప్పుడు తెలుసుకుందాం. ముందుగా వాట్సాప్ యాప్‌ను అప్‌డేట్ చేసుకుని.. తర్వాత సెటింగ్స్‌లో ప్రైవసీలోకి వెళ్తే కాల్స్ ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే 'సైలెన్స్ అన్‌నోన్ కాలర్' ఫీచర్ కనిపిస్తుంది. దీన్ని ఎనేబుల్ చేసుకుంటే తెలియనివారి నుంచి వచ్చే కాల్స్ కేవలం లాగ్స్‌లో మాత్రమే కనిపిస్తాయి, రింగ్ అవ్వవు. ఇకపోతే 'చూజ్ హూ కెన్ కాంటాక్ట్ యూ' అనే ప్రైవసీ ఫీచర్ ద్వారా మిమ్మల్ని వాట్సాప్ గ్రూప్‌ల్లో చేర్చకుండా అడ్డుకోవచ్చు. అలాగే 'కంట్రోల్ యువర్ పర్సనల్ ఇన్ఫో' అనే ఆప్షన్‌తో ప్రొఫైల్ ఫొటో, లాస్ట్ సీన్ స్టేటస్, రీడ్ రిసీప్ట్స్‌ను ఎవరెవరు చూడవచ్చో సెట్ చేసుకోవచ్చు.

**హ్యాక్ చేయకుండా..**

ఇకపోతే 'యాడ్ మోర్ ప్రైవసీ టు యువర్ చాట్స్' ఆప్షన్ ద్వారా ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్టెడ్ బ్యాకప్స్‌ను ఎనేబుల్ చేసుకోవచ్చు. 'యాడ్ మోర్ ప్రొటెక్షన్ టు యువర్ అకౌంట్' సెట్టింగ్ ద్వారా వాట్సాప్‌లో టూ-స్టెప్ వెరిఫికేషన్‌ను ఎనేబుల్ చేసుకోవచ్చు. వాట్సప్ డేటా హ్యాక్ అవ్వకుండా ఈ ఫీచర్ అడ్డుకుంటుంది. అలాగే పర్సనల్ వాట్సాప్ చాట్స్ ఎవరికి కనిపించకుండా హిడెన్ అండ్ లాక్ చాట్స్ ఆప్షన్ కూడా వాట్సాప్‌లో ఉన్నాయి. వీటిని యాక్టివేట్ చేసుకోవడం ద్వారా వాట్సాప్ లో మీ ప్రైవసీ సేఫ్‌గా ఉంటుంది.

## పక్కా ప్లానింగ్‌తో జరిగే
# పిగ్ బుచరింగ్ సైబర్ స్కామ్! జాగ్రత్తలు ఇలా

ఏదో ఒక ఆశ చూపి మోసం చేయాడాన్నే 'పిగ్ బుచరింగ్' స్కామ్ అంటారు. సమాజంలో ఎక్కువ శాతం మంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలుసుకుని దానికి తగ్గట్టుగా రకరకాల ఆశలు చూపడం ఈ స్కామ్‌లో భాగం. ఉదాహ రణకు ఉద్యోగాల పేరుతో మోసం చేయడం, క్రిప్టో పెట్టుబడుల పేరుతో డబ్బు కాజేయడం లాంటివన్న మాట. ఈ తరహా స్కామ్‌లు పక్కా ప్లానింగ్‌తో జరుగుతాయి. ముందుగా వ్యక్తుల అన్ని వివరాలు తెలుసుకుని దానికి తగ్గట్టుగా అడుగులు వేస్తారు.




**పక్కా ప్లానింగ్**

ఈ స్కామ్ పక్కా ప్లానింగ్ తో జరుగుతుంది. ఇది స్కామ్ అన మీరు కనిపెట్టలేని విధంగా ఉంటుంది. ఎందుకంటే ఈ తరహా స్కామర్లు మోసం కంటే ముందుగా నమ్మకాన్ని చూరగొంటారు. ఫేక్ ప్రొఫై ల్స్‌తో జాబ్ రిక్రూట్‌మెంట్ కంపెనీ అని లేదా ఇన్వెస్ట్‌మెంట్ ఏజెన్సీ అని నమ్మించే ప్రయత్నం చేస్తారు. దానికోసం ఫేక్ వెబ్‌సైట్లు, వాట్సాప్ గ్రూ ప్స్ వంటివి కూడా క్రియేట్ చేస్తారు. జరిగేదంతా నిజమని నమ్మేలా చేసి ఆ తర్వాత అసలు స్కామ్ అమలు చేస్తారు.

**వీళ్లే టార్గెట్**

పార్ట్ టైమ్ జాబ్స్, విదేశాల్లో జాబ్ ఆఫర్స్, విదేశాల్లో పనులకు కుదర్చడం, క్రిప్టో పెట్టుబడులు, ఆయిల్ ట్రేడింగ్.. ఇలా రకరకాల విధాలుగా ఈ స్కామ్స్ జరుగుతాయి. నేరుగా కాకుండా ఇతర మార్గాల్లో ఉద్యోగాలు వెతికేవాళ్లు, విదేశాలకు వెళ్లి పనిచేయా లకునేవాళు, తక్కువ టైంలో ఎక్కువ డబ్బు ఆశించేవాళ్లు, బెట్టింగ్, క్రిప్టో ట్రేడింగ్ వంటివి చేసేవాళ్లను నేరగాళ్లు టార్గెట్‌గా చేసుకుంటారు. ఇది దొంగ మార్గం అని చెప్తూనే.. తక్కువ టైంలో ఎక్కువ సంపాందించొచ్చని నమ్మిస్తారు. అలా డిపా జిట్లు, పెట్టుబడుల పేరుతో డబ్బు కాజేయడం, విదేశా లకు తీసుకెళ్లి మోసగిం చడం వంటివి చేస్తుంటారు.




**జాగ్రత్తలు ఇలా..**

ఉద్యోగాలు, పెట్టుబడుల కోసం సురక్షితమైన మార్గా లను వెతకాలే తప్ప షార్ట్ కట్స్ కోసం చూడకూడదు. ముఖ్యంగా మోసపూరిత మైన మార్గాల జోలికి వెళ్ల కూడదు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లకు రిప్లై ఇవ్వకూడదు. అలాంటి వాటిని వెంటనే బ్లాక్ చేయాలి. ఎలాంటి లింక్స్‌పై క్లిక్ చేయకూ డదు.వ్యక్తుల అత్యాసను ఆసరాగా చేసుకుని ఎక్కువ మోసాలు జరుగుతుంటాయి. కాబట్టి అత్యాసకు పోకుండా జాగ్రత్తగా ఆలోచించడం అలవాటు చేసుకోవాలి.జాబ్ లేదా ఇన్వెస్ట్‌మెంట్స్ పేరుతో ఎవరైనా ఆశ చూపితే కచ్చితంగా అనుమానించాలి. ఉద్యోగాలు, పెట్టుబడుల కోసం బోలెడు ప్లాఫామ్స్ అందుబాటులో ఉన్నాయి. కావాలంటే వాటిని వాడుకోవచ్చు. ఇకపోతే ఎవ్వరితోనూ బ్యాంక్ వివరాలు, ఆధార్, పాన్ వివరాలు, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దు. మోసపోతున్నట్టు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

## కలెక్టర్ కార్యాలయంలో పునఃప్రారంభమైన ప్రజావాణి



**వికారాబాద్, అక్టోబర్ 13(నినాదం):** స్థానిక ఎన్నికల షెడ్యూల్ అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపి వేసిన విషయం విధితమే అయితే స్థానిక ఎన్నికల ప్రక్రియ వాయిదా పడటంతో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు పునఃప్రారంభించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి 56 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి న ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్,ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్డిఓవాసు చంద్రలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసా యం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదు లను పెండింగ్ లో ఉంచ కుండ ఎప్పటికప్పుడు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు అండగా కల్యాణలక్ష్మీ పథకం

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం):** ఆడబిడ్డలకు అండగా కల్యాణ లక్ష్మీ పథకం నిలుస్తుందని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్, భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా 186 మంది లబ్ధిదారులకు 1,86,21,576 (ఒక కోటి ఎనభై ఆరు లక్షల ఇరవై ఒక వేల ఐదు వందల డెబ్భై ఆరు రూపాయల) ఆర్థిక సహాయం మంజూరు అయింది. మంజూరైన ఆర్థిక సహాయాన్ని సోమవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి చెక్కుల రూపేణా లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు 20 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్నలాగా నిలుస్తున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బొల్లారం జ్యోతినగర్‌లో వైభవంగా గౌరమ్మ పూజలు

**మాజీ కౌన్సిలర్ వీ.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు**



**జిన్నారం, బొల్లారం,అక్టోబర్ నినాదం :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతినగర్ కాలనీలో మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మ పూజా కార్యక్ర మాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వి.చంద్రారెడ్డి హాజరై గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏటా గౌరమ్మ పూజలను ఉత్సాహంగా నిర్వహించడం సంతోషకరం తెలిపారు. బొల్లారం విభిన్న ఆచార సాంప్రదాయాలకు నిలయంగా నిలుస్తుంది అన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వి.చంద్రారెడ్డి పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,భాస్కర్, శేఖర్, నాగేశ్వరరావు, సింహాచలం, ప్రసాద్, వెంకట్రావు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తైకాండోలో బంగారు వెండి పథకాలు సాధించిన రచిత్



**వికారాబాద్, అక్టోబర్ 13(నినాదం) :** హైదరాబాద్ నార్సింగిలో సోమాఫిట్ ఇంటర్నేషనల్ నిర్వహించిన మూడవ సోమాఫిట్ తైకాండో చాంపియన్ షిప్ 2025 రాష్ట్ర స్థాయి పోటీలలో ఆర్ ఆర్ వరల్డ్ తైకాండో అకాడమీ, పరిగి శ్రీ చైతన్య స్కూల్ లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి మేదర రచిత్ తైకాండో క్యోరూగి విభాగం లో వెండి పతకం, పూంసే విభాగంలో బంగారు పతకాలు సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా పరిధిలోని పరిగి ప్రాంత విద్యార్థి రెండు పథకాలు ఒక బంగారు, ఒకటి వెండి పథకాలు సాధించడం గర్వకారణం అని ఆర్ ఆర్ వరల్డ్ తైకాండో అకాడమీ డైరెక్టర్ రాజు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

# సిపిఆర్‌పై అవగాహన లేక ప్రాణ నష్టం

**పునర్జన్మ వారోత్సవాల సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరిలో అవగాహన కార్యక్రమాలు**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఉమాగౌరి**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్13 (నినాదం) :** జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ ఆధ్వర్యంలో పునర్జన్మ పేరుతో సిపిఆర్ - కార్డియో పల్మనరీ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఉమా గౌరి పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారుల కు,సిబ్బందికి, ప్రజావాణి కి వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం లో జిల్లా డిప్యూటీ కలెక్టర్స్ ఎంఎస్ఎస్ భరీర, ఎంఎస్ మోక్షిత హాజరు అయి ఈ కార్యక్రమం యొక్క విశిష్టత గురించి, సిపిఆర్ పై అవగాహన లేకపోవడం వల్ల జరిగే ప్రాణ నష్టం గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారిని ఉమా గౌరీ మాట్లాడుతూ పునర్జన్మ వారోత్సవాల్లో భాగంగా వారం రోజులు అన్ని కళాశాలలో, బస్టాండ్,రైల్వే స్టేషన్ వంటి స్థలాలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమం పై ప్రత్యక్షంగా నమూనా ల ద్వారా శిక్షణ పొందిన డాక్టర్లు శ్రవణ్, వినోద్ శోభన అవగాహన కల్పించారు. ప్రోగ్రాం అధికారిని మల్లీశ్వరి మాట్లాడుతూ ఈ కార్యక్రమం పై విశిష్టం గా అవగాహనా కల్పించాల్సిన అవసరం చాల ఉన్నం దున అన్ని శాఖల అధికారులు వారి శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వవలసిందిగా అందుకు అవసరమైన సహకారం వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్స్, సిబ్బంది అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బంది,వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ గీతా, శ్రీదేవి, సత్యవతి, చంద్రకళ, వినోద్, వసంత కుమారి, సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# డీజీపీ శివధర్ రెడ్డికు వినతి



**మహేశ్వరం అక్టోబర్ 13 (నినాదం) :** రాష్ట్రంలో రోజు రోజుకు గోండు, కోయలు బంజారా లంబాడీ గిరిజనుల మధ్య పెరుగుచున్న అనవసరమైన అపోహాలు, అసూయలపై తెలంగాణ బంజారా భారత్ - తెలంగాణ శాఖ ప్రతినిధులు మన రాష్ట్ర డిజీపీ శివధర్ రెడ్డి కు హైద్రాబాద్ డీజీ ఆఫీసులో కలిసినారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి గారికి కూడా మెమొరాండం అందజేసి, ఈగిరిజన తెగల మధ్య జరుగుచున్న విభేదాలపై సవివరంగా వివరించారు. ఈ ప్రతినిధి బృందంలో మాజి మంత్రి, మాజి ఎంపి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ.రవీంద్ర నాయక్ బంజార భారత్ జాతీయ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జగన్ నాయక్ విస్లావత్, రాంచందర్ నాయక్ గారలు పాల్గొన్నారు. ప్రస్తుతం గిరిజన తెగల మధ్య అశాంతిని, అపోహాలను, భూటక దుష్ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మనవిచేశారు. జత పరచిన మెమొరాండం లో పొందుపరచిన ఇతర సమస్యలపై ప్రభుత్వంద్వార చర్యలు చెపట్టాలని మనవి చేశారు.

## ఘనంగా డిగ్రీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సిద్దిపేట(నినాదం):** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2004 - 2007 బ్యాచ్ కు చెందిన సైన్స్ లో డిగ్రీ పూర్తి చేసిన పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 18 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. పట్టణంలోని స్థానిక ఎస్ఎస్ఆర్ బంకెట్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, సరస్వతి మాత చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. అనంతరం తమతో పాటు కలిసి చదువుకున్న వారిలో మరణించిన ముగ్గురు స్నేహితులు అంబటి లింగం గౌడ్, విజయకుమార్, సూర్య ప్రకాష్ లకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. తదనంతరం విద్యార్థులు ఒకరినొకరు తమ జీవిత అనుభవాలను, కాలేజీలో ఆనాడు చదువున్న నాటి జ్ఞాపకాలను వేదిక మీద నుంచి పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు తమ, తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలిసి తమలో ఎవరికి ఎటువంటి ఆపద వచ్చిన, అందరూ అండగా ఉండి సహాయ సహకారాలు అందించుకోవాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమతో చదువున్న స్నేహితులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు. చివర్లో కేక్ కట్ చేసి ఒకరినోకరు ఆత్మీయతను పంచుకున్నారు.

## జవహర్‌నగర్ డంపింగ్ కష్టాల నుండి విముక్తి కల్పించండి

**డంపింగ్ యార్డ్ బాధితుల జేఏసీ**



**జవహర్ నగర్, అక్టోబర్ 13 (నినాదం):** పర్యావరణం హానితో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ బాధిత కాలనీవాసులు సోమవారం తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సెక్రటరీ గోగుల రవికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ బాధితుల జేఏసీ సంఘం సభ్యులు మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ కారణంగా పర్యావరణ కాలుష్యంతో పాటు తీవ్ర దుర్గంధంతో చుట్టుపక్కల పది కిలోమీటర్ల మేర ఉన్న కాలనీవాసులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని డంపింగ్ యార్డ్ వల్ల గాలి కాలుష్యం దుర్వాసనలు, వ్యర్థాల నిర్వహణ సమస్యల వల్ల తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నామని మూలిగే నక్క మీద తాటి పండు పడ్డచందంగా అసలే డంపింగ్ వాసనతో సతమవుతమవుతుంటే దానికి తోడు పవర్ ప్లాంట్ వల్ల వచ్చే శబ్ద కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామని సెక్రటరీకి తమ బాధను వెళ్ళబోసుకున్నారు. అనంతరం బాధితులు బేగంపేట జోనల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్ కు డంపింగ్ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ నవోదయ వెల్ఫేర్ సొసైటీ, రేమండ్స్ ఎం ఎల్ ఆర్ కాలనీ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



**అల్వాల్, అక్టోబర్ 13 (నినాదం):** అల్వాల్ సర్కిల్ లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో పలు సమస్యలపైవినతి పత్రం అందజేశారు. కిషన్ ప్రసాద్ కాలనీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అంతర్గత రోడ్లు గుంత లు గుంతలో ఏర్పడి వాహనదారులకు ఇబ్బంది పడుతున్నారు అని ప్యాచ్ వర్క్ చేపట్టాలని డ్రైనేజీ పూర్తిగా దెబ్బతిన్న అని విద్యుత్ దీపాలు సరిగా పనిచేయడం లేదని డిసి శ్రీనివాస్ రెడ్డికి సమర్పించిన వినతి పత్రంలో కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అశోక్ కుమార్, శివకుమార్ ,రాజకుమార్, సునీల్, కుమార్ ,లోకేష్ ,బాలరాజ్ ,రామ్ చందర్ పాల్గొన్నారు.

**సీసీ రోడ్డు పనులు నందిత ప్రమాణాలతో**

## సకాలంలో పూర్తి చేయించాలి

**కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సింహపురి కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించి సమస్యను వివరించారు. ప్రజల సమస్యపై స్పందించి కొలను హనుమంత రెడ్డి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేయించారు. సోమవారం సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఎన్. ఎమ్, సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సత్తిరెడ్డి, నర్సింహారెడ్డి, అశోక్ రెడ్డి,సంజీవ రెడ్డి, రామ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, దేవేందర్, దుర్గారావు, శ్రీనివాస్ రావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# డిజిటల్ హ్యుమానిటీస్‌పై అధ్యాపక వికాస కార్యక్రమం

**గీతంలో ప్రారంభమైన మూడు రోజుల కార్యక్రమం**

**తమ నైపుణ్యాలను పంచుకుంటున్న జాదవ్ పూర్ వర్సిటీ, ఐఐటీ ఢిల్లీ అధ్యాపకులు**



**పటాన్ చెరు. అక్టోబర్. 13( నినాదం):** గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'డిజిటల్ హ్యూమానిటీస్'పై నిర్వహిస్తున్న మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్డీపీ) సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది. సాంప్రదాయ మానవీయ శాస్త్రాలను (హ్యూమానిటీస్) అభివృద్ధి చెందుతున్న డిజిటల్ టెక్నాలజీలతో అనుసంధానించే కీలక సాధనాలు %-% వచనం (టెక్ట్), శ్రవణం (ఆడియో) వంటి వాటిని డిజిటలైజేషన్ చేయడం, మెటాడేటా సృష్టి, నిర్వహణ, డేటా విజువలైజేషన్, టెక్ట్ విశ్లేషణలో అధ్యాపక సభ్యులకు ఆచరణాత్మక శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రారంభ కార్యక్రమంలో జాదవ్ పూర్ విశ్వవిద్యాలయంకు చెందిన ప్రముఖ ప్రొఫెసర్లు చాలా లోతైన, ఆలోచింపజేసే ప్రసంగాలు చేశారు. స్కూల్ ఆఫ్ కల్చరల్ టెక్ట్స్ అండ్ రికార్డ్స్ (ఎస్ సీటీఆర్) డైరెక్టర్ ప్రొఫెసర్ అభిజిత్ గుప్తా, డిజిటల్ సంరక్షణలో తన విస్తృత అనుభవాన్ని పంచుకుంటూ డిజిటైజేషన్ చేసి, వాటిని భవిష్యత్తు తరాలకు పనికొచ్చేలా సంరక్షించడం (ఆర్కైవింగ్): ఎస్ సీటీఆర్ ప్రయాణం అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. ఎస్ సీటీఆర్ లోని రిప్రోగ్రాఫర్ డాక్టర్ అమృతేష్ బిశ్వాస్ 'జ్ఞానాన్ని సంగ్రహించడం: ఫోటోగ్రఫీ, డిజిటలైజేషన్, డిజిటల్ ఆర్కైవ్ లను నిర్మించడం', 'వినగల గతాన్ని కాపాడటం: సౌండ్ ఆర్కైవింగ్, డిజిటలైజేషన్' అనే అంశాలపై చాలా విలువైన విషయాలను సదస్యులతో పంచుకున్నారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు స్వాగత వచనాలతో ఆరంభమైన ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఇక రానున్న రెండు రోజులలో ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ అర్జున్ ఘోష్, జాదవ్ పూర్ వర్సిటీ ఎస్ సీటీఆర్ పరిశోధక విద్యార్థిని రీసూమ్ పాల్ వంటి ప్రముఖ వక్తలు తమ నైపుణ్యం, ఆచరణాత్మక అంతర్దృష్టులను పంచుకోనున్నారు. ఈ మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని నిర్వాహకులు డాక్టర్ జోంధలే రాహుల్ హిరామన్, డాక్టర్ బనేకర్ తుషార్ వినాయక్, డాక్టర్ రెస్మి పాడియన్ ల మద్దతుతో డాక్టర్ సయంతన్ మండల్ సమన్వయం చేస్తున్నారు.గత ఏడాది డిజిటల్ హ్యూమానిటీస్ పై నిర్వహించిన అధ్యాపక వికాస కార్యక్రమానికి కొనసాగింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. డిజిటల్ యుగంలో విద్యా ఆవిష్కరణ, అంతర్ విభాగ నైపుణ్యాలను పెంపొందించడంలో గీతం యొక్క నిరంతర నిబద్ధతను ఈ ఎఫ్డీపీ ప్రతిబింబిస్తోంది.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని అడ్డుకుందాం

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**ఓటు చోరి సంతక ప్రచార సమావేశంలో భారీగా పాల్గొన్న నియోజకవర్గం ప్రజలు**




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్ లో నిర్వహించిన ఓటు చోరి సంతకం ప్రచార సమావేశంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ఓటు చోరి పై అవగాహన కల్పించారు. అనంతరం సంతకాల సేకరణ లో భాగంగా కూన శ్రీశైలం గౌడ్ తో పాటు నియోజకవర్గం ప్రజలు,నాయకులు, కార్యకర్తలు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజాసామ్యాన్ని ఖుని చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వన్ని మన ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ అడ్డుకుంటున్నందున ఆయనకు మనం అందరం ఉండాలని కోరారు. ప్రజాసౌమ్య దేశంలో ఓటు హక్కు బలమైన శక్తి ఆ శక్తిని అంతం చెయ్యడం ఎవ్వరి తరం కాదని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రియతమానేత శ్రీ రాహుల్ గాంధీ దృఢసంకల్పంతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకాతవకలు జరగకుండా ఉండేదుకు దేశం నలుమూలల ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, సెక్రటరీ శ్రీ విశ్వనాథన్,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ఓటు చోరి సంతక ప్రచార సమావేశం నిర్వహించి ఒక్కరికి ఒక్క ఓటు మాత్రమే అని నియోజకవర్గం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ లు, సంక్షేమా సంఘాల నాయకులు, యువజన నాయకులు పాల్గోన్నారు.

# గీతంలో విజయవంతంగా ముగిసిన టెక్ ఫెస్ట్ జోనల్స్



**పటాన్ చెరు. అక్టోబర్. 13( నినాదం):** భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) బాంబే సహకారంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆసియాలోనే అతి పెద్ద సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెస్టివల్ టెక్ ఫెస్ట్, ఐఐటీ బాంబే యొక్క ప్రాంతీయ రౌండ్ అయిన టెక్ ఫెస్ట్ హైదరాబాద్ జోనల్స్ 2025ను విజయవంతంగా నిర్వహించింది. గీతంలోని ఈఈసీఈ విభాగంతో పాటు జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహించిన ఈ టెక్ ఫెస్ట్ జోనల్స్ పోటీలు విద్యార్థులలో ఆవిష్కరణ, సమస్య పరిష్కారం, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అదే సమయంలో వారి నైపుణ్యాలు, సృజనాత్మకతను ప్రదర్శించడానికి జాతీయ వేదికను అందించారు. హైదరాబాదు ఎడిషన్ లో నాలుగు ప్రధాన పోటీలు జరగ్గా, ఈ ప్రాంతంలోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. కోడ్ కోడ్: ఆన్ లైన్ కోడింగ్ ఛాలెంజ్ (తొమ్మిదో తరగతి నుంచి ఇంజనీరింగ్ చివరి ఏడాది విద్యార్థుల వరకు) మెష్ మెరైజ్: లైన్ ఫాలోవర్ రోబోటిక్స్ ఛాలెంజ్ కోజ్మో క్లెంచ్: పిక్ అండ్ ప్లేస్ మాన్యువల్ నియంత్రించే కంట్రోల్డ్ బాట్ పోటీ టీఎఫ్ వో (టెక్ ఫెస్ట్ ఒలింపియాడ్): పాఠశాల విద్యార్థుల కోసం టెక్నికల్ క్విజ్ (8-10 తరగతులు) గీతంలోని ఆరుగురు అధ్యాపకులు, 40 మంది విద్యార్థి వాలంటీర్లు, ఇద్దరు సాంకేతిక సిబ్బంది సమన్వయంలో దాదాపు 400 మందికి పైగా ఔత్సాహిక విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలు అసాధారణమైన సృజనాత్మకత, బృంద కృషి, ఆవిష్కరణలను ప్రదర్శించి విజయవంతంగా ముగిశాయి. ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవిల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, అధ్యాపకులు ఎం.నరేష్ కుమార్, బి. బాలాజీ నాయక్ సమన్వయం చేశారు. విద్యార్థి సమన్వయకర్తలు ఎం.గౌరీశంకర్, ఎ.వేణురెడ్డి తదితరులు నిర్వహించి, విజయవంతం చేయడానికి కృషి చేశారు.

# కల్యాణలక్ష్మితో ఆడపడుచులకు ఆర్థిక భరోసా

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఆడపడుచు లకు ఆర్థిక భరోసానిస్తున్నాయని శేరిలింగం పల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి నియోజ కవర్గం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేదింటి కుటుంబాల్లోనూ ఆడబిడ్డ పెళ్లి అంటే భారం కాకూడదని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిపొందిన మహిళలు డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, తదితర డివిజన్ల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ లో గల వెజిటేబుల్ మార్కెట్ లో గ్యార్వి షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయన్ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని అందరి సమక్షంలో జరుపుకునే విధంగా కార్యాచరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, యూసుఫ్, అక్బర్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, అజామ్, అజీమ్, సల్మాన్, మోయస్, శ్రీనివాస్, రాజు, లాల, చిన్న, రవి, ప్రభాకర్ రెడ్డి, షరీఫ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'డబుల్' ఇండ్లను అర్హులకు కేటాయించండి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 13 (నినాదం):** ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, అరకొరగా పనులు చేసి అసంపూర్తిగా వున్న అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ సత్యప్రసాద్ , అదనపు కలెక్టర్ రాజగౌడ్‌లను కలెక్టరేట్‌లో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలు, లబ్ధిదారుల ఎంపిక పైన చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకా మిగిలిన 859 ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు ఇంతవరకు ఎలాంటి లబ్ధి పొందని వాళ్ళకు, గతములో 2008 లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, అరకొరగా పనులు చేసి అసంపూర్తిగా వున్నవాళ్లకు కేటాయించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణము చేసుకున్న వాళ్ళు కట్టుకున్న ఇందిరమ్మ ఇండ్లు శిథిలావస్థకు చేరి, అంధులో నివాసము వుండలేని వాళ్ళకు, వీలైనంత త్వరగా కేటాయించుటకు జగిత్యాలలోని ఇండ్లు లేని పేద వారి కొరకు ప్రభుత్వము నిర్మించిన అర్బన్ హౌసింగ్ కాలనీ, నూకపల్లి వద్ద 4520 ఇండ్లతో ప్రతిపాదించబడిన విషయము తమరికి విదితమే. ఇందులో పూర్తి అయిన ఇండ్ల నిర్వహణా నిమిత్తము మునిసిపాలిటీ జగిత్యాలకు అప్పగించబడినవి. ఇట్టి హౌసింగ్ కాలనీలో అంతర్గత పనులు నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యము, మరియు డ్రయినేజ్ ల నిర్మాణము కొరకు ప్రభుత్వము వారి రూ.34 కోట్లు కేటాయించిన నిధులతో పనులు పూర్తి చేయబడి అక్టోబర్ 2023 వరకు లబ్దిదారులకు ఇండ్లు కేటాయించగా, ఇంకనూ 859 ఇండ్లు మిగిలినవి వున్నవి. ఇట్టి 859 ఇండ్లను అర్హులైన లబ్దిదారులకు ఇంతవరకు ఎలాంటి లబ్ది పొందని వాళ్ళకు గతములో 2008 లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, అరకొరగా పనులు చేసి అసంపూర్తిగా వున్నవాళ్లకు, ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణము చేసుకున్న వాళ్ళు కట్టుకున్న ఇందిరమ్మ ఇండ్లు శిథిలావస్థకు చేరి, అంధులో నివాసము వుండలేని వాళ్ళకు, వీలైనంత త్వరగా కేటాయించుటకు చర్యలు తీసుకోవాలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గోలి శ్రీనివాస్, గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ లు కొలగని సత్యం,చుక్క నవీన్, యూత్ నాయకులు గిరి, శరత్ రావు, తదితరులు ఉన్నారు.



### భక్తుల విశ్వాసాలకు

# అనుగుణంగా ఏర్పాట్లు

## భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్



**వేములవాడ, అక్టోబర్ 13(నినాదం):** భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా భీమేశ్వరాలయంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సోమవారం భీమేశ్వర ఆలయంలో తుది దశకు చేరిన ఏర్పాట్లను ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ రాజన్న ఆలయం అభివృద్ధి విస్తరణ చేపడుతున్న నేపథ్యంలో భక్తులకు స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ భక్తుల వసతులపై ప్రత్యేక దృష్టి సారించి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల దృష్ట్య 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. విస్తరణ సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అతి ప్రాచీనమైన అత్యంత విశిష్టత కలిగిన భీమేశ్వర ఆలయంలో భక్తుల దర్శనాలు ఆర్జిత సేవలను ఇప్పటికే ప్రారంభం చేసుకోవడం జరిగిందన్నారు. రాజన్న ఆలయం బంద్ అనేది అవాస్తవమని, ప్రతినిత్యం రాజన్న ఆలయంలో స్వామివారికి నిత్య పూజలు ఏకాంతంగా జరుగుతాయన్నారు. రాజన్న ఆలయంలో పనులు జరిగే క్రమంలో భీమేశ్వరాలయంలో ప్రత్యేకంగా దర్శనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి వెంట ఈవో రమాదేవి, ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, ఏ ఈ ఓ బ్రాహ్మణ గారి శ్రీనివాస్, ఉమేష్ శర్మ, ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి 11వేల రూపాయల ఆర్థిక సాయం

**జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 13 (నినాదం)** జగిత్యాల పట్టణం లోని దత్తు గిర్ని వద్ద నిరుపేద పద్మశాలి కుటుంబం దాదాపు 50 సంవత్సరంల నుండి (టిఫిన్ సెంటర్) అటుకులు, మిర్చి నడిపిస్తూ తన పిల్లలతో కాలం గడుపుతున్న మచ్చ గంగారాం (హొటల్) గత 8 రోజుల క్రితం అనారోగ్యం తో మరణించారు. వారి కుటుంబాని ఆదుకోవటానికి దాతల సాయం తో సోమవారం 11 వేల రూపాయలు అందిచారు, ఈ కార్యక్రమలో శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపకులు ఆకు బత్తిని (గౌరి) శ్రీనివాస్ కళాశ్రీ అధినేత గుండేటి రాజు ,పోపా గౌరవ అధ్యక్షులు అలిశెట్టి రాజు ,సేవా సమితి ఉపాధ్యక్షులు కొక్కుల సుదర్శన్,సహాయ కార్యదర్శి సంగీత శ్రీనివాస్ ,కార్యవర్గ సభ్యులు జోగమల్లేశం, మాచర్ల శంకర్, కొక్కుల శేఖర్ ,పొలస శంకర్,సాంబారి శ్రీనివాస్,అలుసా దయాకర్,అలుసా ప్రకాష్,చిలుక శ్రీనివాస్,బోగ రాజేశం తదితరులు పాల్గొన్నారు





# బీఆర్ఎస్ నేతలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

## ఈటెల రాజేందర్‌ను విమర్శిస్తే సహించేది లేదు

## బీజేపీ నేత కొమ్ము అశోక్

**జమ్మికుంట, అక్టోబర్ 13 (నినాదం):** గత మూడు రోజులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు బిజెపి నాయకుడు ఈటెల రాజేందర్‌పై నియోజకవర్గంలోని కొంతమంది టిఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన పోస్టులు పెడుతూ దుష్ప్రచారం చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకుడు కొమ్ము అశోక్. సోమవారం జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ తో పాటు ఇతర నేతలతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి 25 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన ఈటెల రాజేందర్ పై హుజురాబాద్ నియోజకవర్గం లోని కొంతమంది టిఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని వారిపై కేసు నమోదు చేయాలని జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఈటల రాజేందర్ చీమకు కూడా హాని తలపెట్టని నాయకుడని అన్నా అంటే నేను ఉన్నాను అంటూ పదిమందికి సేవ చేసే మంచి మనసున్న ఈటల రాజేందర్ హుజరాబాద్ నియోజకవర్గానికి వస్తున్నాడు అంటే టిఆర్ఎస్ నేతల్లో వణుకు పుడుతుందని అన్నారు. 1000 కోట్ల రూపాయలతో హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని ఒక్క అవకాశం ఇచ్చిన గెలిపించండి అని ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే అభివృద్ధిని గాలికి వదిలేసి రియల్ చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడని వారు ఆరోపించారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఈటల రాజేందర్ పై దుష్ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఇకపై టిఆర్ఎస్ నేతలు పిచ్చిపిచ్చి ఆరోపణలు మానుకోవాలని అభివృద్ధి పై శ్రద్ధ లేని ఎమ్మెల్యే రీల్స్ చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ ఫిషరీస్ డైరీ కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు బోయిని నారాయణ దళిత నేత రాజ పల్లె వెంకటేష్ మహేష్ కాసర్ల రాములు అనిల్ సతీష్ సంపత్ పిల్లి సతీష్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షునిగా అవకాశం కల్పించండి

## 17 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తున్నాను

## బీఆర్ఎస్ అవినీతి పై పోరాటం చేస్తున్నాను

## టీపీసీసీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్



**జమ్మికుంట, అక్టోబర్ 13 (నినాదం):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసినట్లు తిప్పారపు సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి పనిచేస్తూ విద్యార్థి ఉద్యమాలు, యువజన ఉద్యమాలు, దళిత ఉద్యమాలు చేస్తూ బిఆర్ఎస్ అరాచక పాలనలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ అవినీతిపై పోరాడి నెలల తరబడి జైల్లో గడపడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను దృష్టిలో పెట్టుకోవాలని అప్పటి ప్రభుత్వం తనపై ఎన్నో కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లో జైల చుట్టూ తిప్పారని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ అధైర్య పడకుండా నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కోసం పార్టీ మారకుండా పార్టీలో ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రతిపక్షాలు ఎంత అణిచి వేయాలని చూసిన ఏ ఒక్కరోజు నా పోరాటం ఆపలేదని తెలిపారు.ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ నా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాననీ కింది స్థాయి నుండి ఒక దళిత మాదిగ కుటుంబం నుండి వచ్చిన నాలాంటి వాడికి కాంగ్రెస్ అధిష్టానం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన సందర్భంగా తెలిపారు.

# బీఆర్ఎస్ నేతలపై వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

## ఈటెలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ఈటెల రాజేందర్

## మీడియాతో బీజేపీ నేత మౌటం వెంకటేష్



**జమ్మికుంట, అక్టోబర్ 13 (నినాదం):** మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ నాయకులు ఎంపీ ఈటెల రాజేందర్ పై నియోజకవర్గంలోని కొంతమంది టిఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా గత మూడు రోజుల నుండి దుష్ప్రచారాలు చేస్తున్నారని వారిపై కేసులు నమోదు చేసి విచారణ జరపాలని వీణవంక పోలీసులకు ఫిర్యాదు చేసిన బిజెపి నేత వెంకటేష్. సోమవారం వీణవంక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ, ఈటలను రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విషయాలను సోషల్ మీడియా ద్వారా అసభ్యకరంగా ప్రచారాలు చేస్తూ ఆయన పరువుకు భంగం కలిగే విధంగా టిఆర్ఎస్ నేతలు పోస్టులు పెడుతున్నారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 25 సంవత్సరాలుగా హుజరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది కేవలం ఈటల రాజేందర్ మాత్రమే అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ఆయన నియోజకవర్గానికి వస్తుండడంతో అది జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారాలు చేస్తున్నారని ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే నియోజకవర్గంలో వారిని తిరగనివ్వమని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేకల సమ్మిరెడ్డి దొమ్మాటి రాజమల్లు చొప్పరి సారయ్య కొలిపాక వెంకటేష్ వెంకటస్వామి దాసరపు రాజు లకోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీని అడ్డుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్



**జమ్మికుంట, అక్టోబర్ 13 (నినాదం):** ఓటు చోరిని అడ్డుకుందామని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందామని కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఓట్ చోరీ పేరిట సంతకాల సేకరణ కార్యక్రమం, ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైన హక్కు అని, ప్రజల ఓటుతోనే ప్రభుత్వం ఏర్పడుతుందని, కానీ దేశంలో ఎన్నికల సమయంలో ఓట్లు చోరీ చేయడం, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారని, ఓటు చోరీతో దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలతో దేశ ప్రజలను దయనీయమైన స్థితిలోకి నడుస్తుందని ఆయన విమర్శించారు.ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు అని, కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రజల ఓటు విలువను కాపాడే దిశగా కాంగ్రెస్ పార్టీ ఈ అవగాహన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు.మా లక్ష్యం ప్రతి ఓటరికి తన ఓటు విలువను చేయడం, దాన్ని కాపాడుకోవడం అని, ప్రజాస్వామ్యం బలపడాలంటే ఎన్నికలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగాలన్నారు.అందుకే ఓటు చోరీ ఆపు, ప్రజాస్వామ్యాన్ని రక్షించు అనే నినాదంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఈ అవగాహన సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్ ,వంగ రామకృష్ణ, మేష రాజయ్య, గోరుకుంట్ల స్వామి, మరి వీరారెడ్డి, మూడెడ్ల రమేష్, భోగం సాయిరాం, మేకల సురేష్ ,గుడిశాల పరమేశ్వర్, పెద్ది శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పీఎస్ఆర్ జన్మదిన వేడుకలు

**వెల్గటూర్,అక్టోబర్13(నినాదం న్యూస్):** ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ ఎంపీపీ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలను ఉమ్మడి వెల్గటూర్ మండల వ్యాప్తంగా ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ఎంపీపీ శ్రీనివాస రావు జన్మదినం సందర్భంగా.. ఆయా గ్రామాల్లో అభిమానులు కేక్ కట్ చేసి,పేదలకు మిఠాయిలు పండ్లు పంచుతూ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ..,పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడే వ్యక్తి పీ ఎస్ ఆర్ అని అన్నారు.ఈ సందర్భంగా పీ ఎస్ ఆర్ అభిమానులు మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.



# యూనిసెఫ్ కార్యక్రమాలపై సమీక్ష

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, అక్టోబర్ 13(నినాదం):** యూనిసెఫ్ సహకారంతో రానున్న రోజుల్లో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జిల్లాలో చేపట్టే వివిధ కార్యక్రమాలపై ఆ సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశమయ్యారు. ఈనెల 15న గ్లోబల్ హ్యాండ్ వాష్ డే, స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదు, అంగన్వాడీలు, ఆరోగ్య కేంద్రాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం మెరుగుపరచడం వంటి విషయాలపై ప్రతినిధులతో చర్చించారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదులో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో విజయవంతంగా సాగుతున్న విటమిన్ గార్డెన్ గురించి తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో యూనిసెఫ్ వాష్ స్పెషలిస్ట్ ఆర్లికట్టి వెంకటేష్, కన్సల్టెంట్ ఫణీంద్ర, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా సమన్వయ కర్తలు వేణు, రమేష్ పాల్గొన్నారు.

# వృద్ధ దంపతుల హత్య, హత్యాయత్నం.. నిందితుడి అరెస్టు

## బంగారం, నగదు, మత్తు మాత్రలు, మొబైల్ పోన్ స్వాధీనం

## నగర పోలీస్ కమీషనర్ గౌస్ ఆలాం




**కరీంనగర్, అక్టోబర్ 13(నినాదం):** గంగాధర పోలీసు స్టేషన్ పరిధిలోని గర్షకుర్తి గ్రామంలో ఇటీవల జరిగిన వృద్ధ దంపతులపై హత్యాయత్నం, హత్య కేసులో గంగాధర పోలీసులు కీలక పురోగతి సాధించారని. నగర పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం అన్నారు.సోమవారం రోజున కమీషనరేట్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ, ఈ కేసులో ప్రధాన నిందితుడు కత్తి శివ ను అరెస్టు చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు, నేరానికి ఉపయోగించిన మత్తు మాత్రలను, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.గర్షకుర్తి గ్రామానికి చెందిన గజ్జల శంకరయ్య, అతని భార్య గజ్జల లక్ష్మి అనువారు ఒంటరిగా ఉంటున్నారు.వారి ఇంటికి సమీపంలో ఉండే నిందితుడు కత్తి శివ అనునతను అప్పుడప్పుడు వారికి బయట నుండి మందులు, అవసరము ఉండే ఇంటి సామానులు తెచ్చి ఇచ్చి సహాయపడేవాడు. శివ ఈ మధ్య ఆన్ లైన్ లో బెట్టింగ్ లు, పేకాట లాంటి వాటికి అలవాటు పడి, అప్పులు ఎక్కువ అయి, ఖర్చులు, జల్సాల నిమిత్తం డబ్బులు అవసరము అయి, గజ్జల శంకరయ్య, లక్ష్మి లను చంపి, లక్ష్మి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించాలని పథకం వేశాడు. కానీ వారిని డైరెక్ట్ గా హత్య చేస్తే దొరికిపోయి తనకు శిక్ష పడుతుందని, వారికి తెలియకుండా, వృద్ధులు వాళ్ళకే ఏదో అనారోగ్యం వచ్చి చనిపోయారు అని క్రియేట్, చేసి, వాళు ్ళ చనిపోయిన తరువాత బంగారం దొంగతనం చేయాలన్న ఉద్దేశ్యముతో, ప్లాన్ ప్రకారం హత్య, యత్నం పునుకొన్నాడు అన్నారు. తాను గతంలో ముంబైలో కల్లు దుకాణంలో పని చేస్తున్నప్పుడు, కల్లు దుకాణము యజమాని మత్తు కోసం కల్లులో కలిపే టాబ్లెట్లు ఎవరికి తెలియకుండా దాచుకుని, అక్టోబర్ 7న, శంకరయ్య, లక్ష్మిలకు జ్వరం, జలుబు , దగ్గు, ఒళ్లు నొప్పులు ఉన్నాయని తెలుసుకొని, వారి ఇంటికి తన దగ్గరున్న మత్తు మాత్రలు ఆ వృద్ధుల వద్దకు తీసుకపోయి, ఇవి వేసుకుంటే మీ జ్వరం, జలుబు , దగ్గు, ఒళ్లు నొప్పులు వెంటనే తగ్గుతాయని నమ్మించి, అ ఇద్దరు వృద్ధులు ఒక్కొక్కరు ఆరు మాత్రలు చొప్పున మింగేలా చేశాడు. అవి మింగిన రెండు గంటల తరువాత ఆ ఇద్దరు వృద్ధులు మత్తులోకి అపస్మారక స్తితిలోకి వెళ్లిన తర్వాత, నిందితుడు వారి ఇంటికి వెళ్ళి, లక్ష్మి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించి పరారయ్యాడు. అనంతరం అదే రోజు గ్రామంలోని కట్ల శ్రీనివాసాచారి అనే గోల్డ్ స్మిత్ వద్ద ఆ బంగారాన్ని అమ్మి రూ.1,85,000 నగదు తీసుకున్నట్లు విచారణలో నిందితుడు అంగీకరించాడు. ఆ బంగారం కొన్నటువంటి శ్రీనివాసాచారి వద్ద గతములో కత్తి శివ తన బార్య బంగారు నగలు అమ్మినందున, అతను నమ్మి, ఆ బంగారం కొని, శివకు డబ్బులు ఇవ్వడం జరిగినది. బంగారం వ్యాపారి ఇచ్చిన డబ్బులు శివ తన అప్పులు తీర్చుకోవడం, పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కోసం ఆ డబ్బును ఖర్చు చేసినట్లు తెలిపాడు. అపస్మారక స్థితిలో ఉన్న వృద్ధులు శంకరయ్య, లక్ష్మిని సాయంత్రం ఆసుపత్రికి తరలించగా, అక్టోబర్ 8న శంకరయ్య చికిత్స పొందుతూ మరణించాడు. వృద్ధురాలు లక్ష్మి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉన్నది.నిందితుడు కత్తి శివ మిగిలిన మత్తు మాత్రలను పారేయడానికి వెళ్తున్న సమయంలో పోలీసులకు అనుమా నాస్పదంగా కనిపించి, పారిపోతుండగా పట్టుకున్నారు.అతని వద్ద నుండి, నగదు: రూ. 25000, మత్తు మాత్రలు: 11 బ్లూ కలర్ కవర్ లో గల మత్తు మాత్రలు, దొంగిలించబడిన బంగారం: 20 గ్రాములు 250 మిల్లీగ్రాముల బరువుగల బంగారు పుస్తెల తాడు, టెక్నో ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ సిమ్ కార్డు.తదితర వస్తువులు స్వాధీన పరుచుకున్నామని కమీషనర్ తెలిపారు., అప్పుల కారణంగానే నిందితుడు ఈ దారుణానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడిపై హత్య, దోపిడీ తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించడం జరుగుతుందిని. మొదట అనుమానాస్పద మృతిగా ఈ కేసును నమోదు చేసుకుని, డెటెక్ట్ చేయుటకు ఛాలెంజ్ గా తీసుకున్న పోలీస్ విజయ కుమార్, ఏసిపి రూరల్ ఆద్వర్యంలో, ప్రదీప్ కుమార్, ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్, చొప్పదండి, వంశీకృష్ణ, ఎస్ఐ ఆఫ్ పోలీస్ గంగాధర, చారి హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లు జంపన్న అరవింద్ లను కమిషనర్ అభినందించినారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
14 అక్టోబర్ 2025
ninadam.in

# అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 13(నినాదం) :** మండల ప్రత్యేక అధికారులు మండలాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇంకా ప్రారంభించని ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటినీ వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, ముఖ్యంగా అకాల వర్షానికి దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు.ప్రత్యేక అధికారులు అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలలను తనిఖీ చేయాలని, అలాగే మండల స్థాయిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులను సైతం పర్యవేక్షించాలని చెప్పారు. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించి నమోదును పెంచాలని డీఈవో బిక్షపతిని ఆదేశించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మిస్తున్న వికలాంగుల ధ్రువపత్రం జారీ కేంద్రం పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. ఇటీవల కాలంలో గుండె జబ్బులతో అనేకమంది మరణిస్తున్నారని, ఇందుకు గాను వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా సిపిఆర్ పై అవగాహన శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ను ఆదేశించారు .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఆర్ పై అవగాహన కై ఈ నెల 13 నుండి 17 వరకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఆయా శాఖల ద్వారా అవసరమైన వారి పేర్లను పంపిస్తే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సిపిఆర్ ప్రాధాన్యత ,గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ద్వారా ప్రథమ చికిత్స అందించే అంశంపై రూపొందించిన ప్రతిజ్ఞను సమావేశానికి హాజరైన వారందరితో చేయించారు. ఈ నెల 24 లోగా జిల్లాలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు పంపించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లా అధికారులతో కోరారు .మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ పి డి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

# రేపటి బంద్ 18కి వాయిదా..

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ అక్టోబర్13 (నినాదం):** రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ రేపు బందుకు పిలుపునిచ్చిన బీసీ సంఘాలు 18 కి వాయిదా వేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని బీసీ సంఘాలు. J,A,C ఏర్పడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తరహాలో బీసీల ఉద్యమం ఉండబోతా ఉంది ధర్నాలు ,రాస్తారోకోలు ,దీక్షలు , రహదారులపై ఉంటా వార్పు కార్యక్రమాలు నిర్వహించేలా జేఏసీ నిర్ణయం తీసుకుంది కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ నాయకులు అందరూ కూడా ఉమ్మడిగా కదం తొక్కి కథలాల్సిన అవసరం ఉందన్నారు అగ్నిగుండంగా మారుతుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.. జక్కా నాగేశ్వరరావు, సురేష్ యాదవ్, పట్టేటి రమేష్, సతీష్, రాజారాం, పరమేష్, వంశీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం



**కోదాడ, అక్టోబర్ 13(నినాదం):** తెలంగాణ శబరిమల పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో ఆరవ రోజు సోమవారం 280 మంది అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించే దాతలు 9848220717 నెంబర్ కు సంప్రదించాలని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు కోరారు. 58 రోజులపాటు నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప మాలదారులకు అండగా ఉందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, కొండపల్లి కిషన్ రావు,గాదం లింగయ్య, పి. నరసింహారావు, , వట్టి కృష్ణయ్య,అల్లెబోయిన కోటయ్య,గాదం శ్రీను,సంగబోయిన ఉపేందర్ సిహెచ్ రామకృష్ణ, తదితర స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## ఎమ్మెల్యే వేముల వీరేశం



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 13 (నినాదం):** అకాల వర్షాల కారణంగా తడిచిన ధాన్య పు గింజను తొందరగా కొనుగోలు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అభయమిచ్చారు. సోమవారం.ఆకాల వర్షం కారణంగా రామన్నపే ట మండలంలోని దుబ్బాక, ముని పంపుల, పల్లివాడ గ్రామల్లో తడిచి న వరి ధాన్యాన్ని సోమవారం పరిశీ లించారు. మాట్లాడు తూ రైతుల సమస్యలను అడిగి తె లుసుకొని దైర్యం చెప్పారు.ప్రభుత్వ పరంగా ధాన్యం కొనుగోళ్లను వేగ వంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఆకస్మాత్తుగా 10 సె.మీ వర్షంపాతం కారణంగా ధాన్యం తడిచిందని, ప రిస్థితి తెలిసిన వెంటనే అధికారుల తో కలిసి పంట నష్టం పరిశీలించ డం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో వర్షాలు ఇంక ఎ క్కువగా ఉంటాయని వాతావరణ శాఖ వెల్లడిస్తున్న కారణంగా రైతు లు జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు.ఎవ రూ అధైర్య పడవద్దని,మీ ధాన్యం కొనుగోలు అయే వరకు జాగ్రత్త ప డండని రైతులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహసిల్దార్, వివిధ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు రైతులను పరామర్శించారు.

# పైరవీ లేని సేవలు వినియోగించుకోవాలి

## ఎస్పీ కిరణ్ ఖరే

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వివిధ సమస్యలపై ప్రజలు ఎలాంటి పైరవీలు, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి 12 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు.



# ప్రతిఒక్కరూ భీమా కలిగి ఉండాలి


## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 13(నినాదం) :** వాహనాల ద్వారా స్వల్పకాలిక పనులు చేసే వారందరూ జీవిత బీమా సౌకర్యాన్ని కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాటి అన్నారు. ఇందుకుగాను వివిధ బ్యాంకులు 2 లక్షల రూపాయల వరకు వివిధ రకాల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నాయని, సంవత్సరానికి కేవలం 20/- రూపాయలు చెల్లిస్తే బీమా వర్తిస్తుందని తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లా అధికారులతో ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా ఇటీవల కాలంలో స్వల్పకాలిక కార్మికుల సంఖ్య పెరిగిపోతున్నదని, ప్రత్యేకించి అమెజాన్, జొమాటో, ఫ్లిప్ కార్ట్ ,తదితర సంస్థలలో వాహనాల పై పనిచేసేవారు, డెలివరీ చేసేవారు అలాగే డ్రైవర్లు, కార్మికులు వీరందరూ ప్రమాదవశాత్తు మరణించినా లేదా అంగవైకల్యం పొందినా బీమా సౌకర్యాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. ఇందుకుగాను 20 /- రూపాయల ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని, మరణిస్తే రెండు లక్షల రూపాయలు, అంగవైకల్యం కలిగితే లక్ష రూపాయల జీవిత బీమా అందుతుందన్నారు . రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ గుగులోతు రవి వైద్యాధికారి



**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 13(నినాదం):** వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రవి తెలిపారు.ఈ రోజు మరిపెడ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అబ్బాయిపాలెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలనా పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు అదేవిదంగా దోమల నిర్మూలన సీజనల్ వ్యాధుల పై తగిన సూచనలు సలహాలను సూచించారు. పరిసరాల పరిశు భ్రత, వ్యక్తిగత పరిశుభ్రత మురుగు కాలువల్లో మురుగునీరు నిల్వ కుండ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ సందర్బంగా మురుగు కాలువల్లో మురుగునీరు ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయ్యాలన్నారు దోమల వల్ల మలేరియా, చికెన్ గునియా,డెంగ్యూ,మలేరియా,వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ కోసం సర్వే నిర్వహించి ఆంటీ లారెల్ నీటి తొట్లలో టైర్లు,కూలర్లు,ప్లాస్టిక్ కంటెయినర్లు నీరు నిల్వ లేకుండా చేయాలన్నారు.ప్రతి ఒక్కరు కూడా సీజనల్ రోగాలపై అప్రమత్తంగాఉండి, రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.అదేవిదంగా బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులకు ప్రతి నెల పరీక్షించి ఆన్లైన్ చేసి మందులు పంపిణి చేయాలన్నారు.ఈ కార్యక్రమం సూపెర్వైసోర్ మాధవి, తరణి, విజయ, ఆశ జ్యోతి పాల్గొన్నారు.

# బొగ్గు టిప్పర్ ట్రాన్స్ పోర్ట్ చార్జీలు వెంటనే పెంచాలి

కొయ్యూరు ప్రధాన రహదారిపై బొగ్గు టిప్పర్ యజమానుల ధర్నా

ఒక్కో టిప్పర్‌కు వచ్చే కిరాయి మెయింటనేన్స్, డీజిల్ ఖర్చులకు చాలడం లేదు

ట్రాన్స్‌పోర్ట్ యజమానులు స్పందించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని వెల్లడి



**మల్హర్, అక్టోబర్ 13 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీ బ్లాక్ 01 నుండి కెటిపిపి చెల్పూర్ పవర్ ప్లాంట్ కు బొగ్గు రవాణా చేస్తున్న బొగ్గు లారీ టిప్పర్ల కిరాయి చార్జీలు వెంటనే పెంచాలని మల్హార్ రావు మండల టిప్పర్ అసోసియేషన్ యజమానులు ఆదివారం మండలంలోని కొయ్యూర్ ప్రధాన రహదారి పై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తాము ఎనిమిదేళ్ళుగా బొగ్గు రవాణా చేస్తున్నామని తెలిపారు. పెరిగిన డీజిల్, మెయింటనేన్స్, డ్రైవర్ జీతాలకు అనుగుణంగా కిరాయిలు పెంచాలని ఎన్నోసార్లు కోరినప్పటికి ట్రాన్స్ పోర్ట్ యజమానులు పెడ చెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిచర్లలో భూములు కోల్పోయి ఉపాది లేక మోటార్ ఫీల్డ్ ఎంచుకున్న మాకు ఎనిమిదేళ్ళుగా చార్జీలు పెంచక ఇచ్చే కిరాయిలు గిట్టుబాటు కాకా అప్పుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో టిప్పర్ యజమాని నెల నెలా ఈఎంఐ కట్టలేక భార్య పిల్లలను పోషించలేక రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఒక్కో టిప్పర్ కు వచ్చే కిరాయి ఖర్చులు, మెయింటనేన్స్ డీజిల్, డ్రైవర్ జీతాలు చాలక ఇబ్బందులు పడుతున్నామని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ చార్జీలు పెంచక మా పొట్టలు కొడుతూ ఇబ్బందులకు గురి చేస్తు రోడ్డున పడే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ట్రాన్స్ పోర్ట్ యజమానులతో పాటు అధికారులు, ప్రభుత్వం, ఏఎమ్మార్, జెన్కో అధికారులు తమ సమస్యల పరిష్కరించే విధంగా చొరవ తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు.

# అభివృద్ధి, సంక్షేమంపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

అనుమతి లేకుండా ఏ అధికారి సెలవుపై వెళ్లొద్దు

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తప్పవు

సమీక్షలో కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరు, విద్యా సంస్థలు, వసతి గృహాలు, అలాగే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి అనంతరం సిబ్బంది బయో మెట్రిక్ హాజరు నమోదు, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పర్యవేక్షణ, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన, ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు వినియోగం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖాధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవులలో వెళ్లరాదని సూచించారు. సెలవు కొరకు మెసేజి చేయడం, టప్పాలో సెలవు దరఖాస్తు పంపడం చేయొద్దని నేరుగా కలిసి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ అధికారి సెలవులో వెళ్లారో, ఫీల్డ్ కు వెళ్లారో తెలియడం లేదని పేర్కొన్నారు. అలాగే అన్ని శాఖల సిబ్బంది బయోమెట్రిక్ నమోదును ఆధారంగా తీసుకుని వేతనాలు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. హాజరు సక్రమంగా ఉండేలా ప్రతి అధికారి పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పాఠశాలలు, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులకు సందించే ఆహారం, వసతి, పరిశుభ్రత అంశాలను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, ప్రజలకు అందే ప్రయోజనాల సమీక్ష, ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని, అందరూ సమయపాలన, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన స్పష్టంచేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించండి





## కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 13 (నినాదం):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్ రంజిత్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణితో సహా సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నేటి ప్రజావాణికి మొత్తం 34 ఫిర్యాదులు వచ్చాయని, ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తులసమ్మ దశదిన కర్మలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**నల్లబెల్లి అక్టోబర్ 13 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మూడు చెక్కులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బొమ్మిడి శివరెడ్డి బాపమ్మ బొమ్మిడి తులసమ్మ అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఆమె దశదిన కర్మ కార్యక్రమం గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి హాజరై, మరణించిన తులసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. డా. సారంగపాణి మాట్లాడుతూ తులసమ్మ మానవతా విలువలను గౌరవించిన గొప్ప మహిళ. ఆమె కుటుంబం గ్రామంలో అందరితో సఖ్యతగా ఉండేది. వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సపావత్ దేవ్ నాయక్, మాజీ సర్పంచ్ కరివేదుల వెంకట్ రెడ్డి, తంగెళ్ళ నిర్మల, చిట్యాల సీతారాం రెడ్డి, ముదిరెడ్డి సతీష్ రెడ్డి, బొమ్మిడి రాజు, బొమ్మిడి వెంకన్న, పెన్‌రెడ్డి తిరుమల్ రెడ్డి, వెన్నం అశోక్ రెడ్డి, బానోతు సాయిలు, బొమ్మిడి కొమురరెడ్డి, ముదిరెడ్డి వెంకన్న తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొని నివాళు లర్పించారు.

# అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకెళ్తా..

## మాలమహానాడు నియోజకవర్గ ఇంచార్జీ రాజన్న



**మహాముత్తారం, అక్టోబర్ 13 (నినాదం):** నియోజకవర్గంలోని దళిత సామాజికవర్గాలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో ముందుంటానని, బారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ ఆలోచన విదానాన్ని ముందుకు తీసుకెళ్తానని మాలమహానాడు నియోజకవర్గ ఇంచార్జీ కందుగుల రాజన్న అన్నారు. సోమవారం మహాముత్తారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజన్నను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అగ్రవర్ణ పార్టీలు దళితులను విడగొట్టి పాలించే అలోచన చేస్తున్నారని దానిని మన దళితులు అర్ధం చేసుకొని అందరూ కలిసికట్టుగా వుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాల మహానాడు నాయకులు లింగమల్ల సదువలి రావ్, మహిళా నాయకులు రమాదేవి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు, ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, మండల నాయకులు రేవెల్లి లక్ష్మణ్, లింగమల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# గాడిపెల్లి దేవకమ్మకు నివాళులు



**డోర్నకల్/మరిపెడ, అక్టోబర్ 13(నినాదం):** మహబూబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రానికి చెందిన పాత్రికేయులు గాడిపెల్లి మధు,గాడిపెల్లి శ్రీహరి,యాదగిరి,శేఖర్ లా మాతృమూర్తి మృతి చెందగా కిసాన్ పరివార్ సేవా సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ గణపారపు హరిబాబు,మండల కోఆర్డినేటర్లు శంకర్ నాయక్,విష్ణు నాయక్,గణేష్,వెంకటరమణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గాడిపెల్లి దేవకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# బాధితుడిని అరెస్టు చేయాలి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 13 (నినాదం) :** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి మీద జరిగిన అమానుషమైన దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. నిరసిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ నిరసన ప్రదర్శనను నిర్వహించి, ధర్నా చేపట్టడం జరిగింది. పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ‘ పద్మశ్రీ’ మందకృష్ణ మాదిగ గ మాట్లాడుతూ.ఈ దేశంలోని అన్ని వ్యవస్థల్లో అత్యున్నతమైన వ్యవస్థ సుప్రీంకోర్టు కాగా,ఆ సుప్రీంకోర్టుకు నేతృత్వం వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద అమానుష పద్ధతిలో దాడి చేయడం అనేది దేశ ప్రజలందరికీ తీవ్రమైన ఆగ్రహాన్ని కలిగించిందని అన్నారు. ఈ దాడిని భారతీయులెవరు సహించరని ప్రధానమంత్రి మోడీ స్పష్టం చేశారని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు.75 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా సుప్రీంకోర్టు ఉద్యోగాలలో ఎస్సి, ఎస్టీ బీసీలకు గవాయ్ రిజర్వేషన్లను కల్పించారు. ఖజురహో విష్ణుమూర్తి విగ్రహాలకు సంబంధించిన కేసు విషయంలో గవాయి ఏదో వ్యాఖ్యలు చేశారని కారణాలు చెబుతున్న వారికి మిగతా దైవత్వానికి సంబంధించిన కేసులలో జడ్జిలు చేసిన కామెంట్లకు ఎందుకు స్పందించలేదో ఆలోచించాలని అన్నారు. రామ జన్మభూమి, అయోధ్య కేసు విషయంలో హిందూ మత విశ్వాసాలు కలిగిన జడ్జిలే ఆధారాలు కావాలని రాముడు పుట్టిన స్థలం మీద వివాదాస్పదంగా వ్యాఖ్యలు చేస్తే కనీసం దానిపై ఎవరు నోరు మెదపలేదని అన్నారు. రాముని వంశం గురించి కూడా జడ్జీలు వ్యాఖ్యానిస్తే దానిపై కూడా ఎవరు స్పందించలేదని అన్నారు. కానీ ఖజురాహో విగ్రహాల కోసం దేవున్నే ప్రార్థించాలని చెప్పిన గవాయ్ దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందనేది ముమ్మాటికీ నిజ0.ప్రజాస్వామ్యం అంటే ఎవరికి గిట్టదో ,అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అంటే ఎవరికి గిట్టదో, రిజర్వేషన్లు అంటే ఎవరికి గిట్టవో ఆశక్తులే ఈ దాడులకు తెగబడుతున్నారు. ఈనెల 17న అన్ని మండల కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహిస్తామని. ఈనెల 22న హైదరాబాదులో లక్షలాది మందితో చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు జానకి రామయ్య చౌదరి, మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ, ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ, ఎస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైల మాదిగ, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు కూరపాటి కమలమ్మ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ, నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ దేవయ్య మాదిగ, నల్లగొండ పట్టణ అధ్యక్షులు మాసారం వెంకన్న, జిల్లా నాయకులు ఎరసాని గోపాల్ మాదిగ, గాదె రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# సరస్వతి నిలయంగా మంథని అభివృద్ధి

**45 కోట్లతో మంథని కి నూతన ఏ.టి.సి మంజూరు**
**కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి 10 కోట్ల మంజూరు**
**ఏటీసీ విద్యార్థులకు ప్రతి నెలా 2000 రూపాయల స్కాలర్ షిప్**
**మంథని క్యాంపు కార్యాలయంలో సీ.ఎం.ఆర్.ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు**



**మంథనిటౌన్, అక్టోబర్13 (నినాదం):** సరస్వతి నిలయంగా మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. సోమ వారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రామగిరి ,కమాన్పూర్, మంథని ,ముత్తారం మండలాలకు సంబంధించి 87 మంది లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు, 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి వారంలోనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని అన్నారు. వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వ ఉద్యోగులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సకాలంలో వేతనాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే చెక్కులు, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు అమలు ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని పేద ప్రజలను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి రికార్డు స్థాయిలో నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించే దిశగా ఐటిఐ కేంద్రాలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని అన్నారు. ఏ.టి.సి కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఇటీవలే కాటారం లో 35 కోట్ల రూపాయలతో ఏటిసి ప్రారంభించామని మంత్రి తెలిపారు. 45 కోట్ల రూపాయల ఖర్చు చేసి మంథని పట్టణంలో నూతనంగా ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సరస్వతి నిలయంగా మంథని నియోజక వర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడ ఏ.టి.సి కేంద్రం ఏర్పాటు కాబోతుందని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రి కి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ సెంటర్, రైతు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. యువతకు మార్గదర్శకం చేసేందుకు ఏ.టి.సి సెంటర్ ఏర్పాటు కాబోతుందని అన్నారు.మంథని ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టణంలో వివిధ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. పట్టణంలో నిర్మించే కమ్యూనిటీ హాల్స్ మంథని ప్రజలు ఎవరైనా ఉపయోగించుకోవచ్చని అన్నారు. మంథనీ పట్టణ హెడ్ క్వార్టర్ లో 30 కోట్ల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు వేసామని, అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ నిర్మాణానికి కోటి రూపాయలు,మున్నూరు కాపు భవనానికి 60 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. మధుర పోచమ్మ ఆలయ అభివృద్ధికి 25 లక్షల, వినాయక మండపం 10 లక్షలు, మహా లక్ష్మి దేవాలయానికి 10 లక్షలు, మహిళా భవనానికి 50 లక్షల కేటాయించామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు రిక్రియేషన్ అయ్యేందుకు 50 లక్షల మంజూరు చేశామని అన్నారు. పేద ప్రజల ఇంట్లో వివాహాల సమయంలో ఇబ్బందులు కాకుండా ఉండేందుకు కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని అన్నారు..కమిటీ హాల్స్ నిర్మాణానికి అవసరమైన భూమి ఎంపిక చేసిన త్వరగా టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఏటీసీ కేంద్రంలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతినెల 2000 రూపాయలను స్కాలర్షిప్ అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన విజయవంతం చేయండి

**పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు**



**సుల్తానాబాద్, అక్టోబర్ 14 (నినాదం):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు జిల్లా పర్యటనను విజయ వంతం చేయాలని పెద్దపల్లి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా ప ర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం 9:30 కు ట్రైన్ ద్వారా మంచిర్యాల రైల్వేస్టేషన్కిచేరుకొ ని, వేమన పల్లి మండల బిజెపి అధ్యక్షులు మధు కర్ కుటుంబాన్ని పరా మర్శిస్తారని అన్నారు. అ నంతరం రామగుండం సిపి ని కలుస్తారని పేర్కొ న్నారు. రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం పలక డానికి బిజెపి శ్రేణులుఅధిక సంఖ్యలోరామగుం డం కమిషనరేట్ కార్యాలయం వద్దకు 12 గం టలకు చేరుకొని విజయవంతం చేయాలని ఆ యన కోరారు.

## గాయపడ్డ విద్యార్థికి పరామర్శ



**ధర్మారం, అక్టోబర్ 13 నినాదం :**మండల కేంద్రానికి చెంది న చిలుముల సాయిచరణ్ ఈనెల 11న తన తండ్రి బైక్ ఫంక్షర్ అయినందున దానిని ఫంక్షన్ చేయించడానికి తోసు కుంటూ మెకానిక్ షెడ్ కు వెళ్తున్న క్రమంలో రోడ్డుపైన పోలీస్ స్టేషన్ వైపు నుండి రాజారాంపల్లి వైపు వెళ్తున్న మంథని పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాజేందర్ అతివేగంగా వచ్చి బైకు ను డి కొట్టగా, విద్యార్థి గాయాలు పాలైన క్రమంలో ఆయనను వెంటనే కరీంనగర్ ఆరోగ్య ఆసుపత్రికి చేర్పించి, ఈరోజు డిశ్చార్జి కాగా బాధితుడు ఇంటికి వచ్చిన క్రమంలో ఆయనను ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ దార మధు ఈరోజు బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

## జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్13(నినాదం):**జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరితగతిన ఆరు నెలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం అవుతున్న జడ్పీ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని, నిర్దేశిత గడువు ఆరు నెలల లోగా నిర్మాణ పనులు పూర్తి కావాలని అన్నారు.జెడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ నరేందర్,ఈ.ఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, తహశీల్దార్



రాజయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 13 (నినాదం):**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు,ట్రైనీ డిప్యూటి కలెక్టర్ బనావత్ వనజ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## కదంబపూర్‌లో అదనపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**యూనియన్ నాయకులు కడారి సునీల్**
**పీఏసీఎస్ సీఈవో సంతోష్ కు వినతి పత్రం**



**సుల్తానాబాద్, అక్టోబర్ 13(నినాదం):** సుల్తానాబాద్ మండలం కదంబ పూర్ గ్రామంలో అదనపు వరి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ఏర్పా టు చేయాలని సుల్తానాబాద్ పిఎసిఎస్ సీఈవో సంతోష్ కు యూనియన్ నాయకుడు కడారి సు నీల్ రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కదంబపూర్ గ్రామంలోని అధికంగా వరిసాగుచేస్తున్ననేపథ్యం లో అదనపు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం రాజీవ్ నగర్ లో ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో సంబంధిత జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రంఅందజేశామని అన్నారు. అలాగే జిల్లా మా ర్కెట్ అధికారి, సుల్తానాబాద్ సహకార సంఘం సీఈవో సంతోష్లకు వినతిపత్రం సమర్పించామని అన్నారు.ఈ కార్యక్రమంలో గోస్కుల రాజయ్య గోస్కుల కొమురయ్య, గోస్కుల కొమురయ్య మీ సా సంతోష్, మీస రాజయ్య, రాజయ్య,తొంటి బీ రయ్య,గోస్కుల తిరుపతి కరే గంటయ్య గోస్కుల తిరుపతి గోసుకుల జగ్గయ్య గోసుకుల ఐలయ్య, శంకర్,ఓదేల్,తొంటి మల్లయ్య తిరుపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13(నినాదం) :** జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో చేపట్టిన రహదారులు, కల్వర్టులు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాల నిర్మాణాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, త్రాగునీరు, బాలికల మూత్ర



శాలల నిర్మాణాలు, ప్రహరీ గోడలు, అదనపు గదుల నిర్మాణం, భవనాల మరమ్మత్తులు పనుల ను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి భవనం నిర్మా ణాన్ని డిసెంబర్ మాసంతంలోగా పూర్తి చేయాలని సూచించారు. రోడ్లు భవనాలు శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారుల సమన్వయం తో పనులు పూర్తి చేయాలని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. రహదారులు, కల్వర్టుల మరమ్మతులకు నివేదిక అందించాలన్నారు. జిల్లాలో అభివృద్ధి పనులలో స్థల సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత తహసిల్దారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షాకాలం ముగిసినందున పనులను కొనసాగించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతరలో మంజూరైన వంటశాల, బాలికల మూత్రశాలల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆయా శాఖల పరిధిలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరావు, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి దూరంగా ఉండాలి

**ఎస్పీ డా.జి.జానకి షర్మిల కీలక దిశానిర్దేశం**

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 13 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ ప్రధానాధికారి (డీజీపీ) శివధర్ రెడ్డి ఐపీఎస్ విధి నిర్వహణలో ఉన్న పోలీసులందరికీ నిర్దేశించిన నూతన కార్యాచరణ మరియు అత్యంత ముఖ్యమైన ప్రాధాన్యతలను జిల్లాలోని పోలీసులందరికీ కూలంకుషంగా చేరవేసేందుకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ జిల్లా ప్రధాన కార్యాల యంలో ఒక ప్రత్యేక సెట్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ పోలీసింగ్‌కు నాలుగు మూల స్తంభాలైన 'న్యాయం దృఢత స్నేహం వృత్తిపరమైన నిబద్ధత' అనే సూత్రాలతో నడుస్తూ, సమాజం నాకు భయం లేకుండా జీవించే, త్వరిత న్యాయం అందించే వ్యవస్థను నిర్మించాలని ఉద్ఘాటించారు. మన లక్ష్యం కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాదని, ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించడం, వారు రక్షించబడినవారుగా, గౌరవించబడినవారుగా భావించేలా చేయడమేనని తెలియజేశారు. సమర్థవంతమైన పోలీస్ వ్యవస్థకు పునాది అయిన ప్రాథమిక పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని, అదే సమయంలో డేటా ఆధారిత పోలీసింగ్, సైబర్ సామర్థ్యాల పెంపు వంటి సాంకేతికత మరియు ఆధునీకరణ అంశాలపై దృష్టి సారించి దేశంలో అగ్రగామిగా నిలవాలని ఆదేశించారు. పేదలు, బలహీన వర్గాల ప్రజలు తమ సమస్యలతో దూర ప్రాంతాల నుండి, ఖర్చు పెట్టుకుని పోలీస్ సహాయం కోసం వస్తారని, వారి బాధలను సహనంతో విని, తక్షణమే న్యాయమైన పరిష్కారం అందించడం మన ప్రధాన బాధ్యతగా గుర్తు చేశారు. పోలీస్ శాఖ ప్రతిష్టను, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే అవినీతి చర్యల నుండి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, నిజాయితీ, పారదర్శకత, వృత్తిపరమైన నైతిక విలువలతో పోలీస్ వ్యవస్థకు గౌరవం తీసుకురావాలని గౌరవం తీసుకురావాలని ఎస్పీ జానకి షర్మిల జిల్లా పోలీసు సిబ్బందికి గట్టిగా దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా, పోలీస్ స్టేషన్లలో సివిల్ వివాదాల పరిష్కారం అస్సలు చేయవద్దని ఆమె స్పష్టం చేశారు. ప్రతి ఎఫ్ఐఆర్, ప్రతి అత్యవసర కాల్, దర్యాప్తు చేసే ప్రతి కేసు కూడా ప్రజల పట్ల మన నిబద్ధతను పటిష్టం చేయాలని, ప్రజల నమ్మకమే తమ గొప్ప బలం అని పేర్కొన్నారు. మన ప్రవర్తన యూనిఫార్మ్‌కు గౌరవం తీసు కురావాలి, ప్రభుత్వానికి గర్వాన్ని కలిగించాలి,



సమాజానికి శాంతిని అందించాలి అని పేర్కొం టూ, అద్భుతమైన పోలీసింగ్‌ను ప్రజలకు అందిం చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాన్ఫరెన్స్ లో జిల్లాలోని అదనపు ఎస్పీ లు ఉపేందర్ రెడ్డి, అవినాష్ కుమార్, రాజేష్ మీనాతో పాటు అన్ని పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐల నుండి హెూం గార్డుల వరకు అందరూ పాల్గొన్నారు.

## పోషకాహారమే ఆరోగ్యానికి రక్ష

**ఐసీడీఎస్ సూపర్ వైజర్ బ్లాండీనా**



**ధర్మారం అక్టోబర్ 13 నినాదం :** మండలంలోని పత్తిపాక గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా తల్లులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పోశాఖహారం పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి అతిధిగా హాజరయ్యారు. ఐసిడి యస్ సూపర్వైజర్ బ్లాండినా మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోంది.అయినప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనత, బరువు లోపాలు బయటపడుతూనే ఉన్నాయన్నారు.వీటికి చెక్‌పెట్టి, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ సెప్టెంబరు నెలను పోషణ మాసోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు.పోషకాహారం శారీరక, మానసిక ఆరోగ్యానికి చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది శరీరానికి అవసరమైన శక్తిని, పెరుగుదలను, విధులను నిర్వర్తిం చడానికి సహాయపడుతుందనీ, సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటాయనీ, రోగనిరోధక శక్తి పెరుగి జీర్ణక్రియ మెరుగుపడుతుందని అన్నారు. పోషకాహార లోపం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని కావున తల్లులు బాలింతలు, గర్భిణులు సహజసిద్ధంగా లభించే పండ్లు, తాజా కూరగాయలు తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా అందరితో పోషణమాసం ప్రతిజ్ఞ చేయించి చిన్న పిల్లలకు అన్నప్రాసన చేయించుట జరిగింది. అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న తో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించుట జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,ఎం.ఎల్.హెచ్.పి శ్రీలత, ఏ.ఎన్.ఎం. లక్ష్మి,అంగన్వాడీ టీచర్లు ఎన్.వరలక్ష్మి, ఏ.వినోద,టి.పద్మ, ఏ.దేవేంద్ర,ఆశా కార్యకర్తలు జలజ, సరిత, గంగాదేవి, బాలింతలు, తల్లులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

## చదరంగ పోటీలలో ఐపీఎస్ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

**అభినందించిన ఐపీఎస్ అధినేతలు కృష్ణప్రియ సంజీవ్ కుమార్**



**సుల్తానాబాద్, అక్టోబర్ 13(నినాదం):** పెద్దపల్లి జిల్లా స్థాయి చదరంగ పోటీలలో ఐపిఎస్ పాఠశాల విద్యార్థిని మంచి ప్రతిభ కనబరిచి ఉ మ్మడి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. స్కూల్ గే మ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆ ధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా స్థాయి చదరంగ పో టీలు శనివారం ఎలిగేడు మండల కేంద్రంలోని ప్ర భుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చారు.ఈ పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎ నిమిదవ తరగతి విద్యార్థిని 14 సంవత్సరాల బాలికల విభాగంలో ఏ.అన్విత బ్రాంజ్ మెడల్ సాధించి ఉమ్మడి జిల్లాకు ఎంపికయ్యారు.ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యా ర్థినిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనా రాయణ, శివ సతీష్ మమత పాల్గొన్నారు.

## వందేళ్ళ వారసత్వ ఆస్థి కబ్జాకు యాత్నం

**అధికారులు న్యాయంచేయాలని బాధితులగోడు**




**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్13 (నినాదం):** తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన వందేళ్ళ ఆస్థిని దౌర్జన్యంగా కాజేయ్యాలని చూస్తున్న వారి నుండి కాపాడి తమకు న్యాయం చేయాలని బాధితులు గోడు వెళ్ళబోసుకున్నారు.సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారసురాళ్ళు నాగుల విజయకుమారి,గోషిక సరోజ,గోషిక పుష్పలత మాట్లాడుతూ,పెద్దపల్లి పట్టణం రాజీవ్ నగర్లో తమకు చెందిన విలువగల ఇంటితో కూడిన భూమి ఉందని,జంగం దేవేందర్ రెడ్డి అనే వ్యక్తి రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తమ ఇంటినికూల్చి భూమిని ఆక్రమించుకునే ప్రయత్న చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటి పక్కనే ఉన్న వేరే సర్వే నంబరులో భూమిని కొనుగోలు చేసిన దేవేందర్ రెడ్డి,మా ఇల్లు భూమిని సైతం అందులో కలుపుకోవడాని చూస్తున్నాడని పేర్కొన్నారు.ఇదే విషయమై మున్సిపల్,పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని,దీంతో ప్రజావాణిలో కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు వారు వివరించారు.దళితులమనే కారణంతో తమభూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్న జంగం దేవేందర్ రెడ్డికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని బాధితులు ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తమభూమిని తమకు ఇప్పించాలని కోరారు.ఈ సమావేశంలో చింతల స్వామీదాస్, బుస్స సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13(నినాదం) :** నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికా రులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో పేదలకు ఇండ్ల మంజూరు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, లబ్ధిదారులతో మాట్లాడి పనులు ప్రారంభించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేసిన వారి ఖాతా లలో నిధులు విడతల వారీగా జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్లాబ్ స్థాయి వరకు పూర్తయిన ఇండ్లను ప్రారం భించడానికి సిద్ధం చేయాలన్నారు. మండల కేంద్రాలలో ఆదర్శ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 2 వేల 167 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, ఇండ్లను డిసెంబర్ మాసంతంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో ఇండ్ల నిర్మాణం పనులను మరింత వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి. వేణుగోపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని సంబంధిత శాఖాధికారులకు తక్షణ పరిష్కారానికి ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకోవాలని, సమయానికి చర్యలు తీసుకుని నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని ఉప కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైశ్యలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలి

**ఆర్యవైశ్య మహాసభ**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 13 (నినాదం):** వైశ్యులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని, అన్ని రాజకీయ పార్టీలు వైశ్యులు రాజకీయంగా ఎదిగేందుకు సహకరించాలని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జనరల్ స్థానాల్లో వైశ్యులకు ప్రాధాన్యత కల్పించాలని, వర్గాలతో పాటుగా వైశ్యులకు కూడా రాజకీయంగా ఎదిగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీలకు అతీతంగా పోటీ చేయదలచిన వైశ్య సోదరులకు ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారిని గెలిపించుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. అన్ని పార్టీలతో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు చర్చించి వైశ్యులకు ప్రాధాన్యత లభించేలా చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ కోరారు.

## టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను
# సిద్ధం చేసేలా ఏటీసీ ఏర్పాటు

**తుమ్మల నాగేశ్వర రావు**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 4 ఏటీసీ సెంటర్లు ఏర్పాటు**

**ఖమ్మం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 13 (నినాదం):** రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏ.టి.సి. ని ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి సోమవారం ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు



దక్కాలంటే రొటీన్ గా ఉన్న ఐటిఐ కోర్సులు కాకుండా ప్రస్తుత పరిశ్రమల అవసరాల ప్రకారం నైపుణ్య కోర్సులను డిజైన్ చేయించి ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు ప్రపంచీకరణలో జరిగే మార్పులకు అనుగుణంగా ఏటీసీ కోర్సులు డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మన యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక కేంద్రంలో అందించే కోర్సులను పూర్తి చేసే ముందే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించేలా టాటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. నిర్వీర్యమైన ఐటిఐలను యువత కు ఉపయోగపడే విధంగా ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. యువతకు ప్రపంచంలో ఎక్కడైనా బ్రతికే శక్తి సామర్థ్యాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ కు ప్రాధాన్యత కల్పించారని అన్నారు. ప్రస్తుతం ఏసీ లకు చాలా డిమాండ్ ఉందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రపంచం చూస్తుందని, దానికి సంబంధించిన మెకానిక్స్ లో మనం నిష్ణాతులం కావాలని మంత్రి అన్నారు. రాబోయే సాంకేతికతకు మన యువతను సిద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. యువత ఉపాధి కోసం చూడకుండా నైపుణ్యం సంపాదిస్తే పరిశ్రమలు మన వెంట వచ్చి మంచి వేతనాలు అందించి ఉపాధి కల్పిస్తారని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డిమాండ్ తగ్గిపోయిందని, అక్కడ ప్రాక్టికల్స్ పరిజ్ఞానం తక్కువగా ఉండటం, కోర్సులు అప్ డేట్ కాకపోవడం వల్ల బీటెక్ చదివినా కూడా ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు సరిపోవడం లేదని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు మంచి నైపుణ్యాలు అందించాలని లక్ష్యంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఖమ్మం, మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాలలో 4 ఏ.టి.సి. లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలకు అవసరమైన ఉపాధి ట్రైనింగ్ శిక్షణ విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏటీసీ కేంద్రంలో ఉన్న కోర్సుల ద్వారా ప్రపంచంలో ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉంటాయో విద్యార్థులకు వివరించేలా డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల కన్నా మెరుగైన నైపుణ్య కోర్సులు ఏటిసిలో అందుబాటులో ఉన్నాయని, వీటిని విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను నేడు ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తు పరిశ్రమల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఏ.టి.సి. కోర్సులను ప్రభుత్వం డిజైన్ చేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఫాక్స్ కాన్ ఇయిర్ పాడ్స్ ఉత్పత్తి పరిశ్రమ ఉందని, మన ఏ.టి.సి. లో రోబోటిక్స్ పూర్తిచేసే విద్యార్థులకు అటువంటి పరిశ్రమలో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎలక్ట్రికల్ వాహనాలను ప్రోత్సహిస్తుందని, దాని నిర్వహణ, మరమ్మత్తుల కొరకు ప్రత్యేక కోర్స్ అందిస్తున్నామని తెలిపారు. ఏటీసి లో అందించే కోర్సులలో విద్యార్థులు నిష్ణాతులుగా తయారు కావాలని, మన దగ్గర సర్టిఫికెట్ ఉంటే ఉద్యోగాలు రావని నిజంగా నైపుణ్యం ఉన్నప్పుడు ఉపాధి అవకాశాలు అందుతాయని, దీనిని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తు పెట్టుకోవాలని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ కూడా సేవారంగం ప్రాధాన్యత నుంచి ఉత్పత్తి రంగం వైపు ప్రయాణం కొనసాగిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రపంచానికి ఉత్పత్తి కేంద్రంగా భారతదేశం ఆవిర్భిస్తుందని, ఎప్పటికప్పుడు లభించే అవకాశాలను అందిపుచ్చుకునేలా మనం తయారు కావాలని కలెక్టర్ సూచించారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ దేశంలో స్కిల్ గ్యాప్ బాగా ఉందని, విద్యార్థులు చేసే కోర్సులకు, బయట పరిశ్రమల అవసరాలకు చాలా తేడాలు ఉన్నాయని గమనించిన ప్రభుత్వం ప్రైవేటు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఏటీసీ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి మన రాష్ట్రంలో పెరుగుతుందని, ఈ రంగం వైపు యువత దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఏటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కృష్ణవేణి, స్థానిక కార్పొరేటర్ సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 13 (నినాదం):** జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సెప్టెంబర్ 17 నుండి ప్రారంభమైన పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన లక్ష్యాలు, చేపట్టిన కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లాలో 498 మంది ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలను ఎన్.ఆర్.సి. సెంటర్‌లో వైద్యంతో పాటు పౌష్టికాహారం అందించి వైద్యం చేయించినట్లు తెలిపారు. జనవరి1 నుంచి ఇప్పటి వరకు వనపర్తి జిల్లాలో 31 బాల్య వివాహాలపై కేసులు నమోదు అయినట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో 181 మంది విద్యార్థులు కళాశాల నుండి మధ్యలోనే చదువు మానేసినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో 121 మంది అబ్బాయిలు ఉండగా 60 మంది అమ్మాయిలు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన జిల్లా కలెక్టర్ చదువు మానేసిన అమ్మాయిలు ఎక్కడున్నారో గుర్తించి తిరిగి కళాశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ, సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోను జిల్లాలో బాల్య వివాహాలు నిర్వహించడానికి వీలు లేదని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే మాత్రం అమ్మాయి, అబ్బాయి తల్లిదండ్రులతో పాటు వివాహంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై చట్టరీత్య కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అక్టోబర్ 15న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామస్థాయి కమిటీలు, సమావేశాలు నిర్వహించి అదే రోజున మండల కమిటీలు ఏర్పాటు చేయాలని డి.పి.ఓ, డి.ఆర్.డి.ఎ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 17న జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలకు సంబంధించిన ముందస్తు సమాచారం 1098 లేదా 100 లేదా 112 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్.డి.ఎస్. స్వచ్ఛంద సంస్థ చిన్నమ్మ థామస్ వారు రూపొందించిన 'ఇచ్చట బాల్య వివాహాలు నిర్వహించబడవు' అనే గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిల్లలకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతం కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు పాల్గొని అన్న ప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు, గర్భిణులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి, డి.ఆర్.డి ఓ ఉమాదేవి, ఆర్డీఎస్ డైరెక్టర్ చిన్నమ్మ తామస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఒక్క ముద్దు సన్నివేశం లేదు

**తెలుసుకదా ట్రైలర్ విడుదలలో సిద్ధూ**



సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా రూపొందిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా' రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీ అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో టీమ్ పంచుకున్న విశేషాలివి. సిద్ధూతో రొమాంటిక్ సినిమా తీయాలనే ఆలోచన ఎలా వచ్చిందన్న ప్రశ్నకు ఈ కాన్సెప్ట్‌కు సిద్ధూ అయితేనే న్యాయం చేయగలరని అనిపించింది. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాం అని దర్శకురాలు నీరజ కోన అన్నారు. మొదట చూపిన ప్రచార చిత్రాలకు ఇప్పుడు రిలీజ్ చేసిన వాటికి సంబంధం లేనట్లు ఉంది? కావాలనే అలాంటి పోస్టర్స్ రిలీజ్ చేశారా? అని అడగ్గా కావాలని చేసింది కాదు. సినిమా ప్రారంభించినప్పటి నుంచి ప్రచార చిత్రాలు విడుదల చేస్తూ వచ్చాం అని సిద్ధూ అన్నారు. షూటింగ్ చేసే క్రమంలో కొన్ని మార్పులు చేశాం. అందుకే అలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ట్రైలర్‌తో కథను చెప్పాలని అనుకున్నాం. దీపావళికి పోటీ చాలా ఉంది. ఆ సమయంలోనే విడుదల చేయడం రిస్క్ అనిపించడం లేదా? అంటే.. రిస్క్ ఉన్నచోటే విజయం ఉంటుంది. నా గత చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఒక సినిమా నన్ను కింద పడేస్తే.. మరొకటి టాప్‌లో చేర్చుతుందని నమ్ముతాను. ఈ సినిమాలో పాత్ర 'టిల్లు' పాత్రను పోలి ఉందా? అని అంటే...దానికి, దీనికి సంబంధం ఉండదు. ఇందులో దానికి మించిన వినోదం ఉంటుందన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న కృతి శెట్టి

**వేరుగా వచ్చిన ఎన్టీఆర్ సతీమణి ప్రణతి**

తిరుమల శ్రీవారిని సినీ నటి కృతి శెట్టి దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను కృతి శెట్టికి అందజేశారు. అలాగే తిరుమల శ్రీవారిని జూనియర్ ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ ప్రణతి దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో నూతన వధూవరులు నార్నె నితిన్ దంపతులతో కలిసి స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు.

## హిందీలో రీమేక్ కానున్న సంక్రాంతికి వస్తున్నాం

NINADAM CINEMA



తెలుగు బ్లాక్‌బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పుడు బాలీవుడ్‌లో రీమేక్ కానుందంటూ నెట్టింట పలు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో అనీల్ రావిపూడి తెరకెక్కించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం గత సంక్రాంతి 2025 సందర్భంగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంది . దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఈ క్రమంలో చిత్రాన్ని బాలీవుడ్‌లో రీమేక్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు దిల్ రాజు. బాలీవుడ్ రీమేక్ స్టార్ అక్షయ్ కుమార్‌తో సంప్రదింపులు కూడా చేస్తున్నట్లు టాక్ నడుస్తుంది. అక్షయ్ కుమార్ ఇప్పటికే 'భూల్ భులయ్యా 2', 'రౌడీ రాఠోర్', 'లక్ష్మీ' వంటి దక్షిణాది రీమేక్‌లతో హిట్ ట్రాక్‌లో ఉన్నారు. అయితే ఇటీవల వరుస పాపులతో అక్షయ్ కుమార్ కెరీర్ ఒడిదుడుకుల్లో సాగుతోంది. ఈ సమయంలో ఆయన మళ్లీ సౌత్ ఇండస్ట్రీ సూపర్ హిట్ చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి కథను ఎంచుకుంటే సేఫ్ జోన్‌లో పడతాడని విశ్లేషకులు కూడా అంటున్నారు.

## ఆనంద్ దేవరకొండ.. తక్షకుడు



బేబి సినిమాతో సూపర్ హిట్టు కొట్టాడు ఆనంద్‌దేవరకొండ. ఆ తర్వాత వినోద్ అనంతోజ్ డైరెక్షన్‌లో నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. వినోద్ అనంతోజ్, ఆనంద్ దేవరకొండ కాంబోలో మరో సినిమా రాబోతుంది. ఈ ఇద్దరూ ఈ సారి విభిన్న కథాంశంతో వస్తున్నట్టు తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ చెబుతోంది. ఆనంద్ దేవరకొండ నటిస్తున్న నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ సీరిస్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ నక్సలైట్‌గా కనిపించబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. వేటగాడి చరిత్రలో జింకలు దోషులు.. అనే క్యాప్షన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో లాపతా లేడీస్ ఫేం నటాన్షి గోయెల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రీమియర్ డేట్‌తోపాటు ఇతర వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది ఆనంద్ దేవరకొండ టీం. తిరుగుబాటు ప్రతీకార డ్రామా నేపథ్యంలో వచ్చే ఈ చిత్రంపై ఫస్ట్ లుక్‌తో అంచనాలు పెరిగిపోతున్నాయి. థియేటర్‌తో పాటు ఓటీటీలో విడుదలైన సినిమాలు కూడా ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే. ఓటీటీ ట్రెండ్‌ను ఫాలో అవుతూ యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఇలా యాక్షన్ ఫిల్మ్‌తో ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'తక్షకుడు'. నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదల కానుంది. వినోద్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్థులు..' అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.



## జై హనుమాన్‌పై రిషబ్ వ్యాఖ్యలు

**సినిమా ఆలస్యం కానుందన్న సంకేతాలు**

కాంతార చాప్టర్ 1తో మళ్లీ ఒక్కసారి బాక్సాఫీస్‌ను శాసించిన కన్నడ స్టార్ రిషబ్ శెట్టి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'జై హనుమాన్' గురించి చేసిన కామెంట్స్‌తో హాట్ టాపిక్ అయ్యాడు. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ ప్రాజెక్ట్ కోసం అభిమానులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే, రిషబ్ చేసిన తాజా వ్యాఖ్యలతో ఫ్యాన్స్ కాస్త నిరాశలో ఉన్నారు. 'కాంతార చాప్టర్ 1' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రిషబ్ శెట్టి, తన తదుపరి ప్రాజెక్టుల గురించి స్పందించారు. 'చాప్టర్ 1 తర్వాత నేను చేస్తున్న సినిమా 'జై హనుమాన్'. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తారు. ఈ సినిమా 2026 జనవరిలో సెట్స్‌పైకి వెళ్తుంది. ఆ తర్వాత నా డైరెక్షన్‌లో మరో సినిమా ఉంటుంది, అది రెండేళ్లలో వస్తుంది' అని ఆయన వెల్లడించారు. ఈ కామెంట్స్ విన్న తర్వాత అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఇప్పటికీ షూటింగ్ ప్రారంభం కాలేదా? 2026 జనవరి అంటే సినిమా రిలీజ్‌కు ఇంకెన్నాళ్లు? అంటూ అభిమానులు సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787